# సందేశం



బ్రహ్మవర్చస్ శోధ సంస్థాన్ రజత జయంతి సందర్భంగా వైజ్ఞానిక అధ్యాత్మకవాదంపై జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా హైదరాబాదులో తలపెట్టిన ఉత్సవాల సమయంలో "బ్రహ్మవర్చస్సు" ప్రత్యేక సంచిక వెలువడుతూన్నదని తెలిసి మాకు ఎంతో సంతోషం కలిగింది. ఈ శోధ సంస్థాన్‌ను స్థాపించిన సమయంలో యుగఋషి పరమపూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యజీ భవిష్యత్తుగురించి ఇలా అన్నారు - 21 శతాబ్దపు మతం ప్రగతిశీలంగా, వైజ్ఞానికంగా రూపొందుతుంది. ఇంతవరకు పదార్థానికే పరిమితం అయిన విజ్ఞానం, వైజ్ఞానికతలు శోధ సంస్థాన్ కృషి ఫలితంగా చేతనా జగత్తులోని నిగూఢ రహస్యాలలోనికి ప్రవేశిస్తుంది.

బ్రహ్మవర్చస్ శోధ సంస్థాన్ తన రజత జయంతి జరుపుకుంటూన్న ఈ తరుణంలో యుగఋషి దివ్య దృష్టి అక్షరాలా నిజం అవుతోంది. నేడు మతం యొక్క పరిష్కృత రూపం వెలికివస్తోంది. అంతే కాదు. వైజ్ఞానిక లోకం నుండి కూడ మానవ చేతనలో దాగి ఉన్న అపరిమితమైన రహస్యాలను కనుగొనడానికై అధ్యాత్మవైపు మళ్లుతోంది. యోగం పట్ల, ఆయుర్వేదం పట్ల సమాజంలో పెరుగుతూన్న ఆసక్తి, అవగాహన ఇందుకు మహత్తర సంకేతాలు.

విజ్ఞాన-అధ్యాత్మ రంగంలో కార్యకలాపాలను వేగవంతం చేసే మన కృషికి మహత్తర కేంద్రంగా దేవసంస్కృతి విశ్వవిద్యాలయం ముందుకువస్తోంది. ఈ విశ్వవిద్యాలయంద్వారా బ్రహ్మవర్చస్ శోధ సంస్థాన్ యొక్క పరిశోధన లక్ష్యాలు ఉత్కృష్టంగా అమలు జరుగుతున్నాయి.

మీ అందరికీ ఉజ్జ్వల భవిష్యత్తు కలగాలనీ, ప్రత్యేక సంచిక సర్వతోముఖ సాఫల్యాన్ని సాధించాలనీ ఆ శాశ్వత సత్తాను హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

మీ సోదరుడు

(డా॥ ప్రణవ్ పండ్యా)

**K. ROSAIAH,**
MINISTER FOR FINANCE, PLANNING &
LEGISLATIVE AFFAIRS

सत्यमेव जयते

PHONES : 23454766 (O)
23731444 (R)
23735090

HYDERABAD

DATE 4-8-2004.

<u>MESSAGE</u>

I am glad to know that Brahma Varchas Research Centre, Shanti Kunj, Haridwar is celebrating Silver Jubilee and that a souvenir is brought out by Sri Vedamata Gayatri Trust on this occasion.

The Brahma Varchas Research Centre has been doing yeomen service for spreading our ancient glorious spiritual preachings and heritage and their interpretation and practical application in the light of Modern scientific knowledge. I hope that the Centre will continue the same good work in the years to come, too.

I wish the celebrations a grand success.

K. Rosaiah
( K.ROSAIAH )

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

# బ్రహ్మవర్చస్సు

## బ్రహ్మవర్చస్ శోధ సంస్థాన్ రజత జయంతి ప్రత్యేక సంచిక


సంకల్పం - సంరక్షణ

వేదమూర్తి, తపోనిష్ఠ, పండిత

**శ్రీరామ శర్మ ఆచార్య**

శక్తి స్వరూపిణి

**మాతా భగవతీ దేవి శర్మ**

ప్రధాన సంపాదకులు

**డాక్టర్ ప్రణవ్ పండ్యా**

సంపాదకులు

**కందర్ప రామచంద్ర రావు**

**ఆగస్టు - 2004**

ఢ „⊣k~¡¶‡•†Çº•º

ఞ„Kº~¡}

**బి.సిహెచ్.సుబ్బారావు**

(అశ్విని)

(శ్రీ వేదమాత గాయత్రి ట్రస్టు తరఫున)
5-283, హెచ్.పి.రోడ్, మూసాపేట,
హైదరాబాదు - 500 018

ఔ•¶ఐ

సుందర్ గ్రాఫిక్స్, హైద్రాబాద్

ఫోన్ : 040-31030025

=ఔ1}

భారతీ ఆర్ట్ ప్రింటర్స్,

చిక్కడపల్లి, హైద్రాబాద్.


## పరిశోధనా రంగంలో ప్రశాంత విప్లవం

"శాస్త్ర విజ్ఞానం ప్రత్యక్షవాదాన్ని ప్రతిపాదించింది. అధ్యాత్మను కూడ శక్తిమంతం చేయాలి; ప్రత్యక్ష ఫలితాలను ప్రసాదించే శాస్త్రంగా మలచాలి. ఆ సదవకాశం లభిస్తే - బంగారానికి తావి అబ్బుతుంది. శాస్త్ర విజ్ఞానపు శరీరం, అధ్యాత్మలోని ప్రాణ చేతన సమన్వయం పొందితే - మానవాళిలో కొత్త జీవం, జవం తొణికిసలాడతాయి. శాస్త్ర విజ్ఞానం పదార్థ జగత్తును పరిశోధించి, మనకు ఎన్నెన్నో సుఖాలనూ, సౌకర్యాలనూ సమకూర్చింది. ఆ శాస్త్ర విజ్ఞానాన్ని చేతనా జగత్తులోని నిగూఢ తత్వాలకు అన్వయిస్తే - దివ్యత, పవిత్రత, స్నేహం, సహకార భావనలతో ఉప్పొంగే కృతయుగ వాతావరణం అవతరిస్తుంది."

పై వాక్యాలద్వారా పరమపూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యజీ ప్రకటించిన దివ్య సంకల్పమే బ్రహ్మవర్చస్ శోధ సంస్థాన్‌గా, విశ్వవిఖ్యాతమైన అతివిశిష్ట పరిశోధనాలయంగా, రూపురేఖలు సంతరించుకున్నది.

భౌతిక విజ్ఞానం ప్రత్యక్ష ఫలితాలను సత్వరంగా చేకూర్చుతూన్నది, పవిత్రమైన ఆధ్యాత్మిక జీవనంద్వారా అలాంటి ప్రయోజనాలు లభిస్తాయని నిరూపించడానికే పరమపూజ్య గురుదేవులు ఈ పరిశోధనాలయానికి అంకురార్పణ చేశారు. సాత్వికమైన చింతన, ధ్యాన సాధన, స్వాధ్యాయం, సత్సంగం, క్షమ, ఔదార్యములతో పొంగిపొరలే ధార్మిక జీవితాన్ని గడపడంవల్ల వ్యక్తి శరీరంపై, మెదడుపై, ఆంతరిక హోర్మోన్‌ల ప్రసారంపై, ఆయురారోగ్యాలపై కలిగే ప్రతీ ప్రభావాన్ని ఈ పరిశోధనాలయంలో కొలుస్తున్నారు. నమోదు చేస్తున్నారు. ఇందుకై కంప్యూటర్లు అమర్చిన అత్యాధునిక యంత్ర పరికరాలను వినియోగిస్తున్నారు.

పరిశోధనాలయం ప్రధానంగా మూడు ప్రముఖాంశాలపై విస్తృతమైన ప్రయోగాలూ, లోతైన పరిశోధనలూ నిర్వహిస్తోంది -

(1) ఆధ్యాత్మిక సాధనలవల్ల శరీరంపై, ప్రాణంపై, మనస్సుపై, సంపూర్ణ జీవనంపై జనించే సత్ ప్రభావాన్ని కొలవడం,

(2) యజ్ఞంలో ఏయే వనమూలికలు ఆహుతి చేయడంవల్ల కలిగే విశిష్ట ధూమంద్వారా ఏయే వ్యాధులు నిర్మూలం అవుతాయో యజ్ఞ పరిశోధనాలయంలో కనుగొనడం,

(3) వనమూలికల పరిశోధనాలయంలో వాటి గుణాలనూ, వివిధ వ్యాధుల నిర్మూలనలో వాటి పాత్రను పరీక్షించడం. ఈ పరిశోధనాలయానికి అనుబంధంగా 200 దుర్లభ వన మూలికల మొక్కలతో కూడిన మూలికావనం ఉన్నది.

బ్రహ్మవర్చస్ శోధ సంస్థాన్‌కు భావ విప్లవ మహోద్యమంతో సన్నిహిత సంబంధం ఉన్నది. "వ్యక్తి ఎలా ఆలోచిస్తే అలా చేస్తాడు, అలా రూపొందుతాడు" - అన్న పూజ్య గురుదేవుల సూక్తి వ్యక్తిత్వంపై సమగ్రమైన వ్యాఖ్య. చింతననూ, దృక్పథాన్నీ, దివ్యంగా, సాత్వికంగా, ఉదారంగా మలచుకోవడానికై మనిషి నిరంతరం సదాలోచనలతో, సద్భావనలతో సత్సంగం జరపాలి. ఈ మహత్తర విషయంపై అత్యున్నత విశ్వవిద్యాలయ డిగ్రీలు పొందిన 40 మంది ఆదర్శవాదులు శోధ సంస్థాన్‌లో పరిశోధనలు నిర్వహిస్తున్నారు. నిర్విరామంగా. అంకిత భావంతో. అలా తమ జీవితాలను ఈ పవిత్ర యజ్ఞంలో ఆహుతులుగా సమర్పిస్తున్నారు. తమ పరిశోధన ఫలితాలకు సజీవ సముజ్వల ప్రతీకలుగా భాసిస్తున్నారు.

శోధ సంస్థాన్‌లోని గాయత్రీ మందిరంలో గాయత్రీ మహామంత్రంలోని 24 శక్తి ధారల సాధన విధాన విజ్ఞానాలను ప్రతిబింబించే 24 గాయత్రీ మాత విగ్రహాలు, వాటి ఉపాసన-సాధనలో ప్రయోగించే యంత్ర మంత్రములు, ప్రయోగ విధి, ప్రయోగాల ఫల శృతుల సాంకేతిక వివరణ ప్రతిష్ఠితమై ఉన్నాయి.

శోధ సంస్థాన్ ఒక త్రివేణీ సంగమం. శాస్త్ర విజ్ఞానం ఆవిష్కరించిన యంత్ర సముదాయం, దానిని మించి పరిశోధనను ఒక మహావ్రతంగా, ఒక తపో సాధనగా నిర్వహిస్తున్న కర్మవీరుల బృందం, ఆ రెండింటినీ మించి మానవాళికి తరణోపాయాన్ని ప్రసాదించే ఆదిశక్తి, వేదమాత, దేవ మాత భగవతి గాయత్రీ మాత విగ్రహాల సముదాయం- ఈ మూడూ ఇక్కడ సంగమిస్తున్నాయి. మానవ జాతి ఉజ్వల భవిష్యత్తుకు స్వర్ణ సోపానాలను నిర్మిస్తున్నాయి.

సాధనకు ఆత్మ సంస్కరణ అనే స్వరూపాన్ని ప్రసాదించి, దానిని జీవన సాధనగా మలచే మహత్తర లక్ష్యాన్ని పూజ్య గురుదేవులు సాధించారు. ఆ మహోద్యమంలో అంతర్భాగంగా - పవిత్ర చింతన ద్వారా, సద్భావ సత్కర్మల ద్వారా మనిషి తన జీవితాన్ని ఒత్తిడి లేకుండా, ప్రసన్నంగా, ప్రశాంతంగా, ఆరోగ్య ప్రదంగా, సమున్నతంగా ఎలా తీర్చిదిద్దుకోవచ్చో, మనిషిలో దివ్యత్వం ఎలా మేలుకుంటుందో పరిశోధించడంద్వారా, ఆ పరిశోధన ఫలితాలను మానవాళికి అందించడం ద్వారా బ్రహ్మవర్చస్ శోధ సంస్థాన్ పరిశోధనా రంగంలో ఒక కొత్త మలుపు తెచ్చింది. ఒక కొత్త ఒరవడి దిద్దింది. చరిత్ర సృష్టించింది. విప్లవాన్ని సాధించింది. భారతీయ విద్యల పునరుజ్జీవనానికి వెలుగు బాట వేసింది. దేవసంస్కృతి దిగ్విజయానికి నాంది పలికింది. ఆ మహాసంస్థ రజత జయంతి శుభ తరుణంలో - అపురూపము, నిరూపమానమూ, మానవాళి సర్వతోముఖ వికాసానికి శుభ సంకేతమూ అయిన ఆ పరిశోధనా యజ్ఞానికి హార్దిక అభినందనలు అందించడం, అందులో క్రియాశీలంగా పాల్గొనడానికి ఉద్యమించడం మేధావులు, ప్రతిభామూర్తులందరికీ అవశ్య కర్తవ్యం అవుతోంది.

H H H

స్వామీజీ ఉద్బోధ

# మహాకాలుని సంకల్పం యుగపరివర్తన

**ఆ** శిథిలాలు చూపరుల మనస్సులలో ఎన్నెన్నో భావ తరంగాలను సృష్టించాయి. అందరి గుండెలలో స్పందన వేగం పెరిగింది. వారిలో ఒకడు తన భావోద్వేగాన్ని అణచుకోలేక పోయాడు. అతడు తన వేదనను ఇలా వ్యక్తపరచాడు.

మన దేశ పరిస్థితి కూడ ఇలాగే ఉంది. ప్రాచీన గౌరవ శిథిలాలే కదా ఇప్పుడు ఉన్నవి.

అతడి గొంతులో క్షోభ ఉంది, ఆవేదన ఉంది. ఏదో ఒకటి చేసి చూపాలనే ఆతురత ఉంది.

అతడి మాటలూ, అతడి మిత్రుల మాటలూ విన్న ఆయన పెదవులపై చిరునవ్వు మెరిసింది.

కొద్ది రోజుల క్రితమే ఆయన మద్రాసు వచ్చారు. ఎలా తెలిసిందో కాని - వీరందరికీ ఆయన చిరునామా తెలిసింది. తమ 'ట్రిప్లికేన్ సాహిత్య సభ'లో ఉపన్యసించడానికి వారు ఆయనను ఏదోవిధంగా ఒప్పించారు.

ఆయన ఇచ్చిన ఉపన్యాసంలోని ప్రతి మాటా శ్రోతల హృదయాలలో లోతుగా నాటుకుపోయింది. శ్రోతలలో ప్రతి ఒక్కడూ ఆశ్చర్యంతో, ఆశతో మంత్రముగ్ధుడు అయినాడు. మైమరచిపోయాడు. అందరిలో ఒక నవ చైతన్యం మేలుకొన్నది. రాజకీయ, సాంస్కృతిక, నైతిక, ఆధ్యాత్మిక విషయాలపై ఇంత సారగర్భితంగా, ఇంత సరళంగా, ఇంతగా హృదయానికి హత్తుకునే విధంగా జరిగిన విశ్లేషణ, వివేచన మరోచోట ఎలా లభిస్తుంది. సంస్కృతం ఇంగ్లీషు కలగలిసిన కావ్యాత్మకమైన ఆ భాష విని శ్రోతలంతా ఊహకందని మనోదశలో ఈదులాడారు.

ఆనాటి నుండి నేటివరకు వీరంతా ఆయన వెంట ఉన్నారు. అందరి హృదయాలలో మన దేశ దుస్థితి పట్ల ప్రగాఢమైన ఆవేదన ఉప్పొంగుతోంది. భారతమాత ప్రాచీన వైభవాన్ని పునరుద్ధరించాలనే ఆకాంక్ష రగులుతోంది. అయితే అది ఎలా సాధ్యపడుతుంది? ఎక్కడికి వెళ్లాలో తెలుసు. కాని దారి తెలియదు. నౌక నడిపే నావికుడు లేడు. నడి సముద్రంలో ఉన్నారు. ఏమి చేయాలో తోచని స్థితి. వారు ఆందోళన చెందుతున్నారు. వారి మనస్సులు వికలం అవుతున్నాయి. అలాంటి ప్రయాణికుల వలె ఉన్నారు ఈ యువకులు. వారు ఈయనను చూచారు. తాము వెదకుతున్నది ఆయన కోసమేనని తెలుసుకున్నారు. ఈయనను తీసుకుని వారంతా మహాబలిపురం వచ్చారు.

ఒక ప్రక్క పాండ్య. చోళ మహారాజులు నిర్మించిన పరమాద్భుత శిల్పాలు. కాల ప్రవాహపు తాకిడికి శిథిలాలుగా మిగిలిన కళాఖండాలు. మరోప్రక్క మహాసాగరం. ఆ సాగర గర్భం నుండి ఉదయిస్తూన్న సూర్య భగవానుడు. మానవాళికి సౌభాగ్య సూర్యుడు. మహాసాగరం తన బంగారు రంగు అలల అంజలి ఘటించి ఆ దేవ పురుషుని చరణాలకు అర్పించి ధన్యం అవుతోంది.

ఆయన స్నేహపూర్వకంగా ఆ శిష్యుని భుజంమీద చేయి వేసి ఇలా అన్నారు -

ఆలాసింగా! నిరాశ చెందకు. ఈ శిథిలాల నుండి సౌందర్యం వెలికివచ్చే రోజు వస్తుంది. ఆ సౌందర్యాన్ని చూచి ప్రపంచం కళ్లు ఆశ్చర్యంతో, ఆనందంతో మెరిసిపోతాయి. ప్రస్తుత పరిస్థితి కారణంగా భారతదేశాన్ని చిన్నచూపు చూసే జన సముదాయం, వ్యంగ్య బాణాలు వదిలే జన సమూహం ఆ భవ్య రూపం చూచి విస్తుపోతుంది. దిగ్భ్రమ చెందుతుంది.

అక్షయమైన ఆత్మవిశ్వాసంతో తొణికిసలాడిన ఆ పలుకులు అందరినీ ఆశ్చర్యచకితులను చేశాయి.

ఒక కనుసన్నతో ఆయన వారందరినీ మరింత దగ్గరకు రమ్మని పిలిచారు. అందరితో పాటు దగ్గరలో ఉన్న ఒక శిలాఖండంపై కూర్చున్నారు.

మరో నవయువకుడు శిలాఖండంపై కూర్చొంటూ ఇలా అడిగాడు.

స్వామిజీ! నాకు మీ మాటల మీద అపనమ్మకం లేదు కాని...

సోదరా! ఏమాత్రం సంకోచించకుండా నీ మనసులో మాట చెప్పు.

ఇంత విస్తృతమైన పరివర్తనను ఎవరు సాధిస్తారు?

ప్రశాంతంగా విను.

ఆ మాటలు మంత్రంలా పనిచేశాయి. అందరూ శ్రద్ధగా, ఏకాగ్రతతో ఆయన పలుకుల కోసం ఎదురు చూస్తున్నారు. ఆయన అర్ధనిమీలిత నేత్రాలతో అందరిపై దృష్టి సారించారు. ఆయన కళ్ల నుండి వెలువడుతున్న కాంతి తరంగాలు అందరినీ తమకు తెలియని మరో లోకంలోకి తీసుకు వెళుతున్నాయి. ఆయన ఇలా చెపుతున్నారు-

నేడు నేను మీ అందరికీ ఒక రహస్యం వెల్లడిస్తున్నాను. నా గురువు గారు నాకు చెప్పిన రహస్యం అది. కఠోరమైన సాధన ద్వారా నా అంతరంగంలోకి దిగివచ్చిన రహస్యం అది. హిమాలయాలలోని ఋషి సత్తాలు నాకు వెల్లడించిన రహస్యం అది.

యుగపరివర్తన జరుగనున్నది. ప్రస్తుత యుగం స్థానంలో కృతయుగ ప్రతిష్ఠ జరుగుతుంది. విశ్వంయొక్క ప్రాణశక్తి మేలుకుంటోంది. విశ్వ కుండలిని జాగరణకు కేంద్రం అవుతుంది భారత్. చిరపురాతనమైన ఋషుల భూమి తిరిగి జగద్గురువు కిరీటాన్ని ధరిస్తుంది...

ఆ స్వరం ఏవో అదృశ్య లోకాల నుండి వెలువడుతోంది. మహాకాలుని మహత్ చేతనతో ఏకాత్మత పొంది ఆయన మాట్లాడుతున్నారు. నిశ్శబ్దం స్వర రూపం ధరిస్తోంది. ఆయన చెపుతున్నారు-

యుగపరివర్తన ఒక వ్యక్తి కాని, ఒక జాతి కాని, ఒక దేశం కాని చేసిన యోజన కాదు. మహేశ్వరుడు మహాకాలుడు స్వయంగా చేసిన యోజన. సృష్టికర్త సంకేతంతో పాలపుంతలు సృష్టి అవుతాయి. లక్షల, కోట్ల బ్రహ్మాండాలు ఉదయించి అస్తమిస్తాయి. అలాంటి సృష్టికర్త సంకల్పం ఇది. ఆయన యోజన చివరి ఘట్టంలో తగు సమయంలో శక్తిపుంజం అయిన ఒక మహామానవుడు ఉదయిస్తాడు. నేడు అణగిమణగి ఉన్నట్లు కనబడుతున్న ఎలుకలన్నీ సాహసవంతులు అవుతాయి...

ఆ వచనాలు అందరి నరనరాల్లో రక్తంతోపాటు ప్రవహించసాగాయి. అందరూ గగుర్పాటు చెందారు. ఆయన శబ్ద ప్రవంతి ఇలా ప్రవహిస్తోంది-

మహాపురుషులు అవతరించే సమయాలలో ముందుగా పరిస్థితులు తయారై ఉంటాయి. పరిస్థితిని మార్చే చివరి ప్రహారంగా ఆ మహామానవుడు పరిణమిస్తారు. మేమంతా ఆయనకు పూర్వరంగాన్ని తయారు చేస్తున్నాం...

కృతయుగం తిరిగి ఉదయించడం పరమేశ్వరుని యోజన. మేము అందుకు భూమికను తయారు చేస్తున్నాం.

అందరూ నిద్రమేలుకొన్నట్లు అయింది. చేతన అనే సాగరంనుండి అందరి మనసులూ ఒక్కొక్కటిగా వెలికిరాసాగాయి. కొద్ది క్షణాలపాటు అందరూ మౌనంగా ఉండిపోయారు.

భూమిక తయారు చేయడమా? ఏ విధంగా?

అనేక స్వరాల నుండి ఆతృతతో కూడిన వాణి వెలువడింది.

ఇది ఒక రోజు పని కాదు. 21వ శతాబ్దమే మానవాళికి ఉజ్వల భవిష్యత్తును చాటుతుంది. అప్పుడే కృతయుగం అవతరిస్తుంది. మార్గం అడుగడుగునా శూలాలతో నిండి ఉంది. అయినా భయ మెందుకు? మనం స్వయంగా మహేశ్వర మహాకాలుని సహచరులం. ఆయన పేరు చెప్పి, ఆయనపై అక్షయమైన విశ్వాసం ఉంచి భారత్‌లో యుగ యుగాలుగా పర్వతంలా పేరుకుపోయిన దుఃఖ రాశికి నిప్పు పెట్టండి.

ఆ ఉద్బోధకు ఉల్లాసం పొందిన యువ బృందం కాషాయ వస్త్రాలు ధరించిన మహాకాలుని అగ్రదూత స్వామి వివేకానందునికి జయజయ ధ్వానాలు చేశారు. అందరి అంతర చేతన యుగపరివర్తన తథ్యమని తెలుసుకుని పులకించి పోయింది.

H H H

యుగనిర్మాణ ఉద్యమం

# నేపథ్యం, అవతరణ, విశ్వవ్యాప్తి

## హిమాలయాల ప్రేరణ

**యుగ** నిర్మాణ ఉద్యమం ఉద్భవ స్థానాన్ని అన్వేషించదలిస్తే విశ్వకళ్యాణం కోసం తపస్సాధనలలో లీనమైన ఋషి సత్తాకు కేంద్రం హిమాలయాలవైపు దృష్టిని సారించవలసి ఉంటుంది. ఋషి సత్తా ప్రేరణే పరమ పూజ్య గురుదేవుల కార్యకలాపాలన్నింటికీ ఆధారం అయ్యింది. 1926న వసంత పర్వ పవిత్రదినాన దీని అవతరణ హిమాలయ గురుసత్తా ప్రత్యక్ష సాక్షాత్కారంతో జరిగింది. ఈ ఉద్యమానికి ఆధారం అఖండజ్యోతి విస్తరణతో పాటు అఖండజ్యోతి పరివార్ రూపంలో లభించింది. కానీ దీని ఖచ్చితమైన స్వరూపం 1958లో సహస్రకుండముల యజ్ఞంతో పాటుగా సాక్షాత్కరించింది. చూస్తూ ఉండగా ఒక లక్ష గాయత్రీ ఉపాసకుల సముదాయం తయారయ్యింది.

**ఆధ్యాత్మిక నేపథ్యం :** తమ రెండవ హిమాలయ యాత్ర తరువాత 1962లో పరమపూజ్య గురుదేవులు యుగనిర్మాణ సత్సంకల్పాలను గొంతెత్తి ఘోషించారు. వీటిలో వారు అన్ని ఆలోచనలను సూత్రరూపంలో ప్రోదిచేసి పెట్టారు. వీటిని నవ నిర్మాణానికి ఆధారాలుగా చెప్పవలసి ఉంది. వీటిలో మొదటిదైన ఆస్తికతకు సంబంధించిన సూత్రం ఉద్యమ ఆధ్యాత్మిక నేపథ్యాన్ని స్పష్టం చేస్తోంది. ఈ సందర్భంగా పరమపూజ్య గురుదేవుల కథనం - యుగ నవనిర్మాణం యొక్క నేపథ్యం రాజకీయం, సామాజికమే కాదు, ఆధ్యాత్మికం కూడా. ఇంతటి మహత్తర కార్యాన్ని ఇంతటి స్థాయిలోనే ముందుకు నడిపించాలి. రాజకీయ, సామాజిక స్థాయిలలో జరిగే సంస్కరణ ప్రయత్నాలలో శ్రద్ధాభావన, తత్పరత, గంభీరత ఉండవు. ఆధ్యాత్మిక స్థాయిలో జరిగే ప్రయత్నాలలో ఇవన్నీ ఉంటాయి. అందువల్ల మేము ఈ స్థాయికి చెందిన కార్యక్రమాలనే చేస్తున్నాం.

## ఆధారం వ్యక్తి నిర్మాణం

ఈ ఆధ్యాత్మిక ఆధారంపై మొట్టమొదట వ్యక్తి నిర్మాణానికి ప్రాధాన్యం ఈయబడింది. దీని సహజ విస్తరణ క్రమంగా కుటుంబం, సమాజం వరకు జరిగి చివరకు యుగం వరకు వ్యాపిస్తుంది. ఈ విషయాన్ని ధ్రువపరుస్తూ పూజ్య గురుదేవులు ఇలా అన్నారు - సంస్కరణ ప్రథమ లక్ష్యం తానే కావాలి. వ్యక్తి కొంత వికాసం చెందిన స్వరూపమే కుటుంబం. ప్రజలందరూ తమ తమ కుటుంబాలను చక్కచేసుకోవటంలో నిమగ్నులైతే మొత్తం సమాజం, విశ్వం కూడా సహజంగా మారిపోతాయి.

**రూపురేఖలు :** యుగనిర్మాణంలోని 108 సూత్రాల కార్యక్రమంలో ఇవి దాగి ఉన్నవి. దీనిలో ఆరోగ్యం, విద్య, ధర్మం, ఆధ్యాత్మికత, సమాజ నిర్మాణం, అంధ విశ్వాసాల నివారణ, సమయదానం, సృజనాత్మకత, కళల సదుపయోగం, రాజకీయ మార్గదర్శనం వంటి జీవితానికి అవసరమైన అన్నికోణాలను స్వీకరించారు.

## కార్యకలాపాల అపూర్వ విస్తరణ

ఉద్యమాలను వివరిస్తూ పూజ్య గురుదేవులు "ఈ కాస్త వ్యవధిలోనే అతిముఖ్యమైన ఐదు ప్రణాళికలు అమలు జరిగాయి.

1. ఆర్ష సాహిత్యాన్ని ఆది నుండి అంతం వరకు సరళం కావించి, ప్రచారం చేయడం.
2. గాయత్రీ మహావిద్య విస్తరణలో భాగంగా 50 లక్షలమంది వ్యక్తులకు నైష్టిక ఉపాసన, దీక్ష, శిక్షణా కార్యక్రమం, నాలుగువేల శాఖలు గల గాయత్రీ పరివార్ సృష్టి. గాయత్రీ తపోభూమి వంటి అపూర్వ సంస్థ నిర్మాణం.
3. గాయత్రీ యజ్ఞముల మాధ్యమంగా ధర్మ భావనల విస్తృత జాగరణ, దేశం మొత్తం మీద వేలసంఖ్యలో విస్తృత సమ్మేళనములు.
4. యుగనిర్మాణ యోజన ద్వారా జనమానస సంస్కరణ, భావ విప్లవం వంటి విశ్వవ్యాప్త ఉద్యమాలు.
5. సదా తపస్సాధన చేస్తూ తద్వారా ఆర్జించిన తపశ్శక్తిని జాగృతాత్మల భౌతిక, ఆధ్యాత్మిక ప్రగతికోసం పంచిపెట్టే ఏర్పాట్లు చేయడం" అని తెలియజేశారు.

మార్చి 1969 నుండి నేటి వరకు యజ్ఞ కార్యక్రమాల సంఖ్య 24 లక్షలు దాటింది. వీటిలో అశ్వమేధ యజ్ఞస్థాయికి చెందిన 26 మహాయజ్ఞాల పరంపర జోడింపబడి ఉన్నది. భావ విప్లవం 80 దేశాలకు చేరి, విశ్వవ్యాప్తం కావడంలో నిమగ్నమై ఉన్నది.

## ఆధ్యాత్మిక శక్తి ఆధారంగా

ఉద్యమ అపూర్వ సాఫల్యం దీని ఆధ్యాత్మిక నేపథ్యంలో ఉన్నది. హిమాలయ ఋషి సత్తా యొక్క గాఢ తపస్సాధన ద్వారా ఉత్పన్నమైన శక్తి ఈ ఉద్యమాన్ని తుపాను స్థాయిలో ముందుకు నడిపించింది. ఈ శక్తిని పొందటానికి, ధారణ చేయటానికి పరమ పూజ్య గురుదేవులు - "మేము ఒక అతి ప్రచండమైన తపస్సు నిమిత్తం అజ్ఞాత దిశగా ప్రయాణం చేయవలసి ఉన్నది. ఈ తపశ్చర్య ఉద్దేశ్యం

తమ శీలం, వ్యక్తిత్వం, ఆదర్శం, ప్రామాణికతల ద్వారా ప్రజానాయకత్వపు వెలితిని పూర్తిచేయగల ప్రజా సేవకుల వర్గాన్ని నిర్మాణం చేయటం'' అని తెలియజేశారు.

పూజ్య గురుదేవులు ఈ సందర్భంగా చేసిన సాధన విస్తృత ఉద్దేశ్యాన్ని తెలుపుతూ "జరుగబోయే మా తపశ్చర్య ఉద్దేశ్యం ప్రపంచంలోని ప్రతి దేశంలోను భగీరథులను సృష్టించటం. అందువలన ఇప్పటి నుండే వారి కోసం, వారికి కావలసిన శక్తి సామర్థ్యాలను సమీకరించుట కోసం తపస్సు చేయవలసి ఉన్నది. ఏనుగులను సరఫరా చేయకుండా సైన్యం యుద్ధం చేయలేదు. నవ నిర్మాణానికి కావలసిన నాయకత్వం ఉదయించడం కోసం తెరవెనుక నుండి మేము అవసరమైన శక్తిని, అనుకూల పరిస్థితులను ఉత్పన్నం చేస్తాం. యుగనిర్మాణ యోజన అనేది ఒక సంస్థ కాదు. ఒక మార్గం. అందువలన అనేక పేర్లతో ఈ ప్రయోజనాన్ని నెరవేర్చటం కోసం అనేక సమూహాలను, ప్రక్రియలను ఉద్భవింపచేయవలసి ఉన్నది.'' అని తెలియజేసారు.

## యుగదేవత పిలుపు

ప్రతి ఉద్యమం అంతరాత్మలో అణచుకోలేని అంతర్మథన పరిణామమే. మానవుని సహజ ధర్మం, వికాసం, విస్తరణలకు విఘ్నాలు కలిగినపుడు అంతరాత్మ క్షోభిస్తుంది. ఆ క్షోభే విప్లవంగా రూపొందుతుంది. ఆ విధంగా యుగం పరిస్థితుల్లో వ్యాకులత, నిరాశ, బాధ, తపన కానవస్తాయి. ఆ విధంగా అన్ని దిక్కులా పరివర్తన, నవనిర్మాణ ప్రతిధ్వనులే వినవస్తున్నాయి.

వైజ్ఞానిక వికాసం కారణంగా మొత్తం విశ్వం ఒక చిన్న గ్రామంగా మారిపోతోంది. ఒకరు మరొకరికి దగ్గరవుతున్నారు. ఒక ప్రదేశంలో జరిగిన సంఘటన ప్రభావం వ్యాపక క్షేత్రంపైన పడుతుంది. వసుధైక కుటుంబం ఆదర్శం తెలిసినా తెలియకపోయినా, కావాలన్నా వద్దనుకొన్నా, ఒక ప్రత్యక్ష వాస్తవంగా తయారై ముందుకు సాగిపోతున్నది. ఒకే విశ్వం, ఒకే దేశం, ఒకే జాతి, ఒకే సంస్కృతి, ఒకే ఆచారం, ఒకే ఆలోచనల ఆవశ్యకత వేగంగా అనుభవంలోకి వస్తోంది. క్రొత్త సమాజానికీ, నూతన విశ్వానికీ తగినట్లుగా వ్యక్తిని తయారుచేయటం తప్ప గత్యంతరం లేదు. యుగనిర్మాణ ఉద్యమాన్ని వ్యక్తి, కుటుంబ, సమాజాలను తయారుచేయడం, ఉద్ధరించటం అనే మూడు ప్రక్రియలుగా అర్థం చేసికోవలసి ఉన్నది.

## మూర్తీభవించిన అవతార చైతన్యం

వాస్తవానికి మనమంతా యుగ పరివర్తన అనే చరిత్రాత్మకమైన మలుపు వద్ద ఉన్నాము. ఇలాంటి క్షణాలలో "సంభవామి యుగే యుగే'' అన్న ఉద్ఘాటన చరితార్థమవుతూ వచ్చింది. యుగనిర్మాణ ఉద్యమం యుగం స్వరూపమే, అవతార చైతన్యం స్వరూపమే. పరమపూజ్య గురుదేవులు యుగనిర్మాణ ఉద్యమ సూత్రధారులు అయినప్పటికీ వారు ఎన్నడూ తమను తాము ఒక ప్రజా సేవకుని కంటె మిన్నగా పరిగణించుకోలేదు. అలా పరిగణించుకుంటే, ప్రజల దృష్టిలో వ్యక్తి పూజే మిగులుతుంది. సంస్థ గురించి పట్టదు. కాని ఆయన దృష్టిలో శరీర పూజ విగ్రహ పూజవంటిదే. దేవపూజ శ్రద్ధతో నిండిన ప్రాణ ప్రవాహంతో ఆటు ప్రవహించవలసి ఉంది. ఈ ప్రాణ ప్రవాహం, అవతార సత్తా శక్తి ప్రవాహం, యుగనిర్మాణ కార్యక్రమాలలో అతిస్పష్టంగా తన ప్రకాశాన్ని వెదజల్లింది. అందుకే యుగ నిర్మాణ ఉద్యమానికి అవతార ప్రక్రియ అని నామకరణం చేయబడింది. స్వయంగా పూజ్య గురుదేవుల మాటల్లో - "ఆ సద్భావనల చక్రవర్తి యొక్క సార్వభౌమ సామ్రాజ్య స్థాపన ఏ యుగంలో నిష్కళంక అవతారం అవగాహన ద్వారా జరుగుతుందో అదే నవయుగ నిర్మాణ ఉద్యమం విశుద్ధ స్వరూపం.''

## అద్వితీయం, అపూర్వం

తన పేరును చరితార్థం చేసికోగల సమస్త తత్వములు యుగనిర్మాణ ఉద్యమంలో ఉన్నాయి. ఈ యుగానికి సంబంధించిన ఇతర ఉద్యమాలన్నింటిలో ఇది అద్వితీయం, అపూర్వం అయినది. ఈ సందర్భంగా పూజ్య గురుదేవులు ఇలా అన్నారు - "నవ నిర్మాణ ఉద్యమం ఎవరో ఒక వ్యక్తి ఇష్టారాజ్యంకాని, గందరగోళాన్ని సృష్టించే కోలాహలపు ఆటగాని ఎంతమాత్రం కాదు. దీని వెనుక మహత్తరమైన సత్యం, ప్రచండ శక్తి ప్రవాహం ఉన్నాయి. యుగపరివర్తన, నవ నిర్మాణం అనే మాటలను చాలామంది చెపుతూ ఉన్నారు. కానీ వారివద్ద అందుకు స్పష్టమైన రూపురేఖలు లేవు. ఒక వేళ ఉన్నప్పటికీ, వర్తమాన కాలంలోని మానవుల మనసులలో వాటిని స్వీకరించి పట్టించుకొనేటంత స్వచ్ఛత, స్పష్టత లేవు. ఈ శతాబ్దంలో సరియైన మార్గాన్ని చూపించే అతిమహత్తరమైన ఉద్యమంగా యుగనిర్మాణ ఉద్యమమే సరియైనది, స్పష్టమైనది అని నిస్సందేహంగా ఋజువవుతుంది.''

ఆత్మ నిర్మాణం, కుటుంబ నిర్మాణం, సమాజ నిర్మాణాల త్రివిధ కార్యపద్ధతి ఈ ఉద్యమానిది. ఆరోగ్యమైన శరీరం, స్వచ్ఛమైన మనస్సు, సభ్య సమాజం, అభినవ సృష్టి ఉప్పొంగి ఈ మహోద్యమం సాధన, విద్య, ఆరోగ్యం, స్వావలంబన, నారీజాగరణ, దుష్ప్రవృత్తుల నివారణ, వ్యసనవిముక్తి - ఈ ఏడింటిని సప్త ఉద్యమాలుగా స్వీకరించింది. ఏది ఏమైనప్పటికీ బౌద్ధిక, నైతిక, సామాజిక విప్లవాన్ని సాధించి తీరాలి. ఇది జరుగకుండా ఉజ్జ్వల భవిష్యత్తు అనే స్వప్నం వాస్తవ రూపాన్ని ధరించదు.

అనువాదం : నేమాని గౌరీ సావిత్రి

యుగ పరివర్తనకు మూడు సోపానాలు

# ఆత్మ నిర్మాణం, కుటుంబ నిర్మాణం, సమాజ నిర్మాణం

**యుగపరివర్తన జరగడం నిశ్చయం. ప్రపంచంలోని వ్యవస్థలన్నీ ఊగిసలాడుతున్నాయి. జీవన విలువలు వేగంగా ముక్కచెక్కలు అవుతున్నాయి. ఈ స్థితిలో ఆశాకిరణం ఒకే ఒకటి - వ్యక్తి మార్పును తనతో మొదలుపెట్టాలి. కుటుంబం, సమాజం అప్పుడే మారతాయి. జ్ఞానయజ్ఞం - భావ విప్లవం ద్వారా ఈ ప్రక్రియలు మూడూ కార్యరూపం ధరిస్తాయి. ఈ విషయంపై పరమపూజ్య గురుదేవుల రచనల సారాంశాన్ని వ్యాసరూపంలో ఇస్తున్నాం. గాయత్రీ పరివార్ మిషన్ పరివర్తన సిద్ధాంతాలకు, సమగ్ర కార్య ప్రణాళికకు అద్దం పడుతూన్న వ్యాసం ఇది.**

## ఆత్మనిర్మాణంతో శుభారంభం

యుగపరివర్తన ప్రక్రియలో అంతర్భాగంగా నవనిర్మాణ ఉద్యమాన్ని వ్యక్తి తనతోనే ప్రారంభించాలి. ఎందుకంటే - ఉత్కృష్టత ఉపదేశం ద్వారా కాక అనుకరణ ద్వారా అలవడుతుంది. ఇందుకై సాహసంతో రెండు అడుగులు వేయాలి. వ్యక్తి తన ప్రస్తుత జీవన చర్యలో మార్పు తేవాలి. తనలోని అవాంఛనీయ గుణాలను వెదకడం, ఒప్పుకోవడం, తొలగించడం అనే ప్రక్రియను ప్రారంభించాలి. భవిష్యత్తులో అవి తిరిగి తలెత్తకుండా మెలకువ వహించాలి. రెండవ అడుగు తనలో లేని సద్గుణాలను అలవరచుకోవడానికీ, వాటిని స్వభావంలోకి, అభ్యాసంలోకి తేవడానికీ వ్రత దీక్ష వహించాలి. నికృష్టతలను ఉత్కృష్టతలుగా మలచే శౌర్యం పేరే ఆత్మబలం. తపస్సు - తితిక్ష, సాధన-ఉపాసన, స్వాధ్యాయం-సత్సంగం -వీటి లక్ష్యం ఆత్మబలాన్ని నిర్మాణం చేయడం, మనఃస్థితిని నిర్మాణం చేయడం. ఆత్మబలం పెరిగితే, వ్యక్తి అద్భుతమైన ఆధ్యాత్మిక శక్తులను సంపాదిస్తాడు. జ్ఞానం, తపస్సు సార్థకం అవుతాయి. ఇందుకై సంకల్పం, సాహసం, పరాక్రమం అవసరం అవుతాయి.

దుష్ప్రవృత్తుల నిర్మూలన సాధన. సత్ప్రవృత్తుల నిర్మాణం ఉపాసన. అసురత్వ నాశనం, దేవత్వ పోషణ - ఇదే ధర్మ దీక్ష. ఇదే ఈశ్వర ఆరాధన. ఆస్తికత్వం, ధార్మికత్వం అనే మహా వ్యవస్థలను దూరదృష్టి గల మహర్షులు నిర్మాణం చేసింది ఇందుకే. ఆత్మపరమైన ప్రగతికి రెండు మెట్లు ఇవి. సనాతనమూ, శాశ్వతమూ అయిన సత్యం ఇది.

భావ విప్లవం ఈ యుగపు మొట్టమొదటి అవసరం. ఈ భావ విప్లవం ఎంత సజీవంగా ఉండాలంటే - దాని నడుముకు నైతిక విప్లవాన్నీ, సామాజిక విప్లవాన్నీ బంధించి, వాటిని ముందుకు తీసుకుపోవడం సాధ్యపడాలి. ఈ సమగ్ర భావ విప్లవం మనతోనే ప్రారంభం కావాలి. ఇతరులకు విషయాలను నేర్పడంలో మాట, కలం ఒకమేరకే పనికివస్తాయి. అసలు ప్రభావాన్ని ఉపదేశకుని శీలమే కలిగిస్తుంది. అనుకరించడానికై ఆదర్శం ఎదుట లేనంతవరకు ముళ్ల దారిలో ప్రయాణించే సాహసం ప్రజలలో కలుగదు. మాట ద్వారా, కలంద్వారా భౌతిక పరిజ్ఞానాన్ని అందించవచ్చు. అయితే, ఆధ్యాత్మిక ప్రశిక్షణలో శిక్షకుని మారిన జీవితమే మూలాధారం అవుతుంది.

కాగా - ఈ ఆత్మ నిర్మాణం ఎంతో సులువైనదీ, అవసరమైనదీ కూడా. ఏమాత్రం తీరికలేని వ్యక్తి, ఏమాత్రం యోగ్యత లేని వ్యక్తి, అసమర్థుడైన వ్యక్తి, చివరికి రోగీ వికలాంగుడూ అయిన వ్యక్తి సైతం ఈ మార్గంలో ముందడుగు వేయగలుగుతాడు. ఆత్మపరీక్ష చేసుకొని గుణ, కర్మ, స్వభావాలలో నిండి ఉన్న దోషాలనూ, దుర్గుణాలను కనుగొనవచ్చు. వాటిని తొలగించే ప్రయత్నం ప్రారంభించవచ్చు. ఇనుమును ఇనుముతో ఖండించాలి. భావాలను భావాలతోనే ఖండించాలి. హేయమైన అలవాట్లు, కోరికలు, నమ్మకాలు మన మనస్సనే పొలంలో వేరూని ఉంటాయి. ఆత్మపరీక్ష అనే టార్చ్‌లైటుతో వాటిని వెదకాలి. వాటిని నిర్మూలించి తీరుతానని గట్టిగా నిర్ణయించుకోవాలి. ప్రతి నికృష్ట భావానికీ అందుకు విరుద్ధమైన భావాల సైన్యాన్ని సన్నద్ధం చేసుకోవాలి. వాటిని వ్రాసి ఉంచుకోవాలి. మళ్లీ మళ్లీ వాటిపై మననం చింతన చేయాలి. వాటిని మనస్సనే పొలంలో లోతుగా నాటాలి.

ధర్మం, అధ్యాత్మ నిర్మాణం చేసిన విస్తృత వ్యవస్థ లక్ష్యం ఒక్కటే - వ్యక్తిలోని ఉత్కృష్టతనూ, సూత్రబద్ధమైన సదాచరణనూ, ప్రతిభనూ, కార్యకుశలతనూ శిఖరాగ్రానికి చేర్చడం. ఇందుకోసం ఉత్కృష్టమైన ఆలోచన, ఆదర్శమైన

కార్యశూరత అవసరం అవుతాయి. వాటిని సమీకరించడానికై నిరంతరమైన, నిర్విరామమైన కృషియే తపస్సు - సాధన. స్వాధ్యాయం, సత్సంగం, మననం, చింతన - అన్నింటికీ లక్ష్యం అదే. ఈశ్వరప్రాప్తి, ఆత్మ సాక్షాత్కారం, స్వర్గ ప్రాప్తి, జీవన్ముక్తి - అన్నింటికీ తాత్విక స్వరూపం ఒక్కటే. వ్యక్తి తన క్షుద్రతనూ, నికృష్టతలనూ జయించి సదుద్దేశ్యంతో కూడిన సత్‌కర్మలో నిమగ్నమయే అభ్యాసం చేయించడం. పరిష్కృతమైన ఆత్మయొక్క పేరే పరమాత్మ. మన కల్మషాలను తొలగించుకోవడమే తపో సాధన. ఈశ్వరప్రేమ ఆసరా తీసుకుని, అంతఃకరణలో అపారమైన ప్రేమనిష్ఠను నింపుకోవడం, ఉదారమైన సేవా ప్రవృత్తి రూపంలో దాని ప్రయోజనాన్ని అన్ని ప్రాణులకూ అందించడం - అనే లక్ష్యంవైపు ఈశ్వర భక్తి మనల్ని తీసుకు వెళుతుంది.

ఆత్మ నిర్మాణానికి దార్శనిక సిద్ధాంతాలు దిగువ పేర్కొన్న నాలుగు. వీటిపై ఎంతో లోతుగా, ఎంతో సమయం చింతన, మననం చేయాలి. వీటిని నాలుగు వేదముల సారంగా పరిగణించి అర్థం చేసుకోవాలి, జీర్ణించుకోవాలి. వీటిని ఎంత లోతుగా అంతఃకరణలో స్థాపించుకుంటే అంత వేగంగా ఆత్మనిర్మాణానికి అవసరమైన వాతావరణం ఏర్పడుతుంది.

1. ఆత్మ పరమాత్మ యొక్క పరమ పవిత్రమైన అంశ. శరీరం, మనస్సు దానికి పూర్తిగా భిన్నమైనవి. అవి వాహనాలు, పరికరాలు మాత్రమే.
2. మానవ జీవితం పరమేశ్వరుడు ఇచ్చిన మహత్తర వరం. లోకకళ్యాణం కోసం ఇచ్చిన పరమపవిత్రమైన వారసత్వం.
3. అపూర్ణత్వం నుండి పూర్ణత్వం వరకు చేరుకోవడమే జీవన లక్ష్యం. దోష దుర్గుణాలను తొలగించుకుంటూ, గుణ కర్మ స్వభావాల ఉత్కృష్టతను పెంచుకుంటూ ముందుకు పోయినపుడే ఈశ్వరునికీ జీవునికీ మధ్య ఉన్న అగాధం తొలగుతుంది.
4. ఈ విశ్వబ్రహ్మాండం పరమేశ్వరుని విగ్రహం. శ్రమ అనే జల బిందువులతో, శ్రద్ధ - సద్భావన అనే అమృత జలంతో ఆయనకు అభిషేకం చేసే తపోసాధన చేయాలి. ఇతరుల దుఃఖాలను పంచుకోవడం, మన సుఖాలను పంచి ఇవ్వడం అనే సహృదయతను వికసింపజేసుకోవాలి.

ఈ సిద్ధాంతాలు నాలుగూ అధ్యాత్మ విజ్ఞానానికీ, సాధనా విధానానికీ కేంద్ర బిందువులు. ఈ మహా సత్యాలను ఎంత శ్రద్ధగా, ఎంత మెలకువతో జీర్ణించుకుని అమలు జరిపితే ఆత్మనిర్మాణం అంత తేలికవుతుంది, అంత సఫలం అవుతుంది.

భావ విప్లవానికి బీజం ఈ ఆత్మ నిర్మాణం

## పరివర్తనకు రెండవ మెట్టు కుటుంబ నిర్మాణం

ఆత్మ నిర్మాణం తర్వాతి మెట్టు కుటుంబ నిర్మాణం. అది ఒకవిధమైన మినీ ప్రజాస్వామ్యం. గృహస్థుని కుటుంబ వ్యవస్థ, సాధు సంత్‌ల అఖాడాలు, సమాజాలు, సంప్రదాయాలు- ఇవన్నీ ఒక విధంగా ఒకే తరగతిలోకి వస్తాయి. పరిశ్రమలు, ఉద్యోగుల సంఘాలు, సామాజిక సంస్థలు, కుల సంస్థలు - ఇవన్నీ కుటుంబాలనే ఏర్పాటు చేస్తాయి. స్నేహ సహకారాలను ఇచ్చిపుచ్చుకునే ప్రక్రియ ఒక సముదాయంలో నిలచి ఉన్నంతవరకు, ఆ సముదాయాన్ని ఒక చిన్న వ్యవస్థగా, ఒక చిన్న యూనిట్‌గా పరిగణించి కుటుంబ పరిధిలో ఉంచాలి.

యుగనిర్మాణానికి యోగ్యులు కావాలంటే, వికాసం పొందినవారు కావాలంటే - అందరూ కుటుంబ నిర్మాణం అనే పాఠశాలలో శిక్షణ పొందాలి. తిండి బట్టలు, సుఖ దుఃఖాలు, విద్య, సౌకర్యాల ఏర్పాటు నిలిపిఉంచినంత మాత్రాన కుటుంబం అవసరాలు పూర్తి కావు. ఆ వాతావరణంలో పెరిగి పెద్దవాడయే ప్రాణి అన్నివిధాలా ఉన్నతుడు, సంస్కారవంతుడు అయినపుడే అవి పూర్తవుతాయి. ఎక్కువ ఖర్చుపెడితే, ఎక్కువ సౌకర్యాలు అమరితే, నౌకర్లూ చాకర్లూ ఉంటే ఇల్లు శుభ్రంగా, అందంగా ఉండవచ్చు. డబ్బు ఉంటే, మంచి అన్న వస్త్రాలు, విశ్రాంతి, వైభవం, వినోద సాధనాలు లభించవచ్చు. అయినా - వ్యక్తిత్వాన్ని సమగ్రంగా వికసింపజేసే మంచి సంస్కారాలు తగిన వాతావరణంలోనే లభిస్తాయి. అలాంటి వాతావరణం ఎక్కడా తయారయి ఉండదు. అది డబ్బుతో కొనేది కాదు. దాన్ని మనం స్వయంగా నిర్మించుకోవలసిందే.

ప్రాచీన కాలంలోని గురుకులాల విషయం వేరు. అక్కడ ఉత్కృష్ట వాతావరణం ఏర్పడి ఉండేది. కుటుంబంలో ఉండే లోపాలు అక్కడ పూరించబడేవి. ఋషులు, తపస్వులు తమ జ్ఞాన, కర్మ, ప్రభావాల ద్వారా విద్యార్థుల శీలాన్ని నిర్మించేవారు. కానీ, ఇపుడా గురుకులాలు ఎక్క డున్నాయి? ఇపుడా అవసరాన్ని సద్గృహస్థులు స్వయంగా తీర్చాలి. ఆ అవసరం తీరకపోతే, ఇంటిలో సంస్కారంతో నిండిన వాతావరణం లేకపోతే, సంస్కరించబడిన సంప్రదాయాలను అనుసరించకపోతే - ఆ ఇంటిలో ఉండేవారు పిశాచాలు అయిపోతారు. గొప్పవాడు కావడం తేలిక. మంచివాడు కావడం కష్టం. సుఖశాంతులతో జీవించడానికి కావలసింది గొప్పతనం కాదు, మంచితనం - మానవత్వం. దాన్ని గడించడంలోనే మానవ జీవితానికి సార్థకత ఉన్నది.

ఇంటి వాతావరణంలో అవాంఛనీయతలు, వికృతులు వ్యాపించి ఉంటే, అందుకు ఒకే ఒక కారణం - సత్ప్రవృత్తులను, సద్భావనలను ఉత్పత్తి చేసే వాతావరణం లేకపోవడమే. ఆ వాతావరణం ఏర్పడితేనే ఆ దోషాలు తొలగుతాయి. చీకటికి స్వంత మనుగడ లేదు. వెలుగు లోపించడమే చీకటి. కుటుంబంలో సద్భావనలను నాటి పెంచకపోతే, దుర్భావనల దుష్టప్రవృత్తుల ముళ్లపొదలు వ్యాపిస్తాయి. ఆ ముళ్లు గుచ్చుకోకమానవు. కుటుంబంలోని చిక్కులకు, తగాదాలకూ తాత్విక కారణం ఇదే. ఇందుకు పైకి అనేక స్థూల కారణాలు కనిపించవచ్చు. వాటిని తొలగించనూవచ్చు. అయితే, లోలోపల దుర్బుద్ధి నిలచి ఉన్నంతవరకు కష్టలకూ కలహాలకూ ఏవేవో సాకులు దొరకుతూనే ఉంటాయి. నరకపు కుళ్లు కంపు కొడుతూనే ఉంటుంది. అలాంటి కుటుంబంలో పెరిగే వ్యక్తి ప్రగతికి అవసరమయ్యే గుణ కర్మ స్వభావాలను అలవరచుకోలేడు.

కుటుంబ నిర్మాణం వాస్తవానికి ఒక దర్శనం, ఒక సిద్ధాంతం. కార్యకలాపాలకు దానిని పరిమితం చేయలేము. కోరుకున్న వ్యవస్థ కోసం కుటుంబ సభ్యుల మనోదశను నిర్మాణం చేయవలసి ఉంటుంది. దాని కోసం మనస్సును, సమయాన్నీ, శ్రమనూ ఒక పద్ధతి ప్రకారం లగ్నం చేయవలసి ఉంటుంది. కుటుంబ నిర్మాణం అనే గొప్ప బాధ్యతను నిర్వహించడం అత్యవసరమనే విషయాన్ని గుర్తించినపుడే ఆ అభిరుచి, ఆ తత్పరత, ఆ ఏకాగ్రత ఉత్పత్తి అవుతాయి. ఈ పని బయటి వ్యక్తులవల్ల జరిగేది కాదు. బయటివారు సలహా ఇవ్వగలుగుతారు. కుటుంబ సభ్యులతో కలసిమెలసి ఉండలేరు. సాన్నిహిత్యం, ఆత్మీయత, తనది అనుకోవడం - ఇవే కుటుంబంలోపల ఇచ్చిపుచ్చుకోవడానికి అవసరం అవుతాయి. మనసు లోపలి పొరలను తాకగలిగినవారే మనోదశను ప్రభావితం చేయగలుగుతారు. ముఖ్యంగా స్వభావాన్నీ, దృక్పథాన్నీ మార్చడానికీ, సవరించడానికీ ఇలాంటి బోధకుడే అవసరం అవుతాడు. అలాంటి ఉపాధ్యాయుని కోసం బయట వెదకితే లాభం ఉండదు. ఆ పని మనం స్వయంగా చేయాలి. మంచి సంస్కారాలను వ్రేళ్లు దిగేటట్లు చేయాలంటే నిరంతరంగా, నిర్విరామంగా, సంవత్సరాల తరబడి కృషి జరగాలి. ఇది బయటి వ్యక్తుల వల్ల సాధ్యపడదు.

కుటుంబ నిర్మాణంలో మరింత ప్రధానమైన అంశం ఒకటి ఉంది. అది మన స్వంత అలవాట్లను, నమ్మకాలను, కార్యకలాపాలను అదుపు చేసుకోవడం. కుటుంబమనే ప్రయోగశాలలో ఇది సాధ్యపడుతుంది. నీళ్లలోనికి దిగనిదే ఈత ఎలా వస్తుంది? వ్యాయామశాలకు వెళ్లనిదే మనిషి వస్తాదు ఎలా అవుతాడు? సత్ప్రవృత్తులను పరిపక్వం చేసుకోవడానికి అభ్యాసం అవసరం. ఈ అభ్యాసానికి కుటుంబాన్ని మించిన స్థలం లేదు.

కుటుంబ నిర్మాణానికి కృషి చేయడం అంటే మన ఉదాత్త సిద్ధాంతాలకు కార్యరూపం ఇవ్వడానికై ప్రయోగశాలలో

ప్రవేశించడమే. కుటుంబ సభ్యులద్వారా మన మంచితనాన్నీ, కార్యకుశలతను వికసింపజేసుకోవడమే. కుటుంబానికి సేవ చేయడంలో మన వ్యక్తిత్వం నిగ్గు తేలుతుంది. మన అలవాట్లలో ఉత్కృష్టత, ఔన్నత్యం చోటు చేసుకుంటాయి. ఇలా కుటుంబ నిర్మాణంలో ఆత్మనిర్మాణం అనే ప్రయోజనం కలుగుతుంది.

కనుక, మనం కొంత సమయాన్ని కుటుంబ నిర్మాణానికి కేటాయించాలి. వినోద కార్యక్రమాలలో అన్నిటికన్న గొప్పదీ, సార్థకమైనదీ, తేలికైనదీ, సులువైనదీ కుటుంబ నిర్మాణం.

కుటుంబ నిర్మాణంలో కార్యకలాపం, దృక్పథం అనే రెండు కోణాలు ఉన్నాయి. మనం ఈ రెంటినీ జోడించాలి. కార్యకలాపాలలో ఇంటిని పద్ధతిలో ఉంచడం, అందంగా తీర్చిదిద్దడం, అలంకరించడం వంటివి వస్తాయి. ఈ పనులలో క్రమంగా కుటుంబ సభ్యులందరినీ కలుపుకోవాలి. అందువల్ల వారికీ ఉత్సాహం వస్తుంది. ఒంటరిగా చేసే పని బరువు అనిపిస్తుంది. వ్యక్తి తాను ఇంజన్‌గా ఉండాలి. మిగతా వారిని రైలు పెట్టెలుగా వెనుక తగిలించుకోవాలి.

ఇందుకోసమై పరమపూజ్య గురుదేవులు కుటుంబానికి దిగువ పంచశీలను అందరిముందూ ఉంచారు.

**1. సువ్యవస్థ -** మనం మనల్ని, మన సాధనాలను క్రమ పద్ధతిలో అమర్చుకునే ప్రక్రియ. సభ్యత అంటే ఇదే. ఇందులో స్వచ్ఛత, సౌందర్య దృష్టి ఇమిడి ఉన్నాయి.

**2. నియమబద్ధత -** శ్రమనూ, సమయాన్నీ సమన్వయపరచడమే నియమబద్ధత. ప్రతి పనినీ నిర్ణీత సమయంలో చేయడం. పనిని పరమేశ్వర పూజగా పరిగణించి చేయడం. కుటుంబంలో ఉత్తమ సంస్కారాలను పొందేందుకు తలుపు తెరచిఉంచే ప్రక్రియ.

**3. సహకారం -** సహకార, సద్భావాలతో పని చేయడం ప్రగతికి మూలాధారం. పారిశుద్ధ్య ఉద్యమం నుండి జ్ఞాన సంపాదన, సభ్యతతో కూడిన వినోదం, భావాత్మకమైన నిర్మాణం వరకు అన్నింటిలో ఈ సహకార గుణం ప్రముఖ పాత్ర వహిస్తుంది.

**4. ప్రగతిశీలత -** భౌతిక ఆత్మిక రంగాలలో అందరికీ సమానంగా అభ్యున్నతి, ప్రగతి జరగాలనే ఉదాత్తమైన ఆకాంక్ష ఉండే విధంగా మనోదశను అదుపు చేయడం.

**5. శిష్టాచారం -** సజ్జనత్వం, మృదుత్వం. వీటి ఫలితంగా నిజాయితీ, సభ్యత, సామాజిక స్పృహవంటి సద్గుణాలు ఉదయిస్తాయి. కుటుంబ నిర్మాణానికి కీలకం ఇది.

కుటుంబాన్ని ఒక సహకార సంఘంగా వికసింపజేయాలి. ఆ సంఘంలోని ప్రతి సభ్యుడూ తన హక్కులనూ, పరిమితులనూ గుర్తించాలి. ఆ సంఘంలో పీడితులూ ఉండకూడదు, పెత్తందార్లూ ఉండకూడదు. వయసు మళ్లిన వారు సైతం ఖాళీగా కూర్చోవడం తమ హక్కుగా భావించకూడదు. వారు తమ శక్తి కొలదీ పనిచేసి కుటుంబ అభివృద్ధికి దోహదం చేయాలి. భావ స్వాతంత్ర్యానికి గౌరవం ఉండాలి. ఎవరిమీదా అనుచితమైన ఆంక్షలు ఉండకూడదు. ఎవ్వరూ విచ్చలవిడిగా ప్రవర్తించకూడదు.

అన్యాయంగా సంపాదించాలనే పేరాశ ఎవరిలోనూ జనించకుండా చూడాలి. కుటుంబంలోని ప్రతి సభ్యుడినీ స్వావలంబిగా, తన కాళ్లమీద తాను నిలబడే వ్యక్తిగా చేయాలి. తండ్రి తాతల ఆస్తులపై బ్రతకడం చేతకానితనంగా, అత్యాశగా, సిగ్గు చేటయిన పనిగా పరిగణించబడాలి. తండ్రి తాతల ఆస్తిని సామాజిక పథకాల కోసం దానం ఇవ్వాలి. శ్రాద్ధ కర్మలో ఇమిడి ఉన్న ప్రాచీన సంప్రదాయం ఇదే. అపారమైన సంపదను వారసత్వంగా ఇచ్చి చనిపోవడం పిల్లల పతనానికి కారకులు కావడమే.

వాస్తవానికి కుటుంబం ఒక చిన్న సమాజం. సమాజానికి ఉండే సమస్యలే కుటుంబానికీ ఉంటాయి. దేశ ప్రధాన మంత్రి కాని, రాష్ట్రపతి కాని తన దేశ ప్రగతి గురించి ఎలా ఆలోచిస్తాడో, ఏమి చేస్తాడో, అలా మంచి గృహస్థు తన కుటుంబ ప్రగతి గురించి ఆలోచించాలి, పనిచేయాలి. నిపుణుడైన తోటమాలి తన తోటలోని ప్రతి మొక్క గురించీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాడు. అలాగే, గృహస్థు తన కుటుంబంలోని ప్రతి వ్యక్తికీ చక్కని సంస్కారాలు అందేందుకై వారిపట్ల మెత్తగా, కఠినంగా వ్యవహరించాలి. ప్రజలు సంపాదనకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. ఫలితంగా కుటుంబం ఉపేక్షకు గురి అవుతోంది. ఆ కారణంగా విషబీజాలు నాటబడి, అవి విషవృక్షాలై కుటుంబం దుష్ట ప్రవృత్తులకు నిలయమై, తగాదాలకు స్థావరమై, నాశనమయ్యే ప్రమాదం పూర్తిగా ఉంది.

వ్యక్తి కుటుంబ నిర్మాణాన్ని తన సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఒక ప్రయోగ ప్రక్రియగా పరిగణించాలి. ఇది కొద్దిలో

దేశసేవ, సమాజ సేవ, విశ్వసేవ. ఇందులో తన, కుటుంబ సభ్యుల కళ్యాణం ఇమిడి ఉంది.

## మూడవ మెట్టు సమాజ నిర్మాణం

వ్యక్తి సుఖంగా ఉండాలంటే సమాజం ఉన్నతంగా ఉండాలి. సజ్జనుల నాయకత్వంలో నిర్మించబడిన సముదాయమే ఉన్నత సమాజాన్ని నిర్మాణం చేస్తుంది. సమాజంలో మంచి వ్యక్తుల సంఖ్య తగ్గి, సామాజిక వాతావరణాన్ని ఉదాత్తంగా ఉంచే నిర్మాణాత్మక కృషి మందగిస్తే - సమాజం స్థాయి దిగజారిపోతుంది. సమాజం పతనమయితే, దానిలోని వ్యక్తులు దాదాపు అందరూ చెడిపోతారు. మంచి సమాజం మంచి వ్యక్తిని నిర్మిస్తుంది. మంచి వ్యక్తి మంచి సమాజాన్ని నిర్మిస్తాడు. ఇవి రెండూ ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉంటాయి.

ఒక పేటలో అంటువ్యాధి ప్రబలితే, అగ్ని ప్రమాదం జరిగితే ఎంతో శుభ్రంగా ఉన్న వ్యక్తులు, ఎంతో మెలకువగా ఉన్న వ్యక్తులు సైతం నష్టపోతారు. దొంగల, దుష్టుల పొరుగున ఉన్న మంచి వ్యక్తికి భద్రత ఉండదు. వారు అతడిని ప్రశాంతంగా ఉండనివ్వరు. వేశ్యల పొరుగున నివసిస్తే సదాచారపు కట్టుబాట్లు సడలిపోయే ప్రమాదం ఉంది.

సమాజంలో అవినీతిపరులూ, అపరాధులూ బాగా పెరిగిపోతే, మంచివాళ్లకు రక్షణ ఉండదు. ఆహార పదార్థాలలో కల్తీ పెరిగిపోతే, ఆరోగ్యం గురించి ఎంత శ్రద్ధ తీసుకునే వ్యక్తి అయినా రోగాల నుండి తప్పించుకోలేడు.

దురాచారాలతో నిండిన సమాజంలో- మనోబలం అంతగా లేని సంస్కర్తకూడా పైకి వాటిని ఖండించినా, సిద్ధాంతాలను ప్రక్కకు నెట్టి ఆ సమాజ ప్రవాహంలో కొట్టుకుపోతాడు. వరకట్న దురాచారాన్ని వ్యతిరేకించే వ్యక్తి సైతం తన కూతురుకు సరైన వరుడు దొరకకపోతే వరకట్న పిశాచానికి లొంగిపోతాడు. ఏటికి ఎదురీదే సాహసం కొద్దిమందికే ఉంటుంది.

కనుక - సమాజ నిర్మాణం కూడ మన రోజువారీ కార్యక్రమాలలో అంతర్భాగం కావాలి. మనం మనకోసం ఎంత సమయం, ఎంత ఆలోచన, ఎంత ధనం వినియోగిస్తామో అంత- సమాజాన్ని ఉన్నతంగా, సంస్కారవంతంగా చేయడానికి వినియోగించాలి. పరోపకార దృష్టితోనే కాక, స్వార్థంకోసం, రక్షణ కోసం కూడ ఇది అవసరం.

తన క్షుద్రతనూ, సంకుచితత్వాన్నీ విస్తృతమైన ఆత్మీయతగా వికసింపజేసుకోవడమే ఆధ్యాత్మికతకు మౌలిక ప్రయోజనం. ఈ దృక్పథాన్ని అలవరచుకున్నప్పుడే సంయమనం, సదాచారం, సేవ, లోక కళ్యాణముల కోసం సంకల్పం, ఉత్సాహం జనిస్తాయి. వాటిని నిరంతరం అమలు జరిపే సాహసం, విశ్వాసం పెరుగుతాయి. ఈ తాత్విక దృష్టి పేరే పరమేశ్వర భక్తి. ధార్మిక, ఆధ్యాత్మిక సిద్ధాంతాలు చెప్పేది ఇదే.

ప్రాచీన కాలంలో సాధువులు, బ్రాహ్మణులు తమ జీవితాలను లోక కళ్యాణానికి సమర్పించేవారు. స్వార్థం పరిధి నుండి బయటపడి, పరమార్థం పరిధిలోకి ప్రవేశించే సంధి సమయం వానప్రస్థ ఆశ్రమం. క్షుద్రతను, సంకుచితత్వాన్ని **'ఆత్మవత్ సర్వభూతేషు, వసుధైక కుటుంబకం'** అనే దేవత్వంలో వికసింపజేయడానికీ, పరిపక్వం చేయడానికీ ఆచరణాత్మకమైన కార్యక్రమంగా మన మహర్షులు వానప్రస్థ ఆశ్రమాన్ని తీర్చిదిద్దారు. వ్యక్తిగత ప్రయోజనాలకూ, కుటుంబ ప్రయోజనాలకూ ఎవ్వరూ తమ సమయంలో, తమ ఆలోచనలో సగంకన్న ఎక్కువ వినియోగించకూడ దన్నది మన సాంస్కృతిక సాంప్రదాయం.

జీవితంలోని తొలి సగాన్ని బ్రహ్మచర్య, గృహస్థ ఆశ్రమాల ద్వారా భౌతిక ప్రగతికి కేటాయిస్తే చాలు. మలి సగాన్ని వానప్రస్థ, సన్యాస ఆశ్రమాల ద్వారా సమాజానికి సమర్పించాలి. దానానికి ప్రాముఖ్యం ఇవ్వడం వెనుక గల భావన ఇదే.

ప్రాచీన కాలంలో దేవాలయాలూ, తీర్థస్థలాలూ లోక కళ్యాణం కోసం నిర్వహించబడేవి. వాటి ఆధ్వర్యం మహర్షుల, దేవ పురుషుల చేతుల్లో ఉండేది. ఏ సత్ ప్రవృత్తుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలనే సమస్య జోలికి ప్రజలు వెళ్లేవారు కారు. సాధు - బ్రాహ్మణుల పరిషత్తు దాన్ని నిర్ణయించేది.

సాధు బ్రాహ్మణుల ద్వారా, తీర్థస్థలాల ద్వారా, దేవాలయాల ద్వారా సమాజంలో సత్ ప్రవృత్తులు వృద్ధిపొందేవి. కనుక ధార్మికులైన ప్రజలు వారికీ, వాటికీ దానాలు ఇచ్చేవారు. ఈ ధార్మిక కేంద్రాలను భగవానుని నివాస గృహాలుగా ప్రజలు పరిగణించేవారు. ఆ స్థలాలకు వెళ్లి శ్రద్ధగా తలలు వంచేవారు. వాటి కార్యకలాపాలలో పాల్గొనేందుకు ప్రేరణ పొందేవారు. తీర్థ

స్థలాలలో వివిధ సమయాలలో ఉత్సవాలు, తిరునాళ్లు జరిగేవి. అప్పుడు భావభరితులైన ప్రజలు పెద్ద సంఖ్యలో వాటిలో పాల్గొనేవారు. సమాజ నిర్మాణానికి ఆనాడు రూపొందిన పథకాల అమలులో ముందువరుసలో ఉండడానికి ఉత్సాహం, ప్రేరణ పొందేవారు. సమయదానం, శ్రమదానం, ధన దానముల ఒకే ఒక లక్ష్యం సమాజంలోని వెనుకబడినతనాన్ని తొలగించడం, వెనుకబడిన వర్గాలకు చేయూత ఇవ్వడం. వాజపేయ స్థాయి జ్ఞానయజ్ఞాలు, కుంభ యాజ్ఞాల ఉద్దేశ్యం కూడ ఇదే. అయితే నేడా సంప్రదాయం నశించిపోయే స్థితి ఏర్పడింది. యుగతీర్థం శాంతికుంజ్ ఈ ప్రక్రియను తిరిగి నిర్మాణం చేసింది. వ్యక్తి నిర్మాణం నుండి సమాజ నిర్మాణం వరకు వివిధ నిర్మాణాలను చేపట్టింది. సమాజ నిర్మాణ ప్రక్రియలో సంఘటనకు, భావానికి, నిర్మాణానికీ, సంఘర్షణకు సంబంధించిన కార్యక్రమాలను అమలు జరుపుతోంది. నేటి పరిస్థితిలో సమాజ ఉద్ధరణకు ఆధారాలుగా నిలిచే సూత్రాలన్నీ ఆ కార్యక్రమాలలో చేర్చబడ్డాయి. భావ విస్తరణ అనే మహాకార్యాన్ని ఒక మహాసంస్థ మాత్రమే సాధించగలుగుతుంది. కలిసి చేసే పని ఇది. వ్యక్తి ఎంత ప్రతిభావంతుడయినా భారీయెత్తున జన సంపర్కం చేయలేడు. ఈ యుగంలో అన్నిటినీ మించిన బలం 'సంఘ శక్తి'కే ఉంది. యుగనిర్మాణ సిద్ధాంతం వల్ల ప్రభావితులైన వ్యక్తులను సంఘటితం చేసి సంస్థను నిర్మించాలి. ప్రతిరోజూ 20 పైసలు, రెండు గంటల సమయం నియమబద్ధంగా ఇస్తూ ఉన్న వ్యక్తులనే ఈ శాఖలలో సభ్యులుగా చేర్చుకుంటారు. ఎవరో ఒక వ్యక్తి సంయోజకుడు కావచ్చు. అది పదవి కాదు. కార్యకర్తకు ఇవ్వబడిన బాధ్యత. ఈ బాధ్యత సక్రమంగా నిర్వహించబడుతూ ఉండడం హర్షదాయకం.

సంస్థ మొదటి పనీ, ముఖ్యమైన పనీ భావ విప్లవానికి పునాదిని నిర్మించడం. ఇందుకోసమై ఝోలా పుస్తకాలయం (సంచీలో గ్రాంథాలయం), జ్ఞానరథం, కరపత్రాలు పంచడం, పోస్టర్లు అతికించడం, గోడలపై వ్రాయడం వంటి పనులు జరిగాయి. సాప్తాహిక సత్సంగం, గోష్ఠులు, సమ్మేళనాలు, గాయత్రీ యజ్ఞం, జన్మదిన, వివాహదిన సంస్కారాలు, ఉత్సవాల నిర్వహణ, ప్రజ్ఞా పురాణ కథ మున్నగు వానిద్వారా మహాసభలకు ప్రచార ఉద్యమం సాగుతోంది. చదువుకున్నవారు చదువుకోనివారికి ఆయా పుస్తకాలు చదివి వినిపించి, వారి భావాలను సంస్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే జ్ఞాన యజ్ఞం. అజ్ఞానపు చీకటిలో గడిచిన కాలంలోని దురాచారాలు, మూఢ నమ్మకాలు, సంకుచితత్వాలు నేటికీ మన మెదడులలో క్రిక్కిరిసి ఉన్నాయి. మనిషిలో వ్యక్తివాదం, స్వార్థంవల్ల కలిగిన గ్రుడ్డితనం తిష్టవేసి ఉన్నాయి. లోక కళ్యాణంలో, పరమార్థ ప్రయోజనంలో, సమాజ ఉద్ధరణలో మన భాగస్వామ్యం కూడ ఉండాలనే ఆలోచన లోపించిపోయింది. ఈ మనోదశను మార్చడానికి జ్ఞాన యజ్ఞం జరుపబడుతోంది. చెడు ఆలోచనలను తొలగించడంతో పాటు ఉదాత్తమైన భావనకు, ఆదర్శవంతమైన కార్యశూరతకు ప్రేరణ ఇచ్చే సిద్ధాంతం అందించబడుతోంది. యుగనిర్మాణ ఉద్యమం, విద్యా విస్తరణ, అఖండ జ్యోతి, గురుదేవుల వాఙ్మయ స్థాపన మున్నగు వాని ద్వారా మంచి భావాల వ్యాప్తి జరుగుతోంది. జ్ఞాన యజ్ఞం జరుగుతోంది. ప్రచారాత్మక చర్యల తర్వాత నిర్మాణాత్మక ఉద్యమాలు, సంఘర్షణాత్మక ప్రక్రియలు చేపట్టబడుతున్నాయి.

సమాజ నిర్మాణానికై మనమంతా సృజన సేవలో సైనికులం కావాలి. సమయాన్నీ, సాధనాలనూ విశ్వ మానవుని సేవలో సమర్పించాలి. సాధారణంగా 8 గంటలు బ్రతుకుదెరువుకు, 7 గంటలు నిద్ర విశ్రాంతులకు, 5 గంటలు ఇంటి పనులు ఒంటి పనులకు - ఇలా మొత్తం 20 గంటలు స్వంత పనులకు వినియోగించాలి. నాలుగు గంటలు సమాజ నిర్మాణానికి వినియోగించాలి. ప్రతిరోజూ గంట సమయం, 20 పైసలు లేదా ప్రతినెలా ఒక రోజు ఆదాయం భావ విప్లవం కోసం సమర్పించడం సభ్యత్వానికి ప్రాథమికమైన షరతు. హృదయంలో విశాల భావాలు ఉంటే - ప్రతి కుటుంబం యుగ పరివర్తన దేవత అయిన మహాకాలుని దళానికి ఒక వ్యక్తిని సమర్పించడం కష్టం కాదు.

సాధు, బ్రాహ్మణుల ప్రాచీన పరంపరను తిరిగి నిర్మించడానికై మనలో ప్రతి ఒక్కరూ జీవితంలోని మలి సగాన్ని వానప్రస్థం కోసం సమర్పించేందుకు ముందునుండే సన్నాహాలు చేసుకోవాలి.

యుగ పరివర్తన సంధి సమయంలో ఇలాంటి ప్రతిభామూర్తులను శాంతికుంజ్ ఆహ్వానిస్తోంది. ఆత్మనిర్మాణం, కుటుంబ నిర్మాణం, సమాజ నిర్మాణముల ద్వారా యుగ నిర్మాణ అవసరాన్ని తీర్చవలసి ఉంది. ఇందుకోసమై ధైర్య సాహసాలను ప్రదర్శించడానికి ముందుకు రావాలని శాంతికుంజ్ పిలుపు ఇస్తోంది.

H H H

ఈ యుగం పిలుపు

# భారతీయ విద్యల పునరుజ్జీవనం

ప్రాచీన కాలంలో భారతవర్షం విశ్వగురువుగా విలసిల్లింది.

ఇది 21 శతాబ్దపు తొలి దశకం. నేడు వాతావరణ కాలుష్యం శృతిమించిపోతోంది. అవినీతి సమాజాన్ని దొలిచివేస్తోంది. విదేశీ ఋణాల బరువు ఆర్థిక వ్యవస్థను క్రుంగదీస్తోంది. శాస్త్ర విజ్ఞానం కోసం, సాంకేతిక పరిజ్ఞానం కోసం యాచించే దీన హీనస్థితి, హింస, వేర్పాటు ధోరణులు, ఉగ్రవాదం- ఇవన్నీ యుగయుగాల కృషి ఫలితంగా వికాసం పొందిన దేశం పరువు ప్రతిష్టలను మంటగలుపుతున్నాయి.

యాజ్ఞవల్క్య మహర్షి, వామదేవ మహర్షి వంటి ఎందరో మహాత్ములు జ్ఞానాన్ని శిఖరాగ్రానికి కొనిపోయింది ఈ దేశంలోనేనా? సృష్టి సమస్తం బ్రహ్మయొక్క ప్రతిబింబం అనే సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించిన దేశమేనా ఇది? మహిళను శక్తి స్వరూపిణిగా పూజించిన దేశమేనా ఇది? బ్రహ్మర్షి విశ్వామిత్రుడు గాయత్రీ మహావిద్యను ప్రసాదించి, "ధియో యోనః ప్రచోదయాత్" (ఆ పరమాత్మ మా బుద్ధిని సన్మార్గంవైపు ప్రేరేపించుగాక) రూపంలో సమస్త మానవాళికీ సన్మార్గాన్ని చూపింది ఈ దేశంలోనేనా? గణితంలో, విజ్ఞానంలో ఎన్నెన్నో నూతన సిద్ధాంతాలతో పాటు ఆయుర్వేదం, జ్యోతిషం వంటి అలౌకిక విద్యలకు జన్మనిచ్చిన గొప్ప దేశం ఇదేనా?

ఈ దేశంలోనే వర్ధమాన మహావీరుడు జీవకారుణ్యా సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. అహింసను పరమ ధర్మంగా ప్రతిష్టించాడు. ఈ దేశంలోనే గౌతమబుద్ధుని మహాకరుణ సిద్ధాంతం జన్మించింది. పల్లవించి పుష్పించింది. స్వామి వివేకానందుడు దరిద్రునిలో నారాయణుణ్ణి దర్శించింది ఈ దేశంలోనేనా? మహాత్మాగాంధీ రాజకీయ రంగంలో సత్యము, నిర్మలత్వముల బీజాలు నాటింది ఈ దేశంలోనేనా? సుభాష్ చంద్ర బోస్, భగత్‌సింగ్, చంద్రశేఖర ఆజాద్‌ల వంటి మహావీరులు తమ రక్తంతో బలిదాన గాథలను వ్రాసింది ఈ నేలపైనేనా?

నేడు అంతా మారిపోయింది. పాతది ఏదీ కానరావడం లేదు. భావాలు, సంప్రదాయాలు, జీవన సరళి- అన్నింటిలో విదేశీయుల అనుకరణ మన జాతీయ ధర్మం అయిపోయింది. శాస్త్ర విజ్ఞానంలో అయినా, ఆర్థిక విధానాలలో అయినా- అన్నింటిలో మనం విదేశీయులకు అనుచరులం అయిపోయాం. హింస వినోదం అయిపోయింది. క్రూరత్వం దాని అంతఃకరణ అయిపోయింది. మహిళపట్ల ఆదరణ వేధింపుగా వ్యక్తమవుతోంది. మానభంగం దానికి చివరిమెట్టు. కట్నం తక్కువయిందని ఎందరు మహిళలు దుఃఖ సముద్రంలో ముంచబడుతున్నారు? తగులబెట్టబడుతున్నారు? మహిళకు ఇచ్చే గౌరవం ఇదేనా? మహిళను పూజించడం ఇదేనా? పెచ్చుపెరుగుతున్న హింసాజ్వాలలు భూతదయ, కరుణ అనే దీపస్తంభాలను ధ్వంసం చేస్తున్నాయి. భారతీయ విజ్ఞాన సంప్రదాయం, భారతీయ వేదాంత సంప్రదాయం వెళ్లి చరిత్రపుటలలో దాగికొన్నాయి. భారతీయ విద్యలన్నీ ఈ దారుణ పరిస్థితికి కన్నీళ్లు కార్చుతున్నాయి. వాటి రోదన ధ్వని స్పష్టంగా వినిపిస్తోంది.

ఈ విష జ్వాల ఎక్కడ నుండి వచ్చిపడింది? యాభై సంవత్సరాల స్వరాజ్యంలో మనం పరిమితమైన ఆర్థిక, సాంకేతిక ప్రగతి సాధించినప్పటికీ- నైతికంగా, బుద్ధిపరంగా, సామాజికంగా మనం వికలాంగులం కావడానికి కారణం ఏమిటి? సాంస్కృతిక విచ్ఛిత్తి ప్రక్రియ చాపకింద నీరులా సాగిపోయింది. ఒక్కదెబ్బతో అది మన మూల సిద్ధాంతాలను కుదిపివేసేసరికి, మనకా విషయం అర్థమయింది. మన సంప్రదాయాలు విచ్ఛిన్నం అయినాయి. మన జీవన మూల్యాలు మంటగలిశాయి. వాటి శిథిలాలు, వాటి భస్మాలు మనల్ని వెక్కిరిస్తున్నాయి. మనల్ని మనం ప్రశ్నించుకోవలసిన పరిస్థితి వచ్చిపడింది.

ఇలా ఎందుకు జరిగింది? స్వరాజ్యం తర్వాత వాతావరణం ఇంత వేగంగా ఎలా మారిపోయింది? అయిదువేల సంవత్సరాల పరంపరలు, సంప్రదాయాలు అయిదు దశకాలలో ఎలా దిగజారిపోయాయి? విదేశాలపై ఆధారపడే ధోరణి మన

ఆత్మగౌరవాన్ని ఎలా నీరుగార్చింది?

ఈ ప్రశ్నలు అన్నింటికీ సమాధానం ఒక్కటే - మనల్ని మనం ఉపేక్షించుకున్నాం; మనల్ని మనం కించపరచుకున్నాం; మనల్ని మనం అవమానించుకున్నాం. ఈ జాతీయ విషాదం నుండి వెలికి రావడానికి మనం ఎన్నడైనా ప్రయత్నించినప్పటికీ- అది గతంలో మునిగి పోవడమే అవుతోంది. మన పూర్వులు మహామహులు, వారు మహా కార్యాలు సాధించారు- అనే స్మరణతోనే మనం సరిపుచ్చుకుంటున్నాం. ఆ విజయాల అవసరం నేడు ఉన్నదా అని ఆలోచించేందుకు మనకు ధైర్యమూ లేదు తీరికా లేదు. భారతీయ విద్యలకు తిరిగి జీవం పోయడానికై వాటిపై లోతైన పరిశోధన జరగాలని భావించేవారు ఎందరున్నారు? కానీ, నేటి దారుణ పరిస్థితికి ఒకే ఒక పరిష్కారం ఇదే.

భారతీయ విద్యల పునరుజ్జీవనమే మన జాతీయ వాతావరణాన్ని పూర్తిగా మార్చగలుగుతుంది. ఆమూలాగ్రం మార్చగలుగుతుంది. ఆ విద్యలోని జ్ఞాన గంగ మన నమ్మకాలనూ, విశ్వాసాలనూ, మూఢాచారాలనూ క్షాళన చేయగలుగుతుంది. మన ఆంతరిక విషాదాన్ని, ఆత్మన్యూనతనూ శాశ్వతంగా నిర్మూలించగలుగుతుంది. వాటి వైజ్ఞానిక ధారలు ఆర్తనాదం చేస్తూన్న మన జాతీయ జీవనానికి అమృత కలశాలు. ఆరోగ్య సంక్షోభానికీ, పర్యావరణ సంక్షోభానికీ ఆయుర్వేదాన్నీ, యజ్ఞ విజ్ఞానాన్నీ మించిన పరిష్కారాలు ఏమున్నాయి? భారతీయ విద్యలలో ఉన్న ఈ మహత్తర శక్తి ఆధారంగానే శాంతికుంజ్ దేశవ్యాప్తమేకాక విశ్వవ్యాప్తమైన నైతిక, బౌద్ధిక, సామాజిక విప్లవాన్ని సాధించాలని మహాసంకల్పం చేసింది. దేవసంస్కృతి విశ్వవిద్యాలయంలో భారతీయ విద్యలపై విస్తృతమైన, లోతైన పరిశోధన ప్రారంభమయింది. తొలిదశలో ఈ పరిశోధన ప్రక్రియ ఆయుర్వేదం, మంత్రవిద్య, యజ్ఞవిద్య, జ్యోతిర్విజ్ఞానములకు పరిమితం అవుతోంది. అయితే, కొద్ది సమయంలోనే ఈ ప్రక్రియ శాఖోపశాఖలుగా విస్తరిస్తుంది. ఈ కృషి లక్ష్యం ఒక్కటే- జాతీయతనూ, జాతీయ గౌరవాన్నీ తిరిగి తేవడం, తద్వారా ప్రపంచానికి నిరంతరంగా జ్ఞానదానం చేసే సామర్థ్యం భారతదేశానికి నేటికీ ఉన్నదనే మహాసత్యాన్ని చాటిచెప్పడం.

ఇరవై ఒకటవ శతాబ్దంలో మన జాతీయ జీవనం మహోజ్వలంగా వెలుగొందడంలో దేవసంస్కృతి విశ్వవిద్యాలయం ప్రముఖ పాత్ర వహిస్తుందన్నది నిశ్చయం.

H H H


**ఇరిశినీ లీలిరీశ బీళిళీచీజిరిళీలిదీశిరీ తీజీళిళీ...**

V.R.Choudhary

**CHOUDHARY**

GLASS & PLYWOOD CENTRE

Plot No. 46, NEAR SATYA TALKIES,

ALWAL, SECUNDERABAD - 500 010.

Phone : 27962684. Mobitel : 6221405.

## సామాజిక పరివర్తనకు సోపానాలు

# సప్త ఉద్యమాలు

యుగ సంధి మహాపురశ్చరణతో ఉత్పన్నమైన ప్రచండ శక్తిని నవ నిర్మాణ కార్యాలలో వినియోగించడం కోసం ప్రస్తుతం ఏడు ఉద్యమాలను చేపట్టడం జరిగింది. ఈ ఉద్యమాలు వేగం పుంజుకుంటే ప్రతి ఉద్యమానికి అనేక శాఖలు ఉద్భవిస్తాయి.

ఈ ఏడింటిలో ప్రతి ఉద్యమానికి రెండు భాగాలున్నాయి. (1) గాయత్రీ పరివార్ స్వయంగా వాటిని నిర్వహించడం, (2) ఇతర నిర్మాణాత్మక సంస్థలకు ఈ దిశలో ప్రేరణ ఇవ్వడం. అన్నింటి సంక్షిప్త సమీక్ష ఈ క్రింద ఇవ్వబడింది.

**(1) సాధనా ఉద్యమం :–** ఇది అన్ని ఉద్యమాలకు మూలకేంద్రం. విజ్ఞానం, అన్వేషణలతో కూడిన ప్రగతిశీల యుగం ఇది. ఏ కార్యమైనా శ్రేష్ఠమైన, సరియైన పద్ధతిలో నిర్వహించాలంటే దాని గురించి తెలుసుకుంటే చాలదనీ, నేర్పుతో కూడిన సాధన అవసరమని అందరూ అంగీకరిస్తారు. సాధన లేకపోతే శక్తి అంతా నిరర్థక మవుతుంది. మంచి వాయిద్యాలు లభించవచ్చు. కాని కౌశల్యం, పటుత్వము, ఒడుపు సాధన లేకుండా లభించవు. అలాగే జీవితంలో ఉన్నత పదవి, మంచి ఉద్యోగం లభించవచ్చు. అయితే వాటిని సరియైన పద్ధతిలో నిర్వహించే సాధన దీర్ఘ అభ్యాసం వల్లనే సాధ్యమవుతుంది.

ప్రస్తుతం ప్రతిరంగంలోను సాధనను అనివార్యంగా స్వీకరిస్తున్నారు. కాని జీవన సాధనలో అందరూ ఉదాసీనంగా ఉంటున్నారు.

సాధనలో మూడు నియమా లున్నాయి - ఈశ్వర నిష్ఠ, ఆత్మ నిష్ఠ, సమాజ నిష్ఠ. ఈ మూడింటిని పవిత్రంగా, శక్తివంతంగా చేసుకుంటూ సరియైన పద్ధతిలో వినియోగించాలి. ఇందుకోసం భావానాత్మకమైన ఈశ్వర ఉపాసన, చురుకైన ఆత్మసాధన, స్వాధ్యాయం, సంయమనం, సంకల్పపూర్వకమైన సేవ అవసరం.

**సాహిత్య సహకారం :** సాధనా ఉద్యమానికి "అందరికీ సద్బుద్ధి - అందరికీ ఉజ్వల భవిష్యత్" సాధనా పుస్తకాలు ఉపయోగపడతాయి. "సులభ ఉపాసన - సాధన" అనే పుస్తకం కూడా తయారైంది. ఈ పుస్తకంలో సరిక్రొత్త వ్యక్తులకు 5 నిమిషాల ప్రార్థనతో ప్రారంభించి పాత సాధకుల జీవన సాధనా స్థాయి వరకు కావలసిన అన్ని విషయాలు ఇవ్వబడ్డాయి. ఈ ఉద్యమం ద్వారా ఉత్పన్నమయ్యే వ్యక్తిత్వాన్ని నిర్మాణాత్మక కార్యక్రమాలలో వినియోగించడం జరుగుతుంది. నిర్మాణాత్మక ఉద్యమాలలో పాల్గొనేవారిని సాధనా పద్ధతులలో జోడించడం జరుగుతుంది.

**2) విద్య :–** విద్యా ఉద్యమానికి సూత్రాలు

1. విద్యను జీవనోపయోగ విద్యగా మార్పుచేయడం.
2. ఎవరు, ఎక్కడ, ఏ పరిస్థితులలో ఉన్నా - అందుకు అనుగుణంగానే శిక్షణా వ్యవస్థను ఏర్పాటు చేయడం.
3. జీవనోపయోగ విద్యకోసం ప్రత్యక్ష ఉద్యమాలు :

**(అ) విద్యాలయాలలో భావ విప్లవం :** భారతీయ సంస్కృతీ జ్ఞాన పరీక్ష, సాంస్కృతిక మండలుల ఏర్పాటుకు సహకరించే సాహిత్యం, సంస్కృత జ్ఞాన పరీక్షా సాహిత్యం. విద్యార్థులలో నైతిక వికాస కార్యప్రణాళిక, సంస్కృతీ మండలులు. అధ్యాపకుల కోసం బోధనా సూత్రాలు.

**(ఆ) బాల సంస్కార శాలలు :** వివిధ విద్యాలయాలలో చదివే విద్యార్థుల కోసం ట్యుటోరియల్ క్లాసుల ఏర్పాటు. బలహీనంగా ఉన్న సబ్జెక్టులలో విశేష శిక్షణ. హోంవర్కు పూర్తి చేయడంలో మార్గదర్శనం. శ్రేష్ఠ జీవిత విలువలను అభ్యసింపజేయడం.

**4) శ్రామిక విద్యాలయాలు :–** ఇళ్ళలోను, ఇతర ప్రాంతాలలోను పనిచేసే పిల్లలు, యువకుల కోసం వారి పనిపాటలతో పాటు విద్యను బోధించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఇలాంటి శిక్షణాలయాలను ఇళ్ళు, మందిరాలు, మసీదులు, కార్యాలయాలు. ఫ్యాక్టరీలు మొదలయిన వాటిలో ఏర్పాటు చేయవచ్చు.

**శిక్షణ ప్రక్రియ :–**

1. స్వయంగా చదవడం, వ్రాయడానికి కావలసిన భాషా పరిజ్ఞానం.
2. ఇంటి పనికి, వృత్తి పనికి సంబంధించిన లెక్కలు చూసుకోవడానికి కావలసిన గణిత పరిజ్ఞానం.
3. రోజువారీ వ్యవహారాలయిన పోస్టు, బ్యాంకు, బీమా, పంచాయితీ, మునిసిపాలిటీ, నీరు, విద్యుత్తు

మొదలయిన లావాదేవీలను స్వయంగా నిర్వహించుకునే శిక్షణ. సమయదాన కార్యకర్తలచే ఈ శిక్షణ ఇప్పించాలి. వీటికోసం శిక్షణ పొందిన కార్యకర్తలు అవసరం లేదు. సాధారణ కార్యకర్తలు ఈ శిక్షణ ఇవ్వవచ్చు.

**(3) ఆరోగ్య ఉద్యమం :** దీనికి సూత్రాలు - ఎవరు, ఎక్కడ ఏ పరిస్థితులలో ఉన్నా ఆరోగ్య జీవనం, రోగం చికిత్సల వ్యావహారిక సూత్రాలు, సౌకర్యాలు అందుబాటులో ఉంచడం. జీవితంలో స్వచ్ఛత, తగు ఆహార విహారాలు, శ్రమ, విశ్రాంతులను గురించి అందరకూ తెలియజేయడం. ఆరోగ్య జీవన సూత్రాల మీద నమ్మకాన్ని, గౌరవాన్ని జాగృతం చేయడం. ప్రాకృతిక జీవన విధానంలోను, వనమూలికా చికిత్సా విధానంలోను ప్రతిచోటా శిక్షణ ఇవ్వడం. అవసరమైనపుడు విశేష శిక్షణా శిబిరాలు ఏర్పాటుచేయడం.

ఈ క్రమంలో కావలసిన పుస్తకాలన్నీ శాంతికుంజ్, గాయత్రీ తపోభూమి, మథురలో ప్రచురించడం జరిగింది. ప్రజ్ఞాయోగ, వ్యాయామం, వనమూలికా సందర్శిని లాంటి పుస్తకాలు ఇందుకు పూర్తి సహకారాన్ని అందిస్తాయి.

**4) స్వావలంబన :–** కుటీర పరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమలలో శిక్షణ, వాటి స్థాపనలో, అభివృద్ధిలో సహకారం. దీనికోసం శాంతికుంజ్‌లోని నిర్మాణాత్మక విభాగం తగు సాహిత్యాన్ని తయారు చేసింది. అధ్యాపకులకు శిక్షణ శిబిరాలను కూడా నిర్వహిస్తోంది. భవిష్యత్తులో ప్రాంతీయ స్థాయిలో కూడా ఈ శిక్షణ ప్రారంభమవుతుంది.

ఇప్పటి వరకు 30 ప్రాంతీయ స్వావలంబన శిక్షణ కేంద్రాలు దేశంలో స్థాపించబడ్డాయి. దీనిలో ఆదర్శ గ్రామం, 'గ్రామ తీర్థాల స్థాపన'కూడ ఉంది. ఆదర్శ గ్రామ స్వరూపం: వ్యసనాలు లేని సంస్కారం కలిగిన, స్వచ్ఛత - శుభ్రతలను పాటించే, రోగాలులేని, శిక్షణ పొందిన, స్వావలంబనతో కూడిన సహకార గ్రామం.

**(5) పర్యావరణం :** సూక్ష్మ వాతావరణ సంస్కరణ కోసం సాధన, యజ్ఞ ప్రయత్నాలతోపాటు స్థూల వాతావరణంలో మార్పుకోసం రెండు ముఖ్య కార్యక్రమాలు : (1) చెత్త చెదార నిర్మూలన, (2) పచ్చదనం వృద్ధిచేయడం.

1. చెత్తను నిర్మూలించే వ్యవస్థను ఏర్పాటు చేయగలిగితే మురికి వ్యాపించే చోటే సంపద పెరిగే పరిస్థితులు నెలకొంటాయి. చెడిపోయిన వాటిని తిరిగి ఉపయోగించే స్థితిలోకి తెస్తే వాతావరణం సంస్కరించబడడమే కాక ఆదాయం కూడా పెరుగుతుంది.
2. పచ్చదనం అభివృద్ధి కోసం వనాల స్థాపన, చెట్లు నాటడం, వాటిని పోషించడం ఒక ఉద్యమంగా చేపట్టాలి.

**(6) మహిళా జాగరణ :** ఇది గాయత్రీ పరివార్‌కు సంబంధించినంత వరకు క్రొత్తది కాదు. మహిళల స్వభావాన్ని నిర్మాణాత్మకంగా మలచాలి. ఆరోగ్యం, మంచి విద్య, స్వావలంబన పద్ధతులు, రక్షణలకు సంబంధించి వారిని సమర్థులుగా చేయాలి.

**(7) వ్యసనాల, దురాచారాల నిర్మూలన :** ఈ ఉద్యమం కూడా గాయత్రీ పరివార్‌లో ఎప్పటి నుంచో ఉన్నది. దేవ దక్షిణ, యజ్ఞబలి కార్యక్రమాలలో ఈ సంకల్పం చేయించడం జరుగుతుంది. దీనికోసం మన నినాదం - వ్యసనాలను వదలండి, నిర్మాణాత్మక కార్యాలను చేపట్టండి.

ఎక్కడ ఏ ఉద్యమం కోసం వ్యక్తులు లభిస్తే వారిని సంఘటిత పరచి ఆ ప్రాంతంలో ఆ ఉద్యమాన్ని వేగవంతం చేయాలి.

అనువాదం : డి.వి.ఆర్.మూర్తి

## సహస్ర దళ పద్మం

# పరమపూజ్య గురుదేవుల బహుముఖ వ్యక్తిత్వం

ఒక వ్యక్తి ఒక జీవితంలో ఎన్ని శరీరాలలో జీవించ గలుగుతాడన్నది నేటికీ విజ్ఞానవేత్తలకు అందని రహస్యంగా మిగిలిపోయింది. తన సూక్ష్మ, కారణ శరీరాలను బలీయం చేసుకున్న వ్యక్తి ఒకే సమయంలో ఎన్నెన్నో స్థలాలలో పనిచేసి, తన జీవన లక్ష్యాన్ని సాధించగలుగుతాడు. పరామనో విజ్ఞానం (పేరా సైకాలజీ)లో నిపుణులు ఈ విషయం చెపుతున్నారు. అలాంటి మహాపురుషులు అరుదుగా జన్మిస్తారు. ఒక ప్రత్యేక లక్ష్యం కోసం జన్మిస్తారు. వారు నిర్ణీత వ్యవధిలో పదిరెట్లు అధికంగా పనిచేయవలసి వస్తుంది. కనుకనే వారు పూర్వ సంస్కారాల పెట్టుబడి ఆధారంగా కఠోరమైన తపస్సు చేస్తారు. తమ సాధనద్వారా తమ వ్యక్తిత్వాన్ని బహుముఖాలుగా విస్తరించుకుంటారు. ఒకే సమయంలో పలువిధములైన కార్యాలు సాధిస్తారు. తద్వారా ఎందరో వ్యక్తులకు ప్రేరణ ఇస్తారు. వారు దైవ కార్యాల కోసం దిగివస్తారు. కనుకనే ఆ కార్యాలు పురోగమిస్తూనే ఉంటాయి. స్వామి వివేకానంద, శ్రీ అరవిందులు, రమణ మహర్షి మున్నగు మహితాత్ములు ఇందుకు ఉదాహరణలు. గత శతాబ్దంలో అలాంటి మహాపురుషుడు మరొకరు జన్మించారు. స్వరాజ్య ప్రాప్తి అనంతర కాలంలో ఆయన బహుముఖ వ్యక్తిత్వం కానవచ్చింది. ఆయన శ్రీరామశర్మ ఆచార్యజీ. పరమపూజ్య గురుదేవులు గాయత్రీ సాధనలో సిద్ధి పొందిన మహాసాధకులు. ఆయన తనమీదా, ఈ జగత్తుమీదా ఎన్నెన్నో ప్రయోగాలు చేశారు. యుగనిర్మాణం, యుగ పరివర్తన అనే మహాకార్యం ఆయన బహుముఖ రూపాలకు ప్రేరణ ఇచ్చింది. ఆ రూపాలను గురించి క్లుప్తంగా తెలుసుకుందాం.

### అతిశ్రేష్ఠ సాధకుడు

సాధన పరమపూజ్య గురుదేవుల ప్రతి శ్వాసలో వ్యాపించి ఉండేది. ఎవని ఇంద్రియాలు అదుపులో ఉంటాయో అతని బుద్ధి స్థిరంగా తయారవుతుంది. (గీత 2-61). భగవద్గీతలోని స్థితప్రజ్ఞునికి సాకార రూపం పూజ్యవరుల జీవితం. 1926 జనవరి 18 వసంత పంచమి రోజున ఆయన సూక్ష్మ శరీరంలో ఉన్న గురుసత్తాకు తనను తాను సమర్పించుకున్నారు. జీవితాంతం ఆ సమర్పణ వ్రతాన్ని అక్షరాలా పాటించారు. గాయత్రిని జీవితాంతం జపించారు, జీవించారు. జీవితాంతం సాధన చేశారు. చేయించారు. అఖండ జ్యోతి పత్రిక అందుకు మాధ్యమం అయింది. ఆయన ఉపాసనను సాధనతో జోడించారు. ఎందరో వ్యక్తులను ఆరాధన (సత్‌ప్రవృత్తుల సంవర్ధనం, పుణ్యకార్యాల నిర్వహణ, సమాజసేవ)లో నియోగించారు. అసంఖ్యాకులకు పంచకోశాల జాగరణ, కల్పసాధన, ప్రాణ-ప్రత్యావర్తన, అంతః ఊర్జా జాగరణ (ఆంతరిక శక్తిమేలుకొలుపు), కుండలినీ-సాధన, జీవన-సాధన మున్నగు సాధనలలో శిక్షణ ఇచ్చారు. తద్వారా ఆయా వ్యక్తులు సాధనలో ఎన్నో మెట్లు ఎక్కారు. ఆయన గాయత్రిని అన్ని బంధనాలనుండీ విముక్తి చేశారు. మానవులందరికీ దానిని అందుబాటులోకి తెచ్చారు. తద్వారా - బ్రాహ్మణత్వాన్ని అందరూ అందుకుంటున్నారు.

### యుగ వ్యాసుడు

ఆయన ప్రజ్ఞా పురుషులు. క్రాంత దర్శి. ఆయన జీవించే కళలోని సూత్రాలను, సామాజిక సమస్యలన్నిటి పరిష్కారాలను, ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి మార్గదర్శనాన్ని అందించే లెక్కలేనన్ని గ్రంథాలను రచించారు. సాహిత్యంలోని సంవేదనపై, సౌందర్యంపై పరిశోధన జరిపారు. ఆయన సాహిత్యాన్ని అత్యంత అపురూపమైనదిగా, అత్యంత సమ్మోహకమైనదిగా సాహితీవేత్తలు గుర్తిస్తారు. దర్శనం - సంస్కృతి - మనోవిజ్ఞానంలోని నిగూఢ రహస్యాలు ఆ సాహిత్యంలో సరళమైన భాషలో విప్పిచెప్పబడ్డాయి. 3200 గ్రంథాలు, సమగ్ర వాఙ్మయంలోని 70 ఖండాలు, 68 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రచురితం అవుతూన్న 'అఖండజ్యోతి' పత్రిక, 'యుగ నిర్మాణయోజన' పత్రిక జ్ఞాన యజ్ఞంలో భాగంగా వితరణ అవుతున్నాయి. ఆయన భావాలను

వ్యాప్తి చేస్తున్నాయి. ఆయన కలం ఒక జీవన మయూరం. ఆయన కలం అసంఖ్యాకులకు ప్రాణశక్తిని ప్రసాదించింది. సాహితీ జగత్తుకు ఒక కొత్త దిశను చూపింది.

## మాతృ హృదయం, కరుణాలయం

ప్రేమ, కరుణ- ఇవే ఆచార్యశ్రీకి నిజమైన గుర్తులు, ప్రేమతత్వం అనే విత్తనం ఎలా అంకురిస్తుందో, ఫలిస్తుందో, పుష్పిస్తుందో, మహా వటవృక్షంగా ఎలా ఎదుగుతుందో గురుదేవుల జీవన క్రమం నుండి అనుభూతి పొందవచ్చు. ఆత్మీయతతో పొంగిపొరలే ఆయన అంతఃకరణ ఆయన వాణిలో, కలంలో, లేఖలలో ఉప్పొంగుతూ ఉంటుంది. బాల్యంలో దిక్కులేనిదీ, ముసలిదీ, కుష్ఠురోగీ అయిన ఒక అంటరాని స్త్రీకి సేవ చేయడంతో ఆ భావ బీజం అంకురించింది. కసాయివాడి చేతులనుండి ఆవు ప్రాణాన్ని రక్షించడంతో అది పల్లవించింది. క్రమంగా ఆయన జీవితంలోని ప్రతి చర్యా సంవేదనకు మరో పేరు అయింది. వికసించిన భావుకతే సంవేదన. కనుకనే ఆయన ఇలా వెల్లడించారు-

“మేము పొందిన దానిలో ప్రతి కణం ఒకే లక్ష్యంకోసం ఖర్చు చేశాము. దుఃఖితుల వ్యాకులతను నిర్మూలించడం, సంతోషంతో ఊపిరి తీసుకోవడానికి కొంత తోడ్పడడం- ఇదే ఆ లక్ష్యం.”

ఆయన జీవితం ఉదార గుణంతో, సహనంతో నిండి ఉంది. ఆయన మనసారా ప్రేమను పంచారు. ప్రేమను పొందారు. ఆయన అంతఃకరణ సమష్టిగా విస్తరించింది. కరుణగా మారిపోయింది. ‘ఆత్మవత్ సర్వభూతేషు’- భావనలోనికి పరివర్తన చెందింది. ఆయన ఇలా వ్రాశారు-

“పీడితుల వ్యధను నా వ్యధగా పరిగణించే అనుభూతిని ప్రసాదించే కరుణను ఇవ్వు. అంతవరకు నాకు విశ్రాంతి ఉండదు- అని ఎప్పుడు ప్రార్థన చేసినా నేను భగవంతుణ్ణి కోరాను. మాకు సమృద్ధి వద్దు. కన్నీళ్ళు తుడవడంలో సార్థకతను పొందే శక్తి కావాలి.”

తాను తన ఆప్త మిత్రులనుండి పొందనంత స్నేహాన్ని పరమపూజ్య గురుదేవులనుండీ, వందనీయ మాతాజీనుండీ పొందానని గాయత్రీ పరివార్‌లోని ప్రతి పరిజనుడూ ఖచ్చితంగా చెపుతాడు.

## సంఘటనా దక్షుడు

మానవీయమైన సద్గుణాల కోసం, ఉన్నత ఆదర్శాల కోసం సంఘటన జరగాలన్నది గురుదేవుల జీవితం ఇచ్చే పిలుపు. 1937-38లో ‘అఖండజ్యోతి పరివార్’ స్థాపన జరిగినప్పుడు దాని పరిధి చిన్నదే. అయితే ఆదర్శాల సాధన కోసం దానిని అంకితం చేశారు. కొద్దిమంది బలిదానుల సమూహం అది. అయితే- పరతంత్ర భారతంలో ఆధ్యాత్మిక చింతన కలిగిన వ్యక్తులను సమీకరించడం దాని లక్ష్యం. గురుదేవులు ఇలా ప్రకటించారు-“ఉన్నత సంస్కారాలతో నిండిన ఆత్మలను మేము కుటుంబంగా సంఘటితం చేశాము. వారికోసం ప్రత్యేకంగా వెదికాము. వారిని సమీకరించాము. కనుక- నవనిర్మాణ రంగంలో ముందు వరుసను నిర్మించాలనే మా ఆశ అకారణం కాదు.” ఈ మాటల వెనుక ఒక ద్రష్ట, ఒక యుగ పురుషుని చేతన ఉన్నది. గురుదేవుల అనుశాసనం ఛాయలో, వందనీయ స్నేహసలిల మాతాజీ ప్రేమ ఛత్రం

నీడలో- అఖండజ్యోతి కుటుంబం పెరిగి గాయత్రీ పరివార్‌గా రూపొందింది. 1948లో మథురలో జరిగిన 1008 కుండముల వాజపేయ మహాయజ్ఞం సంఘటనా దక్షతకు ప్రతీక. అందులోనుండి వారి హిమాలయ యాత్ర (1959 నుండి 1961 వరకు) తర్వాత 'యుగ నిర్మాణ యోజన' రూపొందింది. ఏకత, సమత, శుచిత, మమతలు ఆధారాలుగా ప్రపంచమంతా ఒకే కుటుంబంగా ఏర్పడాలన్నది ఆయన సంకల్పం. కుటుంబాలు విచ్ఛిన్నం అవుతూన్న ఈ సమయంలో విద్యావంతులైన యువతీ యువకులు 'గాయత్రీ పరివార్' అనే విరాట్ కుటుంబంగా రూపొందడం ఆయన చేసిన అద్భుతం. ఆత్మీయత, సాధనలు ఆధారాలుగా ఆయన ఈ సంస్థను నిర్మాణం చేశారు. జీవన-సాధన సాగితే, సమూహ-సాధన సాగుతుంది. అహంకారం కరిగిపోతుంది. సంస్థలో కలతలు రావు. పదవుల కోసం పోటీ ఉండదు. నేడు దేశ విదేశాలలో నడుస్తూన్న ఈ సంస్థకు ఆధారాలు గురుదేవుల తపస్సు, ఆయన మమత, జీవన-సాధనతో కూడిన ఆయన మార్గదర్శనం.

## వైజ్ఞానిక అధ్యాత్మవాద ద్రష్ట

అధ్యాత్మ, విజ్ఞానం పరస్పరం పూరకములనే చింతనను అందించి, ఆచార్యశ్రీ దర్శన శాస్త్రానికి ఒక కొత్త దిశను ప్రదానం చేశారు. పదార్థవాదం, ప్రత్యక్షవాదం, వినియోగవాదాలకు విజ్ఞానం జన్మ ఇచ్చింది. కాగా-జ్ఞాన విజ్ఞానాలు జీవితంలో కలిసి ఫలిస్తే జీవితం పరిమళిస్తుంది. ఇందుకోసమై అధ్యాత్మను సంస్కరించాలి. విజ్ఞానంపై నైతికత అనే అంకుశాన్ని ప్రయోగించాలి. అప్పుడు రెండింటినీ సమన్వయపరచాలి. దాని ఫలితమే రేపటి మతం అవుతుంది-ఇదీ ఆయన ప్రబోధం. దార్శనిక- మనోవైజ్ఞానిక స్థాయిలో, విజ్ఞానం స్థాయిలో- ప్రతి స్థాయిలో ఈ సమన్వయాన్ని స్థాపించడానికే ఆయన బ్రహ్మవర్చస్ శోధ సంస్థాన్‌ను స్థాపించారు. ఆ సంస్థ రజత జయంతి సందర్భంగా ఈ ప్రత్యేక సంచిక వెలువడుతోంది. వైజ్ఞానిక అధ్యాత్మవాదం నేడు వేలాది స్థలాలలో మారుమ్రోగుతోంది. 'వర్తమానంలో మనిషికి మార్గదర్శకంగా, భవిష్యత్తులో మనిషికి వారసత్వంగా అందించబడిన సిద్ధాంతం' అది. నేడు ఎన్నో ప్రయోగశాలలు ఈ సిద్ధాంతంపై పరిశోధనలు జరుపుతున్నాయి. అయితే అన్నిటికన్నా ముఖ్యమైనది వికసితమూ, ప్రజ్ఞావంతమూ అయిన మస్తిష్కం. దానిని తయారుచేయాలని ఆయన సంకల్పం చేశారు. ఆ వాణియే నేడు ప్రపంచమంతటా ప్రతిధ్వనిస్తోంది.

## విద్యా విప్లవాన్ని సాధించిన సద్గురువు

నేటి విద్య నిరుద్యోగుల వ్యవస్థను నిర్మాణం చేస్తోందని గురుదేవులు విమర్శించారు. విలువలు లేని విద్య బ్రహ్మరాక్షసులను తయారుచేస్తోంది. విద్య నేడు ఒక వ్యాపారం అయింది. డబ్బున్నవాడికే చదువు అందుతోంది. డొనేషన్‌లపై ఆధారపడిన విద్యా విధానం ఎలాంటి డాక్టర్లనూ, ఇంజనీర్లనూ, అధికారులనూ తయారుచేస్తున్నదో మనం చూస్తున్నాం. 'శిక్షణతో పాటు విద్యకూడా'- అనే విషయంపై గురుదేవులు గ్రంథాలు వ్రాశారు. దేవ సంస్కృతి విశ్వవిద్యాలయం ఆ సిద్ధాంతానికి కార్యరూపం. జీవించే కళను నేర్చుకుని, ఇతరులకు నేర్పే విద్యార్థినీ విద్యార్థులు ఇందులో తయారవుతున్నారు. సుమారు 120మందితో కూడిన వీరి తొలి జట్టు ఈ సంవత్సరం కార్యరంగంలోకి దిగుతోంది.

వచ్చే సంవత్సరం దేశంలోని ఎంపిక చేసిన 500 శక్తిపీఠాలూ, ప్రజ్ఞా సంస్థాన్‌లూ ఈ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా దూర విద్యా కేంద్రాలుగా రూపొందనున్నాయి. విద్యా విధానంలో విప్లవాత్మకమైన మార్పునకు ఈ పరిణామం ఒక సంకేతం. అన్ని స్థలాలలో భారతీయ విద్యలను బోధిస్తారు. గురుకులాలు, ఆరణ్యకాల వ్యవస్థ తిరిగి నెలకొంటుంది. అందరూ స్వావలంబులు అవుతారు. జాతీయవాదులైన పౌరులు అవుతారు.

## మానసిక వైద్య నిపుణులు

ఆచార్యశ్రీ మనోవిజ్ఞానాన్ని మథించిన వైద్య నిపుణులు. యోగిగా ఆయన మానసిక వైద్యంలో సఫలత పొందారు. మానవ స్వభావంలోని సూక్ష్మతలను, విలక్షణతలను పూర్తిగా అవగాహన చేసుకున్న వ్యక్తి ఆయన. సంవేదనశీలి ఆయన. ఎందరెందరో వ్యక్తుల మనస్సులను సరిచేసిన నిపుణుడు ఆయన. ఆయన తన ఆత్మకథలో ఇలా వెల్లడించారు-"ఎందరో మావద్దకు ఏడుస్తూ వచ్చారు. ఉద్రిక్తతతో వచ్చారు. విక్షిప్తులై వచ్చారు. నవ్వుతూ తిరిగివెళ్ళారు.''

గురుదేవుల వ్యక్తిత్వంలోని ఈ లక్షణం అంతగా వెలుగులోకి రాలేదు. అయితే- ఒక అవతార పురుషుడు చేసే అద్భుతాలను ఆయన ఈ రంగంలో చేశారు. ఆయన మానసిక రోగులకు సలహాలు ఇచ్చారు. ఉత్తరాలు వ్రాశారు. కూర్చొని వారి బాధలు విన్నారు. ఆయా రోగాలను నయం చేశారు. ఆయన ఇలా వ్రాశారు- "నేటి యుగం మనస్తాప యుగం. నేటి భౌతికవాద యుగంలో ప్రజల మానసిక సమస్యలు పెరిగిపోయాయి. మానసికమైన ఒత్తిడి పెరిగింది. ఆ ఒత్తిడివల్ల అనేక రోగాలు వస్తున్నాయి. మనో స్నాయువులలో వికృతులు, మానసిక వికృతులు, వ్యక్తిత్వ వికృతులు అనే మూడు రకాల మానసిక రోగాలు కానవస్తున్నాయి." గురుదేవులు వ్యక్తిగత సంభాషణ ద్వారా, గాయత్రీ మంత్ర ఉపాసనద్వారా, బీజమంత్రాల ద్వారా ఉపాసనాత్మక సాధనద్వారా, ధ్యాన పద్ధతుల వైజ్ఞానిక విశ్లేషణద్వారా ఈ మూడు రకాల రోగాలనూ నయం చేశారు.

భావనలను అణచివేయడం ద్వారా మానసిక రోగాలు వస్తాయని పూజ్యవరులు చెప్పేవారు. కుసంస్కారాల రూపంలో ఈ రోగాల మూలాలు లోతుగా నాటుకుని ఉంటాయి. భావనల విక్షిప్తతతను తొలగిస్తే, వ్యక్తిలో మంచి సంస్కారాలనును ముద్రిస్తే- ఈ రోగాలను నయం చేయవచ్చు. పూజ్యవరుల సమ్మోహక వ్యక్తిత్వం ముందు ఈ చికిత్సా పద్ధతులన్నీ ఏకమయ్యేవి. రోగాలు నయమయ్యేవి. నేడు సైతం ఆయన సూక్ష్మ, కారణ రూపాలలో గాయత్రీ తీర్థ- దేవ సంస్కృతి విశ్వవిద్యాలయ ప్రాంతంలో క్రియాశీలంగా ఉన్నారు. నేడు సైతం ఎందరెందరో వ్యక్తులు ఆయన తపస్థలం శాంతికుంజ్ వస్తున్నారు. అఖండ దీపాన్ని దర్శనం చేసుకుంటున్నారు. సజల శ్రద్ధ, ప్రఖర ప్రజ్ఞల సన్నిధిలో కూర్చొంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమై నవ్వుతూ తిరిగి వెళుతున్నారు. రోగం బాగా వ్రేళ్లు పాతుకుని ఉండే సందర్భాలలో వారికి చికిత్స జరుగుతోంది. మిగతా పని అంతా తీర్థ- చేతన స్వయంగా చేసుకుపోతుంది.

## సాధనా విధానాల ఉద్ధారకులు

ఆచార్యశ్రీ ఒక ఋషిగా సాధనా విధానాలకు యుగానుగుణంగా నూతన రూపం ఇచ్చారు. సూర్య ధ్యానం, గాయత్రీ జపం, ప్రాణాయామంవంటి వాటిని కాలానుగుణంగా మలచి సామాన్యులకు అందించారు. గ్రంథిభేదనం, పంచకోశ సాధన, షట్చక్ర జాగరణ మొదలైనవన్నీ ఆ మార్గ దర్శనంలో వికాసం పొందాయి, పొందుతున్నాయి. ప్రాణ ప్రత్యావర్తన సాధనకు మరో రూపంగా అతః ఊర్జా జాగరణ సాధన అందరి ముందుకూ వచ్చింది. గత మూడు సంవత్సరాలలో ఎందరో దాని ప్రయోజనం పొందారు. సూక్ష్మ జగత్తులోని ఋషి సత్తాల మార్గదర్శనంలో ఉన్నత స్థాయి సాధనలు భవిష్యత్తులో ఆత్మబలసంపన్నులైన సాధకులకు అందుతాయని పూజ్యవరులు సూచించారు.

వేదాంత సాధన అయినా, యోగ సాధన అయినా, తాంత్రిక సాధన అయినా- అన్ని సాధనల లక్ష్యం పరమాత్మ సత్తా యొక్క భావాతీత రూపాన్ని గుర్తించి దానిని తనలోపల ప్రతిష్ఠించుకోవడమే. వ్యావహారిక జీవనంలో సాధకుని వ్యక్తిత్వంలో పూర్తి పరివర్తన రావడం, అంగోపాంగాలన్నీ పూర్తిగా వికాసం పొందడం- ఇవే లక్ష్యాలుగా ఉంటూ వచ్చాయి. గురు గోరఖ్‌నాథ్, ఆదిశంకరులు, సంత్ కబీరుల తర్వాత మన దేశంలో భక్తియోగం వచ్చింది. సమర్థ రామదాసు, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, శ్రీ అరవిందులు, రమణ మహర్షి అవతరించారు. ఈ ప్రక్రియ అంతటికీ శిఖరాగ్రంగా గురుదేవుల సాధనా విజ్ఞానం "మై క్యా హూఁ" (నేను ఎవరిని)తో ప్రారంభమై (1940), "గాయత్రీ మహావిజ్ఞాన్" (1954-55)తో వికాసం పొందింది. ఆయన స్వయంగా 24 లక్షల వంతున 24 అనుష్ఠానాలు గాయత్రీ సాధనగా జరిపారు. పలుమారులు హిమాలయాలకు వెళ్లి ఉన్నత స్థాయి సాధనలు జరిపారు. సూక్ష్మీకరణ ద్వారా ఆయన సావిత్రి - సాధన సూత్రాలను అందరికీ అందించారు. సాధనయే సంఘటనకు మూలాధారం. ఇకముందు విజ్ఞాన సమ్మతములైన సాధనా సూత్రాలూ, ధ్యాన విధానాలూ ఆయన ప్రేరణతో ఆవిష్కరించబడడం, తద్వారా బ్రహ్మవర్చస్ సమ్మతమైన మహామానవుల నిర్మాణం జరగడం నిశ్చయం.

## స్వరాజ్యసమర సేనాని

గురుదేవులు విప్లవవీరుల స్థాయికి చెందిన స్వరాజ్య సమర సేనాని. కౌమార దశలో ఆయన ఇంటినుండి పారిపోయి కాంగ్రెసు స్వచ్ఛందసేవకుల శిబిరంలో చేరారు. నాటి ప్రభుత్వానికి విరుద్ధంగా కరపత్రాలు రచించారు. పంచారు.

ఆగ్రా జిల్లాలోని జారభీ గ్రామంలో జరిగిన జెండా ఊరేగింపులో ఆయన చూపిన సాహసం ఉన్మత్తత స్థాయికి చేరింది. నాటినుండి ఆయన "శ్రీరామ్ మత్త"గా పేరు పొందారు. 1930-31లో భగత్‌సింగ్, సుఖదేవ్, ఖుదీరామ్‌లను ప్రభుత్వం ఉరి తీయడంతో దేశంలో అలజడి చెలరేగింది. శ్రీరామ్ మత్త తన యువక మిత్రులతో విప్లవవాద చర్యలు జరిపారు. 3 నుండి 6 మాసాల జైలు శిక్షను ఆయన ఆరు మారులు అనుభవించారు.

1931-36 సంవత్సరాలలో ఆయన మహాత్మా గాంధీని పలుమారులు కలుసుకున్నారు. 22 సంవత్సరాల శ్రీరామ్ మత్త జిల్లా మొత్తంలో జరిగిన దమన కాండపై కొద్ది వ్యవధిలో నివేదిక తయారుచేసి, ఆనాటి ఉత్తర ప్రదేశ్ ప్రముఖులు శ్రీగోవింద వల్లభ పంత్ ద్వారా గాంధీజీకి దానిని సమర్పించి, ఆయన ప్రశంసలు అందుకున్నారు. అదే ఉత్సాహశక్తితో సాంస్కృతిక-ఆధ్యాత్మిక స్వాతంత్ర్యంకోసం ఉద్యమించవలసిందనే సందేశాన్నికూడ గాంధీజీ నుండి అందుకున్నారు.

ఆ తర్వాత ఆయన ఆ పనిలో నిమగ్నులు అయినారు. స్వరాజ్య ప్రాప్తి తర్వాత స్వరాజ్య సమర సేనానులు ఎందరో పదవుల కోసం ప్రాకులాడారు. కానీ, ఆచార్యశ్రీ మత వ్యవస్థద్వారా జనశిక్షణ అనే తన పనిలోనే నిమగ్నం అయినారు. ఆ తర్వాత 1982-83లో నాటి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం స్వరాజ్య సమర యోధులకు ఇచ్చే పెన్షన్, తామ్రపత్రం, ఇతర సౌకర్యాల వివరాలు ఆయనకు పంపింది. ఆయన ఆ పెన్షన్‌ను హరిజన్ ఫండ్ పేరున జమ చేశారు. అలా కుదరని పక్షంలో ప్రధానమంత్రి సహాయ నిధికి జమ చేయాలని వ్రాసి పంపారు. ఇతర సౌకర్యాలను తిరస్కరించారు.

## సర్వతోముఖ చికిత్సకు శ్రీకారం

వనమూలికా విజ్ఞానానికి తిరిగి జీవంపోయడానికై ఆచార్యశ్రీ దానికి ప్రామాణికత కల్పించి, దానిని అందరికీ అందుబాటులోనికి తెచ్చారు. ఆయన ఆయుర్వేద శాస్త్రంలో ప్రకాండ పండితులు. ప్రత్యామ్నాయ, పూరక వైద్య విధానాలన్నింటినీ మనిషికి అందుబాటులోనికి తేవడానికి ఆయన కృషి చేశారు. వనమూలికలను శుద్ధిచేసి, చూర్ణంగా తయారుచేసి అందించడం పట్ల ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారు. వనమూలికల వైద్య ప్రభావం వాటిని వెలికి తీసిన 6 నెలలు-సంవత్సరం వరకే ఉంటుందని ఆయన నిరూపించారు.

ఆచార్యశ్రీ శాంతికుంజ్‌లో వనమూలికల ఫార్మసీని స్థాపించారు. దానిలో 200 మూలికలతో ఔషధాలు తయారైనాయి. వాటి 'రసాయన ప్రధాన' గుణాలు ప్రసారం అయినాయి. కాఫీపొడి, టీపొడులకు ప్రత్యామ్నాయంగా 'ప్రజ్ఞాపేయ' అనే పొడి తయారయింది. యజ్ఞం ద్వారా చికిత్స (యజ్ఞోపతీ) అనే అతిశ్రేష్ఠమైన వైద్య విధానం రూపొందింది. ఎక్యుప్రెషర్, తైల మర్దన చికిత్స, తులసిద్వారా వైద్యం, తొట్టి వైద్యం, మసాలా వాటిక, ప్రకృతి వైద్యం, యోగం, హోమియోపతి, ప్రాణిక్ హీలింగ్ మున్నగు విధానాల సమన్వయాత్మకమైన అమలు ఆచార్యశ్రీ ప్రేరణతో నేడు పెక్కు స్థలాలలో జరుగుతోంది. ఆయన ప్రేరణతో తీసుకున్న '2010 నాటికి అందరికీ ఆరోగ్యం' అనే సంకల్పాన్ని ఆయన వారసులు నేడు అమలు చేస్తున్నారు.

## సంఘ సంస్కర్త

నైతిక, బౌద్ధిక, సామాజిక విప్లవానికి శ్రీకారం చుట్టిన ఆచార్యశ్రీ ఉపాసన-సాధనకు ఆరాధన- సమాజసేవను జోడించారు. తమ శతసూత్ర యుగ నిర్మాణ యోజనద్వారా దురాచారాల, గ్రుడ్డినమ్మకాల నిర్మూలనకై ప్రజాసేవకుల వేదికను నిర్మాణం చేశారు. ఆయన స్థాపించిన అఖిల విశ్వ గాయత్రీ పరివార్ సంస్థ కులతత్వ విషానికి విరుగుడుగా పనిచేస్తోంది. సమాజమంతటిలో సమతా మంత్రాన్ని పూరిస్తోంది. వరకట్న దురాచారాన్ని ప్రతిఘటిస్తోంది. ఆదర్శ వివాహాల సంప్రదాయాన్ని ప్రారంభించింది. జర్జరమైన ఈ సమాజానికి ధార్మిక వ్యవస్థద్వారా కాయకల్ప చికిత్స చేయడం ఎలా సాధ్యమవుతుందో గాయత్రీ పరివార్ గత 78 సంవత్సరాలలో చేసిన పురుషార్థపూరిత యాత్ర స్పష్టం చేస్తోంది. ఆచార్యశ్రీ ఈ కృషిని స్వయంగా ప్రారంభించారు. ఆయన తమ కౌమార దశలోనే వితంతు వివాహాలను ప్రతిపాదించారు, జరిపించారు. బాలికలను వృద్ధులకు వివాహం చేసే దురాచారాన్ని ప్రతిఘటించారు. తక్కువ కులాలని పిలువబడే కులాలవారి ఇళ్ళకు వెళ్ళి వారిలో ధర్మ జాగరణ కలిగించారు. ఆ ప్రారంభమే ఆచార్యశ్రీని యుగపురుషునిగా చేసింది.

K K K

## జ్ఞాన విజ్ఞానాలకు మూలాధారాలు

# మాత గాయత్రి, పిత యజ్ఞం

నిద్రాణమైన భారత భూమి అంతరాత్మను మేలుకొలపడానికై జ్ఞాన విజ్ఞానాల ప్రతిష్ఠాపన మొట్టమొదటి అవసరం.

జ్ఞానం అంటే అర్థం- విద్య, బుద్ధిసూక్ష్మత, వివేకం, దూరదృష్టి, సద్భావన, ఉదారత, న్యాయ బుద్ధి. విజ్ఞానం అంటే అర్థం- బలం, యోగ్యత, సాధన, శక్తి, సంపన్నత, త్వరగా సఫలత సాధించే సామర్థ్యం.

### భావనద్వారా దైవం, సాధనద్వారా శక్తి

ప్రాచీన కాలంలో భారత భూమి జ్ఞాన విజ్ఞానాలు రెండింటితో తులతూగింది. రాజకుమారులు కూడ ఋషుల ఆశ్రమాలకు వెళ్ళి విజ్ఞానాన్ని పొందేవారు. విజ్ఞానానికి సంబంధించిన వివిధ కళలలో నిష్ణాతులు అయ్యేవారు. దివ్య ఆయుధాలు, అస్త్రాలు, దివ్య వాహనాలు, దివ్య సామర్థ్యాల అద్భుత వర్ణనలతో ప్రాచీన ఇతిహాస-పురాణాలు నిండి ఉన్నాయి. ఋషులు ఆత్మ చింతనలో, పరమార్థ సాధనలో నిమగ్నులై ఉండేవారు. అయినా, అష్ట సిద్ధులు, నవనిధుల వంటి అద్భుత శక్తులు వారి ఆధీనంలో ఉండేవి.

ప్రాచీన కాలంలో భారత్ బుద్ధీ, బలం రెండూ కలిగి ఉండేది. బుద్ధి కోసం జ్ఞానాన్నీ, బలం కోసం విజ్ఞానాన్నీ ఉపాసించడంలో భారత్ సదా నిమగ్నమై ఉండేది. యోగులు భక్తి భావనద్వారా భగవానునిలో లీనమై ఉండేవారు. కష్ట సాధ్యములైన సాధనలద్వారా, తపశ్చర్యలద్వారా పలువిధములైన శక్తులను సంపాదించేవారు. భావన ద్వారా భగవానుడు, సాధన ద్వారా శక్తీ లభించడం అక్షర సత్యం.

### నేటి విజ్ఞానం తెచ్చే అనర్థం

నేటి జ్ఞానం ప్రత్యక్ష దృశ్యాలు అనుభవాలపై, విజ్ఞానం యంత్రాలపై ఆధారపడి ఉన్నది. భౌతిక సమాచారాన్నీ, శక్తులనూ పొందడం కోసం నేటి శాస్త్రవేత్తలు భౌతిక ఉపకరణాలనే వినియోగిస్తున్నారు. ఈ విధానం ఎక్కువ ఖర్చుతో కూడినది. ఎంతో శ్రమించి సాధించేది. కొద్ది ఫలితాలను మాత్రమే ఇచ్చేది. తాత్కాలికమైనది. స్థిరత్వం లేనిది. విద్వాంసులు, ప్రొఫెసర్లు, పరిశోధనా నిపుణులు ఇచ్చే జ్ఞానం భౌతిక సమాచారాన్ని బాగా పెంచుతుంది. కానీ, దానివల్ల ఆత్మిక ఔన్నత్యం, ఉదార దృష్టి, ప్రజాసేవ కోసం త్యాగంచేసే భావన నిర్మాణం కావు. నేడు 'జ్ఞానం' అని చెప్పబడుతూన్నది మనిషిని మరింత స్వార్థపరునిగా, ధూర్తునిగా, ఖర్చుదారుగా, ఆడంబరునిగా చేస్తోంది.

మరోప్రక్క- వైజ్ఞానిక ప్రగతివల్ల కొంత లాభం కలుగుతూన్నప్పటికీ, మరింత నష్టం కలుగుతోంది. రసాయనిక ఎరువులు వాడి పంట దిగుబడి పెంచుతున్నారు. అయితే ఇలా పండే ఆహారంలో హానికరమైన వస్తువులు ఉంటున్నాయి. ఇవి మనిషి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కర్మాగారాలలో వస్తువులు భారీయెత్తున ఉత్పత్తి అవుతున్నాయి. అయితే, అవి వదిలే పొగవల్ల, అవి చేసే రొదవల్ల వాటిలో పనిచేసేవారికీ, పరిసర ప్రజలకూ తీవ్ర నష్టం కలుగుతోంది.

అంతే కాదు. బొగ్గు, డీసెల్, పెట్రోలు మున్నగు భూగర్భంలోని ఇంధన వనరులు ఒక శతాబ్దంలోపల నశించిపోతాయని శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. అప్పుడు నేటి యంత్రాలు పనికిరాకుండా పోతాయి. విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే వనరులు కూడ రోజురోజుకూ తరిగిపోతున్నాయి. అణుశక్తిద్వారా ఇంధనాన్ని మరింతగా తయారుచేస్తే వాతావరణం మరింతగా కలుషితం అవుతుంది. అణుధార్మిక తరంగాలు పెరగడంవల్ల ప్రాణికోటి ఆరోగ్యం నశించిపోతుంది.

Suppliers & stockists of :

ఈ విధంగా నేటి విజ్ఞానం వచ్చే శతాబ్దంలో ఆత్మహత్య చేసుకోవచ్చు. మానవ జాతి మొత్తాన్ని తనతోపాటు ముంచివేయవచ్చు.

### ఆధ్యాత్మికత ఆధారంగా జ్ఞాన విజ్ఞానాలు

ప్రాచీన కాలంలో జ్ఞాన విజ్ఞానాలకు ఆధారం నేటికన్న విభిన్నమైనది. నేడు ప్రతి వస్తువునూ జడ జగత్తునుండి, భౌతిక పరమాణువులనుండి అన్వేషిస్తున్నారు. ఉత్పత్తి చేస్తున్నారు. ప్రాచీన కాలంలో ఆ ఆధారం ఆధ్యాత్మికమైనది.

కంటికి కనబడే పదార్థం స్థూలమైనది. ఆ పదార్థమే ఎన్నో రెట్లుగా అదృశ్య రూపంలో, సూక్ష్మ రూపంలో ఈ అఖిల ఆకాశంలో తిరుగుతూ ఉంటుంది. భూమిమీద 100 టన్నుల నీరు నిండి ఉన్నదని అనుకుంటే- ఆకాశంలో కోట్లాది టన్నుల నీరు అదృశ్యంగా తిరుగుతూ ఉన్నదని అనుకోవాలి.

## ఆకాశంనుండి ఆకర్షించే శక్తి

మన ఆలోచన, మన సంకల్పం కూడ ఒక పదార్థమే. ఈ పదార్థంతో ఒక విధమైన అయస్కాంత శక్తిని ఉత్పత్తి చేయవచ్చు. దాని సహాయంతో అదృశ్య జగత్తులో తిరుగుతూ ఉండే ఎన్నో విశేష పదార్థాల పరమాణువులను ఆకర్షించి మనవైపునకు తీసుకొని రాగలుగుతాము.

మన మహర్షులు ఈ వైజ్ఞానిక సత్యాన్ని గుర్తించారు. సృష్టిలోని పదార్థాలవంటి అణువులు మన శరీర క్షేత్రంలోనూ, మనఃక్షేత్రంలోనూ ఉన్నాయి, వాటినుండి ఉపయోగకరమైన అణువులను వికసింపజేసి ఆ జాతికే చెందిన అసంఖ్యాకమైన అణువులను జగత్తునుండి ఆకర్షించి, లాగికొనివచ్చి కావలసిన వస్తువులను పొందవచ్చు- అని వారు కనుగొన్నారు.

ఈ సత్యం ఆధారంగా వారు విజ్ఞానంలో పరిశోధనలు జరిపారు. అన్వేషణలు జరిపారు. తమ శరీరంలో, మనస్సులో దాగి ఉన్న వివిధ శక్తులను ప్రత్యేక సాధనల ద్వారా మేలుకొలిపారు. ఫలితంగా వారి ఆకర్షణ శక్తి, గ్రహణ శక్తి అద్భుతంగా పెరిగింది. కొంగ పొడవైన తన ముక్కును నీటిలో ముంచి చేపలను పట్టుకుంటుంది. ఆ విధంగా- వారు ఆకాశ క్షేత్రంనుండి పలు విధములైన వస్తువులనూ, సామర్థ్యములనూ, శక్తులనూ ఆకర్షించేవారు, లాగికొనేవారు.

## గాయత్రిలో జ్ఞానం, యజ్ఞంలో విజ్ఞానం

జ్ఞాన, విజ్ఞానములపై మన ప్రాచీన పరిశోధన గాయత్రి, యజ్ఞములు ఆధారంగా జరిగేది. ఎందుకంటే- ఈ రెండూ అధ్యాత్మ విద్యకు తల్లి దండ్రులు.

గాయత్రి జ్ఞానరూపిణి. యజ్ఞం విజ్ఞానానికి ప్రతీక.

## గాయత్రీ మంత్రంలో అలౌకిక శక్తి

గాయత్రీ మంత్రంలోని 24 అక్షరాలలో మానవ జాతికి సరైన మార్గదర్శనం చేసే శిక్షణలు నిండి ఉన్నాయి. అంతే కాదు. రహస్య విద్యలోని రహస్య ఆధారాలపై ఆ అక్షరాల కూర్పు జరిగింది. ఈ 24 అక్షరాలనూ శాస్త్రోక్తమైన ఉపాసనా విజ్ఞానం ప్రకారం జపిస్తే- శరీరంలోనూ, మనస్సులోనూ నిండి ఉన్న అలౌకిక శక్తులు తమ తమ రీతులలో, తమ తమ సమయాలలో తమకు తాముగా వెలికివస్తూ ఉంటాయి. ఆధ్యాత్మిక గుణములు వేగంగా అభివృద్ధి చెందుతాయి. బుద్ధి తీవ్రం అవుతుంది. దూరదృష్టి వికాసం పొందుతుంది. ఆ దూరదృష్టితో జీవితంలోని చిక్కు సమస్యలను పరిష్కరించగలుగుతాము.

## యజ్ఞంద్వారా రేడియో ధార్మిక శక్తి తరంగాలు

యజ్ఞ విజ్ఞానం అత్యంత మహత్తరమైనది. వేద మంత్రాల శబ్ద శక్తిని విశిష్టమైన కుండములలో సమిధలు, హవ్యాలు, వనమూలికలతో ఉత్పన్నమైన విశేషమైన, సమర్థవంతమైన అగ్నితో కలపడంవల్ల రేడియో ధార్మిక శక్తి తరంగాలు ఆవిర్భవిస్తాయి. ఈ శక్తి తరంగాలను రాడారు యంత్రంవలె ప్రపంచంలోని ఏ భాగానికయినా పంపగలుగుతాము. ఏదైనా ప్రత్యేక ప్రయోజనం కోసం ప్రకృతిలోని గుహ్య గహ్వారం (రహస్య గుహ)లో ప్రవేశింపజేయగలుగుతాము. వర్షం, ధాన్యం, పాలు, ఓజస్సు, ఆరోగ్యం, ప్రాణం, జీవనం మున్నగువాటిని పృథివిపైకి రప్పించడానికి ఈ శక్తి తరంగాలను వినియోగించ గలుగుతాము. భావనలనూ, సిద్ధాంతాలనూ, పరిస్థితులనూ మార్చడానికై యజ్ఞంనుండి ఉత్పత్తి అయ్యే శక్తులను వినియోగించగలుగుతాము.

హిందూ ధర్మంలో పర్వం, ఉత్సవ, పూజ, కర్మకాండ, వ్రతం, సంస్కారం, పండుగ, ఉపాసన, సాధనలలో ప్రతిఒక్కటీ యజ్ఞంతో పాటుగానే జరుగుతుంది. ప్రసూతి గృహంలో అఖండ అగ్ని స్థాపనతో హిందూ శిశువు జననం జరుగుతుంది. వ్యక్తి

జీవన లీల సమాప్తం అయినప్పుడు అంత్యేష్టి సంస్కారంతోపాటు అతడి శరీరం యజ్ఞ భగవానునికి అర్పించబడుతుంది.

మహర్షులు యజ్ఞానికి ఇంతటి ప్రాధాన్యం ఇవ్వడానికి బలమైన కారణం ఉన్నది. యజ్ఞం అనేక భౌతిక శక్తులను ప్రసాదిస్తుంది. అంతే కాదు. ఆత్మకు కళ్యాణం చేకూర్చుతుంది. శరీరాన్నీ, మనస్సునూ నిర్మలం, నిర్వికారం చేస్తుంది, తద్వారా శాంతిదాయకమైన పరిస్థితులను నిర్మాణం చేస్తుంది.

## సాంస్కృతిక పునరుద్ధరణకు సాధనం

సాంస్కృతిక పునరుద్ధరణకై మనకు జ్ఞాన విజ్ఞానాలు అవసరం అవుతాయి.

భారతీయ సంస్కృతికి బీజ మంత్రం గాయత్రి. దాని శిక్షణలూ, శక్తులూ ఆధారంగా మన వ్యవస్థ అంతా నిర్మాణం అయింది.

అగ్నివలె తేజస్విగా ఉండడం, యజ్ఞంవలె పరమార్థ ప్రయోజనాలకోసం జీవించడం - ఇదే హిందూ జీవన ఆదర్శం.

## గాయత్రి మాత, యజ్ఞం పిత

మన తల్లి దండ్రులు మనకు శరీరం, సంపద, శిక్షణ, సౌకర్యాలు, ఆశ్రయం, సహకారం, స్నేహం మున్నగు వాటిని సమకూర్చుతారు. గాయత్రీ మాతనూ, యజ్ఞ పితనూ ప్రతిష్ఠించి ఉపాసన చేస్తే - వాటి ద్వారా మనం మరింత ఉత్తమమైన, మరింత మహిమ కలిగిన వస్తువులను పొందవచ్చు.

ఈ నిత్య సత్యాన్ని గుర్తించి - అఖిల విశ్వ గాయత్రీ పరివార్ గాయత్రీ మంత్రాన్నీ, యజ్ఞాన్నీ మానవాళి అంతటికీ అందించే మహత్కార్యాన్ని చేపట్టి, దానిని విజయవంతంగా నిర్వహిస్తోంది.

H H H

యుగ ఋషి కలల పంట

# దేవసంస్కృతి విశ్వవిద్యాలయం

## ప్రస్తావన

గత కొన్ని శతాబ్దాలలో ప్రపంచంలో, భారత్‌లో సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో ఎన్నో మహత్తర పరివర్తనలు సంభవించాయి. భారత్‌కు రాజకీయంగా స్వరాజ్యం లభించినప్పటికీ, రామరాజ్య స్థాపన లక్ష్యం నెరవేరలేదు. కనుక, యుగఋషి పండిత శ్రీరామశర్మ ఆచార్య ప్రశాంతమైన ఒక సాంస్కృతిక, నైతిక, ఆధ్యాత్మిక, సామాజిక, ఆర్థిక మహోద్యమాన్ని ప్రారంభించారు. ఆయన ప్రసిద్ధి పొందిన స్వరాజ్య సమర సేనాని. వేదమూర్తి, తపోనిష్ఠ, యుగ ద్రష్ట, రాష్ట్ర సంత్ మున్నగు అనేక బిరుదులతో సమాజం ఆయనను సత్కరించింది. 1990 జూన్ నెలలో గాయత్రి జయంతి పర్వదినాన ఆయన ఇచ్ఛికంగా సమాధి పొందారు. 1991లో కేంద్ర ప్రభుత్వం ఆయన సంస్మరణార్థం ఒక రూపాయి స్మారక తపాలా బిళ్లను విడుదల చేసింది. ఆయన జీవన సహచరి మాతా భగవతీ దేవి శర్మ 1943లో వారి వివాహం జరిగిననాటినుండి ఆ మహోద్యమానికి తనను తాను అంకితం చేసుకున్నారు. ఆయన అనంతరం యుగ నిర్మాణ మహోద్యమాన్ని ఆమె విస్తరింపజేశారు. ఆమె మార్గ దర్శనంలో ఉద్యమం ఉన్నత శిఖరాలను అందుకున్నది.

యుగ ఋషి ప్రారంభించిన ప్రశాంత మహోద్యమం నేడు యుగ నిర్మాణ యోజనగా, భావ విప్లవంగా, ప్రజ్ఞా అభియానంగా స్థిరపడి ప్రసిద్ధి పొందింది. మానవాళిలో దైవత్వాన్నీ, భువిలో దివినీ సంస్థాపన చేయడం దాని లక్ష్యం. అందుకు అనుగుణంగా మనిషిలో సత్యం, న్యాయం, ప్రామాణికత, ఏకత్వం, సమానత్వం, అంకిత భావం మున్నగు దైవీగుణాలు పెంపొందడానికీ, ఉన్నత ఆదర్శాలు, మొక్కవోని సౌశీల్యం, పవిత్ర భావన, ఉదాత్త ఆచరణ మున్నగు దైవీ గుణాలు సామాజిక జీవనాన్ని సుసంపన్నం చేయడానికి ఆచార్యశ్రీ మానవ నిర్మాణ మహాయజ్ఞానికి శ్రీకారం చుట్టారు.

## సమాధి చేతనలో కన్న కల

యుగఋషి దాదాపు అయిదు దశాబ్దాల పూర్వం సమాధి చేతనలో దేవ సంస్కృతి విశ్వవిద్యాలయం గురించి కల కన్నారు. ఆయన దాన్ని గురించి ఇలా ప్రకటించారు-

"విశ్వవిద్యాలయం సదా నవజీవనాన్ని పూరిస్తుంది, కొత్త యుగాన్ని మలచుతుంది. మానవాళిలో మహా పరివర్తన, మనిషి వ్యక్తిత్వంలో దైవీ గుణాల నిర్మాణం- ఇవి విశ్వవిద్యాలయంలోనే జరిగాయి.

"ఆ విశ్వవిద్యాలయాలు లేత మనసులలో నిజమైన జ్ఞానాన్ని పూరించేవి. వారికి దైవీ గుణాలను ప్రసాదించేవి. అవి ఎందరెందరో మహనీయులను, ప్రతిభామూర్తులను, మహితాత్ములను, వదాన్యులను ప్రపంచ ప్రఖ్యాతి పొందిన విశ్వమానవులను నిర్మాణం చేశాయి. నలంద, తక్షశిల అలాంటి విశ్వవిద్యాలయాలు. అలాంటి విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలన్నది నా స్వప్నం. ఆ విశ్వవిద్యాలయంలో మనిషికి దివ్యత్వాన్ని ప్రసాదించే నైతిక జీవన విధానాలను బోధించాలి. వేద ఋషులూ, మునులూ, ద్రష్టలూ తమ దివ్య దృష్టితో, తమ తపశ్శక్తితో, తమ ఆధ్యాత్మిక దర్శనంతో సంస్థాపన చేసిన దేవ సంస్కృతిని ఆ విశ్వవిద్యాలయం పునరుద్ధరించాలి."

యుగఋషి కన్న కలను పండించాలని శాంతికుంజ్ ఒక చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. అఖిల విశ్వ గాయత్రీ పరివార్ ప్రముఖ్ ఆదరణీయ డాక్టర్ ప్రణవ్ పండ్యా, శ్రీవేదమాత గాయత్రీ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆదరణీయ శైలదీదీల సాహసోపేతమూ, స్పందనశీలమూ, గతిశీలమూ అయిన మార్గదర్శనంలో.

విశ్వవిద్యాలయం కోసమై సప్త ఋషుల తపోభూమి అయిన దివ్యస్థలాన్ని కొనుగోలు చేశారు. హిమాలయాలలోని శివాలిక్ కొండల అంచున, పవిత్ర గంగా మాత ఒడ్డున, ప్రకృతి మాత ఒడిలో, శాంతికుంజ్ హరిద్వార్ సమీపంలో ఉన్న అందాలు

చిందే 10 లక్షల చదరపు అడుగుల అద్భుత స్థలం అది. 23-5-1999న భూమి పూజ జరిగింది. స్వామి కళ్యాణ్ దేవ్‌జీ, స్వామి సత్యమిత్రానందజీ, స్వామి అవధేశానంద గిరి, ముని చిదానందజీ, పలువురు సాధు సంత్‌లు, రాజనీతివేత్తలు, విద్యావేత్తలు ఉత్సవానికి విచ్చేశారు.

## ఆశయాదర్శాలు

దేవ సంస్కృతి అధ్యయనం, ప్రసారం.

మతం, దర్శనం, సంస్కృతి మున్నగు దేవ సంస్కృతి జ్ఞాన ధారలపై ఆధారితమైన పాఠ్య ప్రణాళికల ప్రకారం శిక్షణ. ఆయా జ్ఞాన ధారలను ఆధునిక యుగానికి అన్వయించడంపై పరిశోధన.

జ్యోతిషం, ఆయుర్వేదం, మంత్ర విజ్ఞానం, యోగ విజ్ఞానం, మనో విజ్ఞానం మున్నగు దేవ సంస్కృతిపై ఆధారితమైన విజ్ఞాన ధారలలో శిక్షణ. ఆధునిక వైజ్ఞానిక నేపథ్యంలో ఆ ధారలలోని సమకాలీన అంశములపై పరిశోధన.

గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యజీ భావాలపై ఆధారితమైన నూతన సామాజిక వ్యవస్థ నిర్మాణం కోసమై పాఠ్యక్రమాల రూపకల్పన, వాటిపై శిక్షణ, పరిశోధన.

## విలక్షణత

దేవసంస్కృతి విశ్వవిద్యాలయం ప్రపంచంలోని ఇతర విశ్వవిద్యాలయాలకన్న మౌలికంగా విభిన్నమైనది. ఇతర విశ్వవిద్యాలయాల లక్ష్యాలూ, కార్యకలాపాలూ సాధారణంగా శిక్షణ పరిధిలో ఉంటాయి. దేవసంస్కృతి విశ్వవిద్యాలయం లక్ష్యాలూ, కార్యకలాపాలలో శిక్షణతోపాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక అంశాలు సమ్మిళితమై ఉన్నాయి. ఇక్కడ గరపబడే శిక్షణ కేవలం జీవనోపాధికి సాధనంగా మిగిలిపోదు. వ్యక్తిత్వాన్ని సంస్కరించే విద్యా సాధనగా పరిణతి చెందుతుంది. ఈ విద్యా సాధనద్వారా విద్యార్థినీ విద్యార్థులలోని ఆంతరిక దివ్యత్వాన్నీ, అంతర్గత శక్తులనూ వెలికితీస్తారు, వాటిని సృజనాత్మకంగా మలచుతారు.

## విశిష్ట లక్షణాలు

1. **యుగం విసురుతున్న సవాళ్ళను ఎదుర్కొనే నిబద్ధత -** పర్యావరణ సంక్షోభం, శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు, సభ్యతలమధ్య సమన్వయ లోపం, సాంస్కృతిక సంక్షోభం, వేర్పాటువాదం, ఉగ్రవాదం నేడు మానవాళిని పట్టి పీడిస్తున్నాయి. దేవసంస్కృతి విశ్వవిద్యాలయంలోని పాఠ్యప్రణాళిక, పరిశోధన యోజనలు ఈ సవాళ్ళను సూటిగా ఎదుర్కొనే సాహసం చేస్తున్నాయి. ఇక్కడి విద్యార్థినీ విద్యార్థులు, ఆచార్యులు కలసికట్టుగా పనిచేసి, తమ విద్యా సాధన ద్వారా, తమ సేవా భావనద్వారా యుగ సమస్యలకు సార్థకమైన పరిష్కారాలను కనుగొంటున్నారు. ఈ సమైక్య కృషి ఫలితాలు త్వరలోనే సమాజానికి అందుతాయి. ప్రజల ప్రశంసలు అందుకుంటాయి.

2. **ఋషి పరంపరకు నవజీవనం-**ఋషులు స్థాపించిన విశ్వవిద్యాలయాలు ప్రాచీన భారతంలో దేవసంస్కృతికి కేంద్రాలుగా విలసిల్లాయి. ఆ కేంద్రాలనుండే సాంస్కృతిక చైతన్యం విశ్వమంతటా విస్తరించింది. అగస్త్యుడు, కణ్వుడు, జాబాలి, పరశురాముడు, వాల్మీకి, భారద్వాజుడు, వశిష్ఠుడు, వామదేవుడు, విశ్వామిత్రుడు, వ్యాసుడు, శౌనకుడు, సాందీపని అలాంటి కేంద్రాలను స్థాపించిన మహర్షులలో ప్రసిద్ధులు. ఆ విశ్వవిద్యాలయాలలో ఆచార్యులూ, శిష్యులూ మన సంస్కృతికీ, జీవన మూల్యాలకూ సమర్పితమైన జీవితాలు గడిపేవారు. వారి విద్యా సాధన ద్వారా ఆవిర్భవించిన ప్రాణ శక్తి సంస్కృతికి జీవం పోసింది, దేవత్వాన్ని వికసింపజేసింది. ఆ మహర్షుల పరంపరకు నవజీవనాన్ని కల్పించే సత్ సాధనం దేవసంస్కృతి విశ్వవిద్యాలయం.

3. **సాధనాపూరిత జీవన విధానం-** సాధనాపూరితమైన జీవన విధానం ఇక్కడి విద్యార్థినీ విద్యార్థులకు అనివార్య కర్తవ్యం. సాధనాపూరితమైన జీవన విధానం నుండి ఉత్పన్నమైన ప్రాణశక్తి వారిని నిరంతర పురోగాములుగా తీర్చిదిద్దుతుంది. ఇందుకోసమే- విద్యార్థులకు ఉపయుక్తమైన సాధనాపూరిత జీవన విధానాన్ని ఇక్కడ ప్రత్యేకంగా రూపొందించారు. ఆ విధానాన్ని అనుసరించడంద్వారా వారు తమ జీవితాలలో అంతర్గతంగా ఉన్న దివ్యత్వాలకు రూపురేఖలు దిద్దగలుగుతారు.

4. **ఆధ్యాత్మిక, సాంస్కృతిక మహోద్యమం-** దేవసంస్కృతి విశ్వవిద్యాలయం ఒక ఆధ్యాత్మిక, సాంస్కృతిక మహోద్యమం. వ్యక్తి నిర్మాణం, కుటుంబ నిర్మాణం, సమాజ నిర్మాణం దీని లక్ష్యములు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక జీవన మూల్యాల శిక్షణ,

పరిశోధన, ప్రసారం ఈ లక్ష్యమును చేరుకునేందుకు సాధనాలు. విశాల విశ్వం ఈ మహోద్యమానికి కార్యరంగం.

## కోర్సులు

విశ్వవిద్యాలయంలో దిగువ కోర్సులు ఉన్నాయి-

1. భారతీయ సంస్కృతి - ఎమ్.ఏ
2. మానవీయ చేతన, యోగ విజ్ఞానం- ఎమ్.ఏ/ ఎమ్.ఎస్‌సి
3. మానవీయ చేతన, యోగ విజ్ఞానం- పి.జి. డిప్లొమా
4. యోగ విజ్ఞానం- సర్టిఫికెట్ కోర్సు
5. మత విజ్ఞానం- సర్టిఫికెట్ కోర్సు
6. సమగ్ర ఆరోగ్య యాజమాన్యం- సర్టిఫికెట్ కోర్సు
7. వైజ్ఞానిక మనోవిజ్ఞానం- ఎమ్.ఎ, ఎమ్.ఎస్‌సి
8. గ్రామీణ యాజమాన్యం- సర్టిఫికెట్ కోర్సు
9. బయోఇన్ఫర్మేటిక్స్-పి.జి. డిప్లొమా
10. బయో-మెడికల్ సిస్టమ్స్-పి.జి. డిప్లొమా
11. ప్రొఫిషియన్సీ ఇన్ ఇంగ్లీష్- పి.జి. డిప్లొమా

## భావి పథకాలు

1. శిక్షా విభాగం: అధ్యాపకుల కోసం విలువలపై ఆధారపడిన కోర్సులు.
2. స్వాస్థ్య విభాగం: ఆయుర్వేదంలో బోధన, పరిశోధన, విస్తరణ.
3. సాధన విభాగం: ఆధ్యాత్మిక విజ్ఞానంలో బోధన, పరిశోధన, వికాసం, ఆధ్యాత్మిక నాయకులకు శిక్షణ.
4. స్వావలంబన విభాగం: స్వయం ఉపాధి అవకాశాలను పెంచడానికై గ్రామీణ ప్రజలకోసం స్థానిక వనరులపై ఆధారపడిన కుటీర పరిశ్రమలలో శిక్షణ, పరిశోధన.

## ఆర్థిక వనరులు

దేవసంస్కృతి విశ్వవిద్యాలయం ప్రభుత్వంనుండి కాని, విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘంవంటి ఇతర సంస్థల నుండి కాని ఏవిధమైన ఆర్థిక సహాయమూ తీసుకోదు. శాంతికుంజ్, హరిద్వార్‌లోని శ్రీవేదమాత గాయత్రి ట్రస్టు ఆర్థిక సహాయంతో ఇది నడుస్తోంది.

విద్యార్థులనుండి ట్యూషన్ ఫీ తీసుకోరు. వసతి, విద్యుచ్ఛక్తి, గ్రంథాలయం, పరిశోధనాలయం, అధ్యయన పర్యటన, నివేదిక తయారీవంటివాటి కోసం విద్యార్థులు కనీస ఖర్చు భరిస్తారు.

శ్రీవేదమాత గాయత్రి ట్రస్ట్‌కు ఇచ్చే విరాళాలకు నూరుశాతం ఆదాయపు పన్ను మినహాయింపు ఉంది. గాయత్రీ పరివార్ పరిజనులు, దేవసంస్కృతిని అభిమానించే వ్యక్తులు తమ హృదయపూర్వక సమర్థన అందిస్తారనే సంపూర్ణ విశ్వాసంతో రూ. 200 కోట్ల దేవసంస్కృతి విశ్వవిద్యాలయ బృహత్ పథకం అమలు జరుగుతోంది.

విశ్వవిద్యాలయం కులాధిపతి (చాన్సలర్) డాక్టర్ ప్రణవ్ పండ్యా, వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్.పి. మిశ్ర.

H H H

### ఆధ్యాత్మికతను వైజ్ఞానికంగా ప్రతిపాదిస్తున్న

# బ్రహ్మవర్చస్ శోధ సంస్థాన్

హిమాలయాలలో తపస్సు చేస్తున్న ఋషి సత్తాల మహాసంకల్పానికి మూర్తి రూపం బ్రహ్మవర్చస్ శోధ సంస్థాన్. అధ్యాత్మ విద్యలో మహావైజ్ఞానికులు పరమపూజ్య గురుదేవులు ఈ మహా సంస్థ స్థాపనద్వారా అసాధ్యాన్ని సాధ్యంచేసి చూపారు. ఆయన మహాతపస్సునుండి ఆవిర్భవించిన పుష్పం ఇది. దీని స్థాపనలో ఇమిడి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలను పరమపూజ్య గురుదేవులు ఇలా ప్రకటించారు-

'కణాదుడు, అథర్వణుడువంటి ప్రాచీన మహావైజ్ఞానిక ఋషుల పరంపరలకు బీజారోపణ బ్రహ్మవర్చస్ శోధ సంస్థాన్. నేడు శాస్త్ర విజ్ఞానం భౌతిక జగత్తుకు పరిమితమై ఉంది. ఈ సంస్థద్వారా ఆ విజ్ఞానం చేతనా జగత్తులోని నిగూఢ విషయాలలోనికి ప్రవేశిస్తుంది.'

ఈ అంశాన్ని వారు అఖండజ్యోతి డిసెంబరు 1969 సంచికలో ఇలా వివరించారు-

'మా భావి తపశ్చర్యకు మరో లక్ష్యం ఉన్నది- ఆధ్యాత్మికతలోని విజ్ఞాన విభాగాన్ని చనిపోయిన, లోపించిన, విస్మరించబడిన పరిస్థితులనుండి వెలికితీయడం; దాని ప్రభావం, ఉపయోగం సామాన్య ప్రజలకు అందేటట్లు చేయడం. భౌతిక విజ్ఞానపు ప్రయోజనాలు సామాన్యునికి అందాయి. ఆ విజ్ఞానం తన మహిమను జనమానసంపై చూపుతోంది. నేడు శాస్త్ర విజ్ఞాన సమ్మతమైన విషయాలనే జనం నమ్ముతున్నారు. సమ్మతంకాని వాటిని అసత్యములని కొట్టివేస్తున్నారు. కనుక- ఆస్తిక, ధార్మిక, ఆధ్యాత్మిక సిద్ధాంతాలు వాస్తవాలని మనం శాస్త్ర విజ్ఞానం ఆధారంగా నిరూపించవలసివస్తోంది.'

ఈ విధంగా విజ్ఞానం, అధ్యాత్మల సమన్వయం ద్వారా జనమానసానికి మార్గదర్శనం చేయడానికే యుగఋషి పూజ్య గురుదేవులు శోధ సంస్థాన్ స్థాపించారు.

## శోధ సంస్థాన్ స్వరూపం

శాంతికుంజ్‌కు సుమారు 66 కిలోమీటర్ల దూరంలో గంగ ఒడ్డున ఉన్న ఈ సంస్థలో నాలుగు విభాగాలు ఉన్నాయి- (1) ఆదిమాత గాయత్రి యొక్క 24 శక్తి ధారల ఆలయం, (2) వైజ్ఞానిక అధ్యాత్మపై పరిశోధనాలయం, (3) రిఫరెన్స్ గ్రంథాల గ్రంథాలయం, (4) సమర్పిత శాస్త్రవేత్తల సముదాయం.

## 1. భగవతి గాయత్రి 24 శక్తి ధారల ఆలయం

గాయత్రీ మహామంత్రంలోని 24 అక్షరాలలో 24 విధముల మహాసాధనల విధాన-విజ్ఞానం ఇమిడి ఉంది. (1) ఆద్యశక్తి, (2) బ్రాహ్మి, (3) వైష్ణవి, (4) శాంభవి, (5) వేదమాత, (6) దేవమాత, (7) విశ్వమాత, (8) ఋతంభర, (9) మందాకిని, (10) అజప, (11) బుద్ధి, (12) సిద్ధి. ఈ 12 గాయత్రులూ వైదిక సాధనలకు మార్గదర్శనం చేస్తాయి. (1) సావిత్రి, (2) సరస్వతి, (3) లక్ష్మి, (4) దుర్గ, (5) కుండలిని, (6) ప్రాణాగ్ని (7) భవాని, (8) భువనేశ్వరి, (9) అన్నపూర్ణ, (10) మహామాయ, (11) పయస్విని, (12) త్రిపుర. ఈ పన్నెండూ గాయత్రి తాంత్రిక సాధనల అధిష్ఠాన దేవతలు.

యుగఋషి పరమపూజ్య గురుదేవులు తన సాధనా జీవనంలో ఈ 24 శక్తుల పరమ రహస్యాలను తెలుసుకున్నారు. శోధ సంస్థాన్‌లో ఈ 24 శక్తుల భవ్య ఆలయాలు ఉన్నాయి. 5-6-1979న గాయత్రీ జయంతినాడు వాటిని గురుదేవులు స్వయంగా ప్రతిష్ఠించారు. ప్రతి ఆలయం ఇరువైపులా ఆ మహాశక్తి ఉపాసనకు ప్రయోగించే యంత్ర-మంత్రములు, ప్రయోగ విధి, దాని ఫలశృతి-వీటి సాంకేతిక వివరణ ఇవ్వబడింది.

మూర్తి విజ్ఞానం, మంత్ర విజ్ఞానం, యంత్ర విజ్ఞానముల సిద్ధాంతాల సమగ్ర సమ్మేళనం వీనిలో ఉంది. కనుక- ఈ ఆలయాన్నీ అధ్యాత్మ విద్య జిజ్ఞాసువులకు విశిష్టమైన అనుభూతులను ప్రదానం చేస్తాయి.

## 2. వైజ్ఞానిక అధ్యాత్మ పరిశోధనాలయం

అత్యాధునిక కంప్యూటర్లతో కూడిన ఉపకరణాలు కలిగిన ఈ పరిశోధనాలయంలో ప్రధానంగా మూడు విభాగాలు ఉన్నాయి- (1) యజ్ఞ చికిత్స పరిశోధనాలయం, (2) ఆధ్యాత్మిక సాధనల ఫలితంగా శరీరంపై, ప్రాణంపై, మనస్సుపై అనగా సంపూర్ణ జీవితంపై, ప్రసరించే ప్రభావాలను కొలిచే పరిశోధనాలయం, (3) వనమూలికల పరిశోధనాలయం. దానికి అనుబంధంగా దుర్లభమైన వనమూలికల ఉద్యానవనం.

పరిశోధనాలయంలోని విభాగములన్నింటిలో అత్యాధునిక ఉపకరణాలు అమర్చబడి ఉన్నాయి. వీటిలో అనేక ఉపకరణాలు అతి దుర్లభమైనవని పరిశోధక నిపుణులు పరిగణిస్తున్నారు. మానవ శరీరం చుట్టూ ఉండే కాంతి వలయాన్ని కొలిచే యంత్రాలు, శరీరంలోని జీవశక్తినీ, వివిధ రసాయనాలనూ విశ్లేషణ చేసే యంత్రాలు ఈ ఉపకరణాలలో కొన్ని. యంత్రాలన్నిటికీ కంప్యూటర్లు అమర్చబడ్డాయి. కనుకనే-ఈ పరిశోధనాలయానికి మొత్తం దేశంలో ఒక విశిష్ట స్థానం ఉన్నది. వైజ్ఞానిక అధ్యాత్మ అనే విషయంలోని వివిధ అంశాలపై పరిశోధన జరిపే నిపుణులకు ఈ పరిశోధనాలయం ఒక మహాతీర్థం.

## 3. రిఫరెన్స్ గ్రంథాలయం

ఈ గ్రంథాలయం హిందూ, ముస్లిం, పారశీ, క్రైస్తవ, బౌద్ధ, తావో మున్నగు వివిధ మతాలపై సాహిత్యం ఉన్నది. తంత్రం, జ్యోతిషం, పాశ్చాత్య తత్వశాస్త్రం, చరిత్ర, సంస్కృతి, ఆయుర్వేదం, ఆధునిక చికిత్సా విజ్ఞానం, రసాయన శాస్త్రం, భౌతిక విజ్ఞానం, ఖగోళ శాస్త్రం మున్నగు శాస్త్రాలపై సుమారు 50,000 రిఫరెన్స్ పుస్తకాల అమూల్య భాండాగారం ఉన్నది. దుర్లభమైన అనేక తాళపత్ర గ్రంథాలు ఉన్నాయి. 100 ఎన్‌సైక్లోపీడియాలు (విశ్వవిజ్ఞాన కోశాలు) ఉన్నాయి. విశ్వవిఖ్యాతి పొందిన 300 వార, పక్ష, మాస పత్రికలు 300 ఇక్కడికి వస్తాయి.

## 4. మనీషులు, శాస్త్ర విజ్ఞాన నిపుణులు

శోధ సంస్థాన్‌లో కృషిచేస్తున్న పరిశోధకులలో మనీషులూ, వైజ్ఞానికులూ ఉన్నారు. మనీషులు సామాజిక, రాజకీయ, తాత్విక రంగాలలో అధ్యయనం, పరిశోధన జరుపుతున్నారు. వైజ్ఞానికులు యజ్ఞ చికిత్సలో, వనమూలికల గుణాలు, మనిషి వ్యక్తిత్వంపై ఆధ్యాత్మిక సాధనల ప్రభావములపై పరిశోధన జరుపుతున్నారు. వీరు సుమారు 40 మంది ఉన్నారు. వీరంతా ఎమ్.ఎస్.సి, పి.హెచ్.డి, ఎమ్.డి, ఎమ్.ఎస్. మున్నగు ఉన్నత డిగ్రీలు పొందినవారు. వీరంతా వేతనాలు తీసుకుని పనిచేసే ఉద్యోగులు కారు. వీరందరూ గురుదేవుల ఆదర్శాలకు అంకితమైనవారు.

## పరిశోధన లక్ష్యాలు

1. వైజ్ఞానిక అధ్యాత్మ అనే సిద్ధాంతం ఆధారంగా సమగ్ర జీవన దర్శనాన్ని అన్వేషించడం.
2. ఆధ్యాత్మిక సాధనలద్వారా వ్యక్తిత్వంలోపల ఇమిడి ఉన్న శక్తుల జాగరణ, వికాసం.
3. ఆధ్యాత్మిక సాధనల వైజ్ఞానికతపై పరిశోధన, ఫలితాల ప్రతిపాదన.
4. వనమూలికలపై పరిశోధన. శరీరంపై, మనస్సుపై వాటి ప్రభావాల పరిశోధన.
5. యజ్ఞ చికిత్సద్వారా సమగ్ర ఆరోగ్యం- అనే విషయంపై పరిశోధన.

## సాధించిన విజయాలు

గత 25 సంవత్సరాలలో సంస్థ సాధించిన విజయాలు అత్యంత విశిష్టమైనవి. ఉత్సాహవర్ధకమైనవి. ఆ విజయాలలో కొన్ని -

1. సంస్థాన్ నిర్దేశకుని ద్వారా అఖండ జ్యోతి, పది భాషలలో దాని అనువాదాల సంపాదకత్వం.
2. యుగఋషి పూజ్య గురుదేవుల సాహిత్యానికి సంపాదకత్వం. ఆ సాహిత్యాన్ని సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా ప్రతిపాదించడం. నూతన సాహిత్య సృజన.
3. భారతీయ విద్యలపై, యుగఋషి గురుదేవుల జీవన దర్శనంపై పి.హెచ్.డి స్థాయికి చెందిన సుమారు 40 పరిశోధక కార్యములకు మార్గదర్శనం.
4. శోధ సంస్థాన్‌లోని మనీషులూ, వైజ్ఞానికులూ జాతీయ స్థాయిలో, ప్రపంచ స్థాయిలో జరిగిన 200లకు పైగా పరిశోధన సదస్సులలో పాల్గొనడం.
5. అంతర్జాతీయ స్థాయికి చెందిన పరిశోధన పత్రికలలో

ప్రచురించబడిన పరిశోధన కృషి.

## దేవసంస్కృతి విశ్వవిద్యాలయంగా విస్తరణ

బ్రహ్మవర్చస్ శోధ సంస్థాన్ అనే పుష్పం వికసించి దేవసంస్కృతి విశ్వవిద్యాలయం అనే ఫలంగా రూపొందింది. విశ్వవిద్యాలయంద్వారా శోధ సంస్థాన్ పరిశోధన లక్ష్యములు ఉత్కృష్టమైన రీతిలో అమలు జరుగుతున్నాయి. విశ్వవిద్యాలయంలోని ఆచార్యులు, విద్యార్థులూ కలసి ఈ లక్ష్యాలసాధనకు కటిబద్ధులై ఉన్నారు.

## భవిష్యత్ పథకాలు

శోధ సంస్థాన్ రజత జయంతి సంవత్సరంలో అనేక పథకాలను రూపొందించారు. వానిలో కొన్ని -

1. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పరిశోధన సదస్సుల ఏర్పాటు.
2. మానవ జీవనంలోని కుటుంబ, సామాజిక, ఇతర జటిల సమస్యలకు ఆధ్యాత్మిక పరిష్కారాలను అన్వేషించే పరిశోధన పథకాల రూపకల్పన, అమలు. మొత్త దేశంలోని పరిశోధన పథకాలకు మార్గదర్శనం.
3. ప్రాచీన శాస్త్రాలలోని వైజ్ఞానిక అంశాలపై పరిశోధన.
4. హఠయోగం, రాజయోగం, లయయోగం, మంత్రయోగములపై పరిశోధన పథకాల నిర్వహణ.
5. వివిధ వ్యక్తిత్వ సమస్యలకు ఆధ్యాత్మిక పరిష్కారాలను అన్వేషించే పరిశోధన పథకాల నిర్వహణ.
6. జీవన సరళినుండి ఉత్పన్నమయే రోగములపై పరిశోధన. వాటికి సులభములు, సర్వజనీనములు అయిన చికిత్సలను కనుగొనడం, ప్రసారం చేయడం.
7. అతీంద్రియ శక్తుల జాగరణపై, అతిమానస శక్తుల వికాసంపై విశిష్ట పరిశోధన.
8. యజ్ఞ చికిత్సలో కొత్త కోణముల వికాసం.
9. ఆయుర్వేదంపై పరిశోధనను వేగవంతం చేయడం.
10. రజత జయంతి సంవత్సరంలో విశిష్ట శోధ సంసద్ (రిసెర్చ్ ఫౌండేషన్)ను ఏర్పరచడం.
11. పరమపూజ్య గురుదేవుల శతజయంతి సంవత్సరం (20-11-2012) వరకు ప్రతి సంవత్సరం ఒక 'శోధ మహాకుంభ' (పరిశోధన మహోత్సవం) ఏర్పాటు చేయడం.

H H H

విలువలతో కూడిన విద్య

# భారతీయ సంస్కృతి జ్ఞాన పరీక్ష

మనుష్యునిలో మానవత్వపు విలువలు పెంపొందించే, మెరుగుపరిచే, వికసింపచేసే విధి, విజ్ఞానమే భారతీయ సంస్కృతి. మానవుని అమూలాగ్రం మార్చి మహాపురుషునిగా తీర్చిదిద్దే దివ్యరసాయనం అది. బీజ రూపంలో, అవికసిత దశలో మనుష్యునిలో అనంత శక్తులు దాగి ఉన్నాయి. వీటిని వికసింపచేయగల్గితే, మానవుని ఆకృతి అంతే ఉంటుంది, కానీ ప్రకృతి పరంగా అతడు దేవపురుషు డవుతాడు. తన అస్తిత్వం, గౌరవ గరిమ, తన సంస్కృతి, దాని విలువలు ఆధారంగానే ఏ దేశమైనా ఉన్నత శిఖరాన్ని చేరుకోగల్గుతుంది.

నేటి మనుష్యుని దృష్టి భౌతికతా ప్రధానము, ప్రత్యక్షవాద ప్రధానమైనది. ఆనందాన్ని బాహ్య సాధనాలతో పొందాలని మనిషి భావిస్తున్నాడు. కానీ ఆనందం బయట లేదు, తన లోపలే ఉంది. సాంస్కృతిక విలువలు దానిని వెదికే మార్గాన్ని చూపిస్తాయి. ఆనందం - శాంతి - సంతోషం - ఉల్లాసం అన్నీ సంస్కృతి ఫలితంగా లభించినవే. సాధనాలు, భౌతిక సుఖాలు, భోగం వలన కష్టాలు, ఒత్తిడి, సంక్షోభాలు ఇవన్నీ నేటి నాగరికత వరదానాలే. నేటి చదువులు మనకు సంస్కృతిని కాక సభ్యతను నేర్పిస్తున్నాయి. చదువు సమాచారాన్ని ఇస్తున్నది. పరిస్థితులలో మనఃస్థితిని ప్రభావితం చేసే విధానానికి ప్రాముఖ్యం ఇస్తున్నది. కానీ విద్య అంతఃకరణను పరిష్కృతం చేసి, మనలోపల పడి ఉన్న అనంత అవకాశాలను తెరచి ఉంచి వాటిని విరాట్ స్థితికి చేరుస్తుంది. ఇందుకే విద్య, జీవన విద్య లేక భారతీయ సంస్కృతి యొక్క మహత్తు గుర్తించబడింది. చదువు, విద్యల సమన్వయం ఒక విధంగా విజ్ఞానం, ఆధ్యాత్మికతల సమన్వయమే.

నేటి తరం దారి తప్పకూడదని, లార్డ్ మెకాలే విద్యావిధానం దాన్ని భ్రమింపచేయ కూడదని యుగద్రష్ట, పండిత శ్రీరామ శర్మ ఆచార్యగారు జీవితాంతం తన ఆచరణతో, తన లేఖిని ద్వారా తన కర్తవ్యంగా భారతీయ సంస్కృతిని ప్రతిపాదించారు. నూతన తరానికి సరియైన దిశ చూపించేందుకు వారు చదువు-విద్యల సార్థక సమన్వయానికి ప్రాముఖ్యా న్నిచ్చారు. వారి యుగ నిర్మాణ మిషన్‌కు దృష్టిగోచరమైన సత్యం ఏమిటంటే-మానవీయ విలువలు విస్తరించాలి. విద్యార్థులలో వినమ్రతను పెంచే శిక్షా పద్ధతి వికసించాలి. విద్యార్థికి సమాచారం తక్కువ, ఆధ్యాత్మిక నైతిక విలువలు ఎక్కువలో ఎక్కువ అందించాలి. వారి అఖండజ్యోతి హిందీ మాసపత్రిక ఈ శిక్షణనే ఇస్తూ వచ్చింది. నేటి దర్శనమైన వైజ్ఞానిక అధ్యాత్మవాదం యొక్క విలువలను జీవితంతో సమన్వయించి ఈ పత్రిక గొప్ప క్రాంతిని తెచ్చింది.

ఈ క్రమంలో మొట్టమొదటగా విద్యార్థులలో బౌద్ధిక, నైతిక, భావనాత్మక వికాసం పరీక్షించడానికి ఒక పరీక్ష ప్రయోగ స్థాయిలో 1994లో భోపాల్ లో నిర్వహించబడింది. దానిలో 4వేల మంది పాల్గొన్నారు. దానికి భారతీయ సంస్కృతి జ్ఞాన పరీక్ష అని పేరు పెట్టబడింది. ఈ పరీక్ష జన ప్రియమై, మళ్ళీ మళ్ళీ నిర్వహించబడుతూ విస్తరించింది. గత 9 సంవత్సరాలలో ఈ సంఖ్య 4 వేల నుండి 34 లక్షలకు విస్తరించింది. మధ్యప్రదేశ్ అంతటా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాంచల్, బీహార్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఝార్ఖండ్ వరకు ఇది విస్తరించింది. హిందీ యేతర భాషా ప్రాంతాలలో శిక్షణ సామగ్రిని ఆయా భాషలలో అనువదించి, దేశమంతటా ఈ జ్ఞానయజ్ఞ యోజన సిద్ధంచేశారు. 2002-03 నుండి భారతీయ సంస్కృతి జ్ఞాన పరీక్ష పేరుతో చట్టబద్ధంగా ఒక విరాట్ రూపంలో ఇది నిర్వహించబడుతున్నది. కేంద్రం స్థాయిలో ఒక వ్యవస్థ శాంతి కుంజ్‌లో ఏర్పాటుచేయబడింది. ఉద్దేశ్యం ఒకటే-విద్యార్థినీ విద్యార్థులలో మానవీయ విలువలు వికసించాలి. సాంస్కృతిక చైతన్యం జాగృతం కావాలి. విద్య, సేవల మహత్తును వారు తెలుసుకోవాలి. సద్గుణాలు జీవితంలోకి గ్రహించే కళను వారు నేర్చుకోవాలి. నిజమైన అర్థంలో జీవించే కళ నేర్పించాలి.

భారతీయ సంస్కృతి జ్ఞాన పరీక్షలోని అన్నింటికంటే మహత్తర విషయమేమిటంటే - దీనితో విద్యార్థులకు ఆధ్యాత్మిక జిజ్ఞాస కలగటమేకాక, వారు జీవన విలువలకు నిత్య జీవితంలో చోటు ఇవ్వటం ప్రారంభిస్తారు. వారికి జీవనోద్దేశ్యం స్పష్టమవుతూ పోతుంది. పాఠ్య సామగ్రి చదవడం, పరీక్ష వ్రాయడంతో ఈ ప్రక్రియ పరిమితం కాదు. దీని తర్వాత 'సంస్కృతి మండలు'ల

ఏర్పాటులో విద్యార్థులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. తమ స్థాయికి తగిన విభిన్న సృజనాత్మక కార్యకలాపాలలో పాల్గొంటున్నారు. సంస్కృతి మండలి వాస్తవానికి విద్యార్థి యొక్క విద్యాలయ - కళాశాల జీవితంలో అనుశాసనాన్ని, జాతీయ చైతన్యాన్ని లోతుగా ప్రవేశపెట్టడంలో విశిష్ట భూమిక నిర్వహిస్తుంది. శ్రద్ధ కలిగిన ఐదారుగురు విద్యార్థుల ఆదర్శ మండలి విద్యార్థి జీవితంలో చురుకైన సంస్కృతి దూతల నిర్మాణ ప్రక్రియను పూర్తి చేస్తుంది. ఇతరుల ముందు ఒక ఆదర్శాన్ని నిలుపుతుంది. ఈ పరీక్ష నియమములు - ఉపనియమములు చాలా సరళం. దీని నిర్వహణ కేంద్రం శాంతికుంజ్, హరిద్వార్ ఉత్తరాంచల్. పరీక్ష సుమారుగా అక్టోబరు నవంబరులలో నిర్వహించబడుతుంది. కేంద్రం, రాష్ట్రం, జోన్, జిల్లా, తాలూకా లేక మండలం, ఈ 5 స్థాయిలలో సమితులు ఏర్పాటు చేయబడుతున్నాయి. పరీక్ష ఫీజు మొత్తం 15 రూపాయలు ప్రతి విద్యార్థి నుండి తీసుకోబడి ప్రశ్న బ్యాంక్, పాఠ్య పుస్తకం ప్రశ్న పత్రం మొదలైన వాటికి ఖర్చు చేయబడుతుంది. ఈ డబ్బులోనే మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు పురస్కారాల ఏర్పాటు జరుగుతుంది. జోన్‌లోని ఏ జిల్లాలో అధిక సంఖ్యలో విద్యార్థులు పరీక్షలో పాల్గొంటారో ఆ జిల్లా సమితికి షీల్డు ఇవ్వబడుతున్నది.

శాంతికుంజ్ హరిద్వార్ ద్వారా ప్రశ్నబ్యాంక్ పుస్తకం, సర్టిఫికెట్లు, పోస్టర్లు మొదలగునవి ముద్రించబడి జోన్ స్థాయివరకు చేర్చబడతాయి. ప్రతి జోన్‌లో 5,6 జిల్లాలు ఉంటాయి. వాటిలోని 6,8 తరగతుల (మాధ్యమిక) 9,10, ఇంటర్‌మీడియెట్ (ఉన్నత) తరగతుల - విద్యార్థులు రెండు స్థాయిలలో పరీక్షలో పాల్గొంటారు. గాయత్రీ పరివార్ కార్యకర్తలు సంస్కృతీ ప్రియులైన విద్యావేత్తలతో మొత్తం వ్యవస్థ ఏర్పడుతుంది. పని అంతా స్వచ్ఛందంగా, సమయదానం ద్వారా నిర్వహించబడుతుంది. దేవ సంస్కృతి విశ్వవిద్యాలయం శాంతికుంజ్‌లో 2002 లో స్థాపించబడింది. దాని నిర్దేశాలకు అనుగుణంగా శిక్షణ విభాగం ద్వారా ఈ పూర్తి వ్యవస్థను సువ్యవస్థితం చేస్తున్నారు. దేశంలోని ప్రసిద్ధులైన విద్యావేత్తలను ఈ పుణ్య కార్యంలో భాగస్వాములు చేస్తున్నారు. సంస్కృతీ విస్తరణ అనే ఈ పవిత్ర కార్యంలో చేరే ప్రతి ఒక్కరూ లోక కళ్యాణ కార్యంలో పాల్గొని తమ ఆత్మిక ప్రగతికి ద్వారాలను తెరుస్తారు.

H H H

## 21వ శతాబ్దపు గంగోత్రి

# గాయత్రీ తీర్థం, శాంతికుంజ్

గంగానది ఒడిలో, హిమాలయముల నీడలో నిర్మించబడిన గాయత్రీ తీర్థం - శాంతికుంజ్, హరిద్వార్ ఋషికేశ్ మార్గంలో రైల్వే స్టేషన్‌కు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. యుగఋషి, తపోనిష్ఠ, పండిత శ్రీరామశర్మ ఆచార్య, మాతా భగవతీ దేవి శర్మల మహత్తర తపో సాధనతో జాగృతమైన ప్రాణ శక్తి కలిగిన ఈ తీర్థం లక్షల, కోట్ల గాయత్రీ సాధకులకు ఆలయం.

1971 లో స్థాపితమైన శాంతికుంజ్ ఒక ఆధ్యాత్మిక శానిటోరియంగా వికసింప చేయబడింది. శరీరాన్ని, మనస్సునూ, అంతఃకరణాన్ని ఆరోగ్యప్రదంగా, సమున్నతంగా చేయడానికి అనుకూలమైన వాతావరణం, మార్గదర్శనం, శక్తి ఇక్కడ పుష్కలంగా లభిస్తాయి.

ఇక్కడ భవ్యమైన గాయత్రీ మాత దేవాలయం, సప్తర్షుల విగ్రహాలు ప్రతిష్ఠించబడ్డాయి. ఒక 'దారి తప్పిన దేవత' మందిరం కూడా ఉంది. గాయత్రీ సాధకులు ఇక్కడ నిర్ణీతమైన తేదీలలో జరిగే సాధనా ప్రధానమైన శిబిరాలలో పాల్గొని, నూతన ప్రేరణలనూ, దివ్యమైన ప్రాణశక్తినీ వరాలుగా అందుకుని తమ కోరికలను తీర్చుకోవడంలో సహాయం పొందుతారు.

1926లో అఖండ దీపం ఇక్కడ స్థాపించబడింది. ఈ అఖండ దీపం సాన్నిధ్యంలో పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య కఠోర తపస్సు చేసి, దీనిని సువిశాలమైన గాయత్రీ పరివార్ మహత్తర సాఫల్యాలకు మూల స్రోతస్సుగా చేశారు. దీని సాన్నిధ్యంలో 2400 కోట్లకు మించి గాయత్రీ జపం జరిగింది. దీనిని దర్శించినంత మాత్రాన దివ్య ప్రేరణను, శక్తిని అందరూ పొందుతారు.

ఆశ్రమంలోని విరాట్ యజ్ఞశాలలలో ప్రతి నిత్యం నియమబద్ధంగా వేలాదిమంది సాధకులు గాయత్రీ యజ్ఞం చేస్తారు. పుంసవనం, నామకరణం, అన్నప్రాశనం, ముండనం, శిఖాస్థాపనం, విద్యారంభం, ఉపనయనం, వివాహం, వానప్రస్థం, శ్రాద్ధకర్మ మున్నగు భారతీయ సంస్కారాలన్నీ ఇక్కడ జరుపబడతాయి. ఆచరణ పూర్వకమైన వీటి తత్త్వదర్శనంవల్ల ప్రభావితులై ప్రజలు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ఈ సంస్కారాలను చేసుకుంటూ ఉంటారు.

శాంతికుంజ్‌లోని భవ్యమైన ఓషధీ ఉద్యానవనంలో 300లకు పైగా దుర్లభమైన, అందరికీ ఉపయోగకరమైన వనౌషధుల మొక్కలను పెంచుతున్నారు. ప్రపంచమంతటిలోని ఆయుర్వేద కళాశాలలలోని విద్యార్థులు, శాస్త్రవేత్తలు ఈ ఉద్యానవనాన్ని చూడడానికి వస్తారు. వివిధ గ్రహ నక్షత్రాల కోసం జ్యోతిష్యశాస్త్ర సమ్మతమైన వివిధములైన దివ్య ఓషధు లుండడం ఈ ఉద్యానవనం విశిష్టత.

ఇక్కడికి విచ్చేసిన వారందరికీ నిష్ణాతులైన వైద్యులు ఉచితంగా శారీరక, మానసిక పరీక్షలు జరుపుతారు. సాధనతోపాటు ఓషధీ ప్రధానమైన చికిత్స చేస్తారు. సలహాలు ఇస్తారు.

వనౌషధుల ద్వారా సామాన్య ప్రజలకు చాలా చౌకగా, అందరికీ అందుబాటులో ఉండే, దుష్ప్రభావములు లేని చికిత్సా విధానాన్ని విస్తరింపజేయుడానికి ఇక్కడ ఒక కేంద్రం స్థాపించబడింది. పన్నెండు వనౌషధులతో ఇక్కడ తయారుచేసిన ప్రజ్ఞాపేయమును టీకి బదులుగా పెద్ద ఎత్తున దేశ విదేశాలలో ప్రజలు వాడుతున్నారు. ఇది ఎందరో వ్యక్తులను దుర్వ్యసనాల నుండి దూరం చేసింది.

భౌతిక విజ్ఞానం ఆధారంగా పరిశోధనలు ప్రయోగాలు నిర్వహించడం ద్వారా అధ్యాత్మ విజ్ఞానంలోని మహత్తర సూత్రాలను తిరిగి ప్రస్థాపించే మహత్కార్యాన్ని బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్ నిర్వహిస్తోంది. మంత్ర శాస్త్రం, ధ్యానం, ప్రాణాయామం, యజ్ఞం మున్నగు విద్యలన్నింటినీ ఇక్కడ

విజ్ఞాన శాస్త్ర సమ్మతంగా ప్రతిపాదించటం వలన లక్షలాది ఆలోచనాపరుల, మేధావుల నమ్మకాలు, విశ్వాసాలు వైజ్ఞానిక అధ్యాత్మవాదంతో ముడిపడ్డాయి. విశ్వమంతటినుండి ఆలోచనాపరులు దీన్ని చూడడానికి వస్తున్నారు. ప్రభావితులై వెళుతున్నారు.

విశాలమైన ఇక్కడి భోజనాలయంలో ప్రతిరోజు అయిదువేలమందికి పైగా దర్శనార్థులు, అనుమతి పొంది వచ్చిన శిక్షార్థులు ఉచితంగా భోజన ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు.

ఇక్కడి ఉత్తర ప్రత్యుత్తర విభాగం ప్రతిరోజు దేశ విదేశాలలో జిజ్ఞాసువులకూ, పరిజనులకు నిత్య జీవితంలోని విషమ సమస్యల పరిష్కారానికై మార్గదర్శనం చేస్తూ ఉంటుంది.

దారిద్ర్యాన్నీ, నిరుద్యోగాన్ని నిర్మూలించడమనే ఆర్థిక విప్లవంలో అంతర్భాగంగా - సగటు భారతీయుని స్థాయిలో బతుకుదెరువు సంపాదించడానికై ఇక్కడ స్వావలంబన నేర్పబడుతున్నది. చిన్న కుటీర పరిశ్రమల ద్వారా సంపాదన పొందేందుకై ఇక్కడ ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడి నిర్మాణాత్మక కార్యక్రమాల విభాగం గ్రామీణాభివృద్ధికీ, గోశాలలో స్థాపనకూ సంబంధించి సంవత్సరం పొడవునా శిక్షణ ఇస్తోంది. గ్రామ తీర్థ యోజనలో భాగంగా దేశమంతా స్వావలంబనతో కూడిన గ్రామీణ వికాస కేంద్రాలు నిర్మాణం అవుతున్నాయి.

సౌర శక్తిని సమీకరించే ఉపకరణాలు, పవన శక్తిని సమీకరించే ఉపకరణాలు ఇక్కడ స్థాపించబడ్డాయి. వీటిద్వారా గ్రామీణ రంగంలోని పరిజనులకు ప్రత్యామ్నాయ ఇంధన వనరుల విషయంలో శిక్షణ ఇస్తున్నారు.

జనజాగరణ, జనశిక్షణ అనే ఉద్దేశ్యాలతో ఇక్కడి అత్యాధునిక వీడియో స్టూడియోలో నాటికలు, గీతాలు, అభినయ గీతాలు, చిన్న చిన్న టెలీఫిలిమ్‌లు, వీడియో పత్రిక (యుగ ప్రవాహ్) మున్నగునవి తయారవుతున్నాయి. కేబుల్ నెట్‌వర్క్ ద్వారా ఇంటింటికీ అందించబడుతున్నాయి.

ఆధ్యాత్మికతలోని నిగూఢమైన సిద్ధాంతాలను సరళంగా వ్యాఖ్యానించడం, వాటిని జీవితంలో ఎలా అమలు పరచాలి, మన చింతనలో, శీలంలో, వ్యవహారణలో ఉత్కృష్టతను నింపుకుని వ్యక్తిత్వాన్ని ప్రభావశాలిగా ఎలా మలచుకోవాలి అనే విషయాలపై శిక్షణ ఇవ్వడానికై తొమ్మిది రోజుల సంజీవనీ సాధన శిబిరాలు సంవత్సరం పొడవునా ఇక్కడ నిర్వహించ బడుతున్నాయి. ఈ శిబిరాలు ప్రతినెలా 1 నుండి 9, 11 నుండి 19, 21 నుండి 29 తేదీలలో జరుగుతున్నాయి. ప్రతి నెలా 11 నుండి 19 తేదీలలో తెలుగు భాషలో కూడా ఈ శిబిరం నిర్వహించబడుతున్నది.

ప్రజాసేవకులకు సర్వతోముఖమైన శిక్షణ ఇచ్చి ధార్మిక వ్యవస్థ ద్వారా జన మానసాన్ని సంస్కరించడం ఇక్కడ జరిగే ఒక విశిష్ట కార్యక్రమం. నెలరోజుల పాటు జరిగే యుగశిల్పి శిబిరాలలో 500 కన్న హెచ్చుమంది భావనాశీలురైన కార్యకర్తలు నైతిక, బౌద్ధిక, సామాజిక విప్లవం కొరకు పరిపూర్ణ శిక్షణ పొందడానికి ప్రతి నెలా వస్తారు. వీరి శిక్షణ, నివాసం, భోజనాలకు ఉచిత వ్యవస్థ ఉంది.

ఐదు రోజుల మౌన అంతః ఊర్జా జాగరణ సత్రము (అంతరిక శక్తిని మేలుకొలిపే శిబిరం) ఇక్కడి విశిష్టత. ఇందులో ప్రతి శిబిరంలోనూ 60 మంది సాధకులు ఉన్నత స్థాయి సాధన జరుపుతారు. ఇవి ఆశ్వీయుజ మాసం నుండి చైత్ర నవరాత్రి వరకు చలికాలంలో జరుగుతాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు ఇక్కడ ఐదు రోజుల శిబిరాలలో నైతిక, బౌద్ధిక, వ్యక్తిత్వ సంస్కరణ విషయాలలో శిక్షణ ఇవ్వబడుతుంది. ఇంతవరకు 80 వేల మందికి పైగా అధికారులు విలువలపై ఆధారపడిన ఈ శిక్షణ వల్ల ప్రయోజనం పొందారు.

ఇక్కడ హిమాలయముల దివ్య విరాట్ ప్రతిరూపం స్థాపించబడింది. సుమారు అరవై అడుగుల వెడల్పు, 15 అడుగుల ఎత్తు కలిగిన ఈ ప్రతిరూపం ఎదుట కూర్చుని ధ్యానం చేయడం ద్వారా ఒక అలౌకికమైన ఆనందం కలుగుతుంది. ఇక్కడ మల్టీ మీడియా ప్రొజెక్షన్ ద్వారా సాధకులకు అన్ని తీర్థాల విశేషాలు, వాటి చారిత్రక నేపథ్యం చూపబడుతుంది. ప్రక్కనే ఉన్న దేవ సంస్కృతి దిగ్దర్శన్‌లో

మిషన్ ప్రస్తుత స్వరూపం, భవిష్యత్ యోజనల చిత్రణ చేయబడింది.

ఇక్కడ నుండి "అఖండ జ్యోతి" అనే హిందీ మాస పత్రిక, అఖండ జ్యోతి ఇంగ్లీషు ద్వైమాసిక పత్రిక, గుజరాతీ, మరాఠీ, ఒరియా, బెంగాలీ, తమిళం, తెలుగు భాషలలో యుగశక్తి గాయత్రి, హిందీ, గుజరాతీ భాషలలో ప్రజ్ఞా అభియాన్ పక్ష పత్రిక ప్రచురించబడతున్నాయి. ఈ పత్రికలన్నింటి మొత్తం పాఠకుల సంఖ్య సుమారు 50 లక్షలు.

గాయత్రీ పరివార్ సంస్థాపకులు పరమపూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య గాయత్రీ మహావిద్య, జీవించే కళ, వ్యక్తి నిర్మాణం, కుటుంబ నిర్మాణం, సమాజ నిర్మాణం వంటి విషయాలపై 3000 లకు పైగా గ్రంథాలు రచించారు. గాయత్రీ తపోభూమి, మథురలోని అఖండ జ్యోతి సంస్థాన్ హిందీలోనూ, పది ఇతర భాషలలోనూ వీటిని ప్రచురించింది. వీరి మొత్తం సాహిత్యాన్ని 108 వాఙ్మయ సంపుటాలుగా ప్రచురించింది. ఈ యుగ సాహిత్యం కోట్లాది వ్యక్తులను ప్రభావితం చేసింది, మార్చింది. గాయత్రీ మహావిజ్ఞాన్ మూడు భాగాలు (వాటి సంయుక్త సంస్కరణ కూడా ప్రచురితం అయింది), ప్రజ్ఞా పురాణం నాలుగు ఖండాలు, సమగ్ర ఆర్ష సాహిత్యం, వైజ్ఞానిక ఆధ్యాత్మవాదంపై రచించబడిన సాహిత్యం ప్రత్యేకంగా ప్రజలను ఆకట్టుకున్నాయి. వేదాలలోని అత్యాధునిక, వైజ్ఞానిక రహస్యాలను వెల్లడించే భాష్యం విద్వాంసులకు గొప్ప ప్రేరణ ఇచ్చింది.

పరమపూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యజీకి 1964లో జరిగిన సర్వమత సభలో నాటి పంజాబు హోంశాఖామంత్రి శ్రీ మోహన్‌లాల్ శర్మ లైట్ ఆఫ్ ఇండియా బిరుదును, 1976లో నాటి ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డా॥ఎమ్.చెన్నారెడ్డి గారు సంస్కృత అకాడమీ గౌరవ సభ్యత్వం అందించగా, 29-6-88 న ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తామ్ర పత్రం, స్వాతంత్ర్య సంగ్రామ సేనాని సన్మానపత్రం ప్రదానం చేసి గౌరవించింది.

27-6-1991 న నాటి ఉపరాష్ట్రపతి గౌరవనీయులు డా॥శంకరదయాళ్ శర్మజీ పరమపూజ్య గురుదేవుల గౌరవార్థం రూపాయి తపాళా బిళ్లను విడుదల చేశారు. గౌరవనీయ రాష్ట్రపతి డా॥శంకరదయాళ్ శర్మ దేశమణి అనే తమ గ్రంథంలో 24 మంది మహాపురుషులను గురించి వ్రాశారు. ఆ గ్రంథంలో భారతరత్న శ్రీ లాల్ బహుదుర్ శాస్త్రి, పండిత శ్రీరామశర్మ ఆచార్యలపైన రెండేసి అధ్యాయాలు రచించారు.

కేంద్ర వ్యవసాయ శాఖ శాంతికుంజ్‌కు "ప్రమాద నివారణ సలహా పరిషత్"లో సభ్యత్వం ఇచ్చింది. భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల సందర్భాలలో శాంతికుంజ్ జనశక్తితోను, ధనశక్తితోను సదా సహకరిస్తూ వచ్చింది. కార్గిల్ యుద్ధ సమయంలో గాయత్రీ పరివార్ దేశమంతటినుండి రూ.1.25 కోట్లు సేకరించి జాతీయ రక్షణ నిధికి సమర్పించింది. కచ్, భుజ్‌లలోని భూకంప బాధితుల పునరావాసం కోసమై గాయత్రీ పరివార్ సుమారు ఐదుకోట్ల రూపాయలు ఖర్చు చేసింది.

వివిధ పార్టీలకూ, మతాలకూ చెందిన మహావ్యక్తులు వివిధ సమయాలలో ఈ ఆశ్రమ సంస్థాపకులను కలుసుకుని వారి మార్గదర్శనం పొందుతూ వచ్చారు. మాననీయ శ్రీఅటల్ బిహారీ వాజ్‌పాయ్, మాజీ రాష్ట్రపతులు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ, జ్ఞానీ జైల్ సింగ్‌లు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం పెద్దలు శ్రీబాలసాహబ్ దేవరస్, శ్రీరజ్జు భయ్యా, శ్రీసుదర్శన్‌జీలు, శ్రీమాధవ్ రావ్ సింధియా, శ్రీ మురళీ మనోహర్ జోషి, శ్రీచంద్రశేఖర్‌జీ, గౌరవనీయులు దలై లామా, కంచి కామకోటి పీఠ శంకరాచార్యులు శ్రీజయేంద్ర సరస్వతి వారిలో ప్రముఖులు.

శాంతికుంజ్ కృషి ఫలితంగా దేశమంతటిలో 4000 లకు పైగా భవ్యమైన శక్తి పీఠాలు, ప్రజ్ఞా సంస్థాన్‌లు నిర్మాణం అయినాయి. ఈ పీఠాల ద్వారా పది లక్షలమంది ప్రజాసేవకులైన కార్యకర్తలు వ్యక్తి వ్యక్తిలో విశ్వాసాన్ని విస్తరించే, నైతిక పునరుద్ధరణ జరిపే కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ముందు ముందు వీటిని దేవ సంస్కృతి విశ్వవిద్యాలయానికి అనుబంధమైన మహా విద్యాలయ కేంద్రాలుగా అభివృద్ధి చేస్తారు.

వ్యక్తి వ్యక్తిలో ఆస్తికతను పెంపొందించడానికీ మత వ్యవస్థ ద్వారా జన శిక్షణ జరపడానికీ శాంతికుంజ్ నుండి

కార్యకర్తల బృందాలు జీపులు, కార్లు, సైకిళ్లతో దేశంలోనూ విదేశాలకూ పంపబడుతున్నాయి. ఈ బృందాలు వివిధ స్థలాలలో యజ్ఞాలు, సంస్కారాలు, సాధనా శిబిరాలు నిర్వహించి, జ్ఞాన జ్యోతిని అందరికీ అందిస్తున్నాయి.

దేశమంతటా కారాగారాలలో ఖైదీల జీవితాలను సంస్కరించడానికై గాయత్రీ పరివార్ వివిధ కార్యక్రమాలను ఉద్యమ రూపంలో నిర్వహిస్తోంది.

దేవసంస్కృతి దిగ్విజయ మహోద్యమంలో భాగంగా శాంతికుంజ్ దేశ విదేశాలలో 27 అశ్వమేధ మహాయజ్ఞాలు, ఒక వాజపేయ యజ్ఞం, ఆవల్‌ఖేడా హరిద్వార్‌లలో రెండు విరాట్ మహాపూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించింది. పర్యావరణ పరిరక్షణకు యజ్ఞాలు అత్యంత మహత్తరమైన ప్రక్రియలు. అశ్వమేధ యజ్ఞాల వల్ల వాతావరణ కాలుష్యం తగ్గిందని ఉత్తరప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు సహాయంతో ఎన్విరాన్‌మెంటల్ అండ్ టెక్నికల్ కన్సల్టెంట్స్ సంస్థ డైరెక్టరు పరిశోధనలు జరిపినమీదట పేర్కొన్నారు. ఇప్పుడు యజ్ఞోపతీ (యజ్ఞ చికిత్స)లో ప్రయోగాలకు విశ్వవిద్యాలయం ఒక అత్యాధునికమైన రూపం ఇస్తోంది.

జాతియొక్క కుండలినిని మేలుకొలపడానికై పరమపూజ్య గురుదేవులు యుగసంధి మహాపురశ్చరణను ప్రకటించారు. అందులో అంతర్భాగంగా సుమారు 24 లక్షల మంది సాధకులు ప్రతిరోజు సుమారు 240 కోట్ల గాయత్రీ మంత్ర మహానుష్ఠానం జరిపారు. దీని ప్రథమ పూర్ణాహుతి 1995 నవంబరు 3 నుండి 7 వరకూ పూజ్య గురుదేవుల జన్మస్థలం ఆవల్‌ఖేడా (ఆగ్రా) లో జరిగింది. అందులో సుమారు 50 లక్షల మంది పరిజనులు పాల్గొన్నారు. రెండవ పూర్ణాహుతి శాంతికుంజ్‌లో 2000 సంవత్సరం నవంబరు 6 నుండి 11 వరకు సృజన సంకల్ప విభూతి మహాయజ్ఞం రూపంలో జరిగింది. అంతకు ముందు 2000 అక్టోబరు 8న న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో విరాట్ విభూతి జ్ఞాన యజ్ఞం జరిగింది.

ఆరోగ్య సేవల విషయంలో మన గ్రామాలు తీవ్ర ఉపేక్షకు గురైనాయి. ఈ ఉపేక్షను తొలగించడానికై గాయత్రీ పరివార్ దేశమంతటిలో సంచార గ్రామ చికిత్స సేవను ప్రారంభించింది. ఆగ్రా - ఆవల్ ఖేడాలో దానికి శుభారంభం జరిగింది. దేశమంతటిలో ఇది విస్తరించబడుతున్నది.

శాంతికుంజ్‌లోని గాయత్రీ కుంజ్ పరిసరాలలో దేవసంస్కృతి విశ్వవిద్యాలయాన్ని ఒక స్వయంప్రతిపత్తిగల సంస్థగా గుర్తిస్తూ ఉత్తరాంచల్ ప్రభుత్వం 2002 జనవరిలో ఆర్డినెన్సు జారీ చేసింది. సాధన, శిక్షణ, ఆరోగ్యం, స్వావలంబన అనే నాలుగు విభాగాలు కలిగిన ఈ విశ్వవిద్యాలయం దేవసంస్కృతిని విశ్వమంతటిలో విస్తరింపజేయాలని సంకల్పం తీసుకున్నది. 2001 జూన్‌లో ఇక్కడ యోగ, మనోవిజ్ఞాన శాస్త్రములలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభం అయినాయి.

దైవీ సత్తా ద్వారా పరోక్షంగా నడిపించబడుతూన్న ఈ విరాట్ మిషన్ వ్యవస్థ యావత్తూ లక్షలాది వ్యక్తులు ప్రతిరోజూ ఇస్తూన్న పిడికెడు బియ్యం, ఏభై పైసలు, ఒక గంట సమయం ఆధారంగా గత 60 సంవత్సరాలనుండి నిర్వహించబడుతోంది. నిష్ఠావంతులైన పరిజనులు ప్రతిరోజూ 1 నుండి 4 గంటల సమయం ప్రతినెలా ఒకరోజు ఆదాయం ఈ పుణ్య కార్యం కోసం ఇస్తున్నారు.

శాంతికుంజ్‌లో సుమారు వేయిమంది సుశిక్షిత కార్యకర్తలు శాశ్వత ప్రాతిపదికపై కుటుంబ సమేతంగా నివసిస్తున్నారు. తమ నిర్వహణ కోసం వారు సగటు భారతీయ జీవన స్థాయికి అవసరమయ్యే మొత్తాన్ని మాత్రమే సంస్థ నుండి తీసుకుంటున్నారు.

ఈ విధంగా శాంతికుంజ్ నిజమైన యుగతీర్థంగా విలసిల్లుతోంది. ఇక్కడికి వచ్చిన వ్యక్తి కృతకృత్యుడై తిరిగివెళతాడు. ప్రకృతి సౌందర్యంతో, ఆధ్యాత్మిక శక్తితో ప్రాణవంతమైన ఈ వాతావరణంలోనికి మళ్లీ మళ్లీ రావాలని ఉవ్విళ్ళూరుతాడు. ఈ మహాసంస్థను దర్శించవలసిందిగా అందరినీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం.

H H H

# Intercommunion of Science with Spirituality

# BRAHMAVARCHAS SODH SAMSTHAN

[illegible]

ఔజేబనీళీబఖబజేచినీబరీ ప్రుళరీళబజేచినీ ।దీరీశరశతిశళ రరీ శీబదరదీవీ రీరదీచిళజేళ ళతీతీళజేశరీ శళ ళరీశబళీజరరీనీ రీచీరజేరశతిబజ శజేతిశనీరీ బదీఖ శనీళరజే చీజేబచిశరచిబజ బచీచీజరచిబశరళదీ రదీ ఖబగి శళ ఖబగి జరతీళ. ఇళ బజజ దదీళగీ రశ రరీ దీళవిశ శళ రళీచీళరీరీరళీజళ శళ ఐతిబదీశరతీగి చిళదీరీచిరళితిరీదీళరీరీ బదీఖ రీచీరజేరశతిబజ రీశజేళదీవీశనీ గీరశనీ శనీళ నీళజచీ శతీ ఒజళచిశజేళదీరచి రదీరీశజేతిళీళదీశరీ బదీఖ చీనీగిరీరచిబజ ఖళఖిరచిళరీ, వీతిశ బ రీళిజరఖ బశశళళీచీశ నీబరీ వీళళదీ శీబఖళ వీగి వీబదీఖరీ శతీ రీచిరళదీశరరీశరీ, శీళఖరచిబజ ఖళచిశళజేరీ బదీఖ ళదీవీరదీళజేరీ శళ శీళబరీతిజేళ శనీళ శబదీవీరళీజళ ళతీతీళచిశరీ చీజేళఖతిచిళఖ వీగి చినీబదీవీళరీ రదీ శనీళ జళఖిళజ శతీ చిళదీరీచిరళితిరీదీళరీరీ బదీఖ రీచీరజేరశతిబజరశగి. జరీ జీళరీతిజశ ఖిబజతిబళీజళ చిళదీచిబజతిరీరళదీరీ నీబఖళ వీళళదీ ఖజేబగీదీ తీజేళళీ శనీళరీళ ళళీరీళజేఖిబశరళదీరీ.

ఊళఖబగి శతిజే శీబరీశళజేగి ఖళజేరఖిళఖ తీజేళళీ రీచిరళదీశరతీరచి ఖరరీచిళిఖిళజేరళరీ నీబరీ తీళజే రశరీ బరళీ శీబరీశళజేగి ళఖిళజే దీబశతిజేళ శళ బచిచితిళీతిజబశళ శీబశళజేరబజ జేరచినీళరీ బదీఖ ళళీశబరదీ జబజేవీళరీశ చీళరీరీరళీజళ బళీళతిదీశ శతీ రీళదీరీతిబజ చీజళబరీతిజేళరీ బదీఖ జతిరితిజేరళరీ. ।తీ, నీళగీళఖిళజే, శీళదీ చిబదీ వీళ చిళదీఖిరదీచిళఖ శనీబశ రీచీరజేరశతిబజ ఖరరీచిరచీజరదీళరీ బజేళ శీతిచినీ శీళజేళ ళతీతీళచిశరఖిళ రదీ వీరఖిరదీవీ శనీళీ శీళదీశబజ చీళబచిళ బదీఖ నీబచీచీరదీళరీరీ, శనీళగి శీబగి జేళబజరచిళ శనీబశ జేరవీనీశళశతిరీ జరతీళ చీబగిరీ ఖళతిళీజళ ఖరఖిరఖళదీఖరీ రీబశరరీతీగిరదీవీ శీబశళజేరబజ చీజేళరీచీళజేరశగి చిళళీవీరదీళఖ గీరశనీ శీళదీశబజ నీబచీచీరదీళరీరీ బదీఖ చీళబచిళ. ఊనీళ జేళరీళబజేచినీ గీరదీవీ శతీ శనీళ ఔజేబనీళీబఖబజేచినీబరీ ।దీరీశరశతిశళ బరళీరీ బశ శనీరరీ.

।శ రరీ బదీ ళరీశబళీజరరీనీళఖ శజేతిశనీ శనీబశ రీచీరజేరశతిబజ చీజేరదీచిరచీజళరీ, రతీ బఖిళచీశళఖ రదీ ఖబగి శళ ఖబగి జరతీళ చిబదీ వీజేరదీవీ బళీళతిశ బ చినీబదీవీళ రదీ దీళశ ళదీజేగి శనీళ శీళఖగి చీనీగిరీరళిజళవీగి, వీతిశ బజరీళ శనీళ శనీరదీదీరదీవీ బదీఖ శనీళజేళతీళజేళ, రదీ శనీళ చీళజేరీళదీబజరశగి బరీ బ గీనీళజళ. ఖబవీదీబ, శనీళ చీజేళచిళరరీ శతీ తీతిళీరవీబశరళదీ గీరశనీ శీళఖరచిరదీబజ నీళజేళరీ తిదీఖళజే రీచీళచిరతీరచి చీజేళచిళఖతిజేళరీ రదీతీజతిళదీచిళరీ గీరఖళజేగి శనీళ చీళజేరీళదీ చీబజేశరచిరచీబశరదీవీ రదీ రశ బరీ గీళజజ బరీ శనీళ రీతిజేజేళతిదీఖరదీవీ ళదీఖిరజేళదీళీళదీశ. ఊనీళ రదీవీజేళఖరళదీశరీ తిరీళఖ బజేళ శనీళరీళ శీళఖరచిరదీబజ చీజబదీశరీ, గీనీరచినీ

నీబఖిళ వీళళదీ తిరీళఖ రీరదీచిళ శరళీళ రళీళీళళీళజేరబజ బదీఖ బజేళ దదీళగీదీ శళ నీబఖిళ వీళదీళతీరచిరబజ ళతీతీళచిశరీ శదీ నీతిళీబదీ వీళరదీవీరీ.

ఓళజే శనీరరీ చీతిజేచీళరళ, బ జబజేవీళ నీళజేవీ వీబజేఖళదీ నీబరీ వీళళదీ చీజబదీశళఖ, గీనీళజేళ బళీళతిశ 300 ఖిబజేళశరళరీ శతీ నీళజేవీరీ, వీళశనీ జేబజేళ బదీఖ చిళళీళళదీ నీబఖిళ వీళళదీ వీజేళళీగిదీ.

**ఊనీళ రీతిళీశళచిశరీ చీజేశచీళరీళఖ శళ వీళ రీశతిఖరళఖ బశ చీజేళరీళదీశ బజేళ:**

1. ఊనీళ ఒరరీశబదీచిళ శతీ ప్రుళఖ. (ఐచిరళదీచిళ శతీ *ప్రుబగిబశజేరి*) ఓరరీ రీరళవీరతీరచిబదీచిళ బదీఖ శనీళ దీళచిళరీరరీశగి శతీ బచిచిళచీశళదీవీ నీరళీ బరీ జబజేళరవీనీశగి బదీఖ నీబఖిరదీవీ తీబరశనీ రదీ ఓరళీ.
2. ఐచిరళదీచిళ శతీ *గిబవీదీబ* (రీబచిజేరతీరచిళ) శజేళబశళదీశ శతీ బరజేళదీశరీ బదీఖ ఖరరీళబరీళరీ వీగి *గిబవీదీబరీ* (గిబవీదీళచీబశనీగి).
3. ఊనీళ జేళబజరశగి శతీ ఐళతిజ. ఉరతీళ బతీశళజే ఖళబశనీ. ఊనీళ శనీళళజేగి శతీ జేళరదీచిబజేదీబశరళదీ.
4. ఊనీళ జబగీ శతీ ౘబజేళీబ.
5. బజేరళతిరీ బదీచిరళదీశ శనీళళజళవీరచిబజ రీగిరీశళళీరీ.
6. ఊనీళ రదీదీళజే గీళజేజఖ్య చీళగీళజే శతీ శనీళ రీచీరజేరశ బదీఖ చీరీగిచినీరచి చీళగీళజేరీ.
7. ఆళగీళజే శతీ తీబరశనీ బదీఖ ఖళఖిళశరళదీ.
8. *ఖళవీబ* బదీఖ *ఖళవీబ* చీజేబచిశరచిళరీ. జాతీతీళచిశ శతీ *ఖళవీబ* *రీబఖనీబదీబ* శదీ చీనీగిరీరళితిళ బదీఖ రీచీరజేరశ
9. జాతిరీశళజేరశరళరీ బదీఖ చీళదీబదీచిళ.
10. ప్రుళజరవీళశతిరీ ళళీరీళజేఖిబదీచిళరీ బదీఖ శనీళరజే ళతీతీళచిశరీ.
11. ఆనీగిరీరచిబజ, చీరీగిచినీరచిబజ బదీఖ రీచీరజేరశతిబజ చిబతీజేళదీశరీ.
12. జానిశజేబరళదీరీళజేగి చీళజేచిళచీశరళదీ రదీ శనీళ జరవీనీశ శతీ శీళఖళజేదీ రీచిరళదీశరతీరచి బఖఖిబదీచిళ (జాఐఆ చీనీళదీళళళదీళదీ).
13. ఖరజేబబిజళరీ బదీఖ శనీళరజే బతిశనీళదీశరచిరశగి.

14. [illegible]

15. [illegible]

16. [illegible]

17. [illegible]

18. [illegible]

19. [illegible]

20. [illegible]

21. [illegible]

22. [illegible]

23. [illegible]

24. [illegible]

[illegible]

H H H

## A vision in Action

# Dev Sanskriti Vishwavidyalaya

[illegible] 1979 [illegible]

[illegible]

## Objectivites of Dev Sanskriti Vishwavidyalaya

- [illegible]
- [illegible]
- [illegible]
- [illegible]

### The Foundation of Dev Sanskriti:-

[illegible] 1990. [illegible] (23.5.1999) [illegible] (22.1.2002). [illegible] (22.3.2002). [illegible]

[illegible]

Significance of the name:- [illegible]

[illegible]

## DISTINCTIVE FEATURES

[illegible]

1. A firm resolve to meet prevailing challenges : [illegible]

[illegible]

2. Revival of the Rishi tradition : [illegible]

## Organisation & Administration

[illegible]

బరిచీరజీబశరళదీ శనీబశ ఈళఖీ ఐబదీరీదజీరశర రరీనీగీబఖీరఖగిబజబగిబ రీనీళతిజఖ వీళ బ తిదీరఖీళజీరీరశగి గీరశనీ బ ఖరతీతీళజీళదీబళ. ఊనీళ చీజబదీదీళజీరీ గీబదీశ రశ శళ వీళ బ చీజబబళ గీనీళజీళ రీళబరబజ, దీబశరళదీబజ బదీఖ వీజళళీబజ గీళజతీబజీళ బబదీ వీళ ళతీతీళబశరఖీళజగి దీతిజీశతిజీళఖ. ఐనీబదీశరదతిదీశీ రరీ బళళీళీరశశళఖ శళ తీతిజతీరజ శనీళ ళనిచీళబశబశరళదీరీ ళతీ శనీళ స్త్రళఖీళజీదీళీళదీశ, బళతిదీశజీగిళీళదీ, శ్రీష్ఠ్రురీ బదీఖ గీళజజ గీరరీనీళజీరీ ళతీ ।దీఖరబదీ బతిజశతిజీళ బజజ ళఖీళజీ బదీఖ నీబరీ శబదళదీ శనీళ జీళరీచీళదీరీరళీరజరశగి ళతీ జీతిదీదీరదీవీ శనీళ తిదీరఖీళజీరీరశగి.

జరీ బ జీళచీజీళరీళదీశబశరఖీళ ళతీ ఐనీబదీశరదతిదీశీ, ఈజీ. ఆజీబదీబఖీ ఆబదీఖగిబ రరీ శనీళ ౣనీరళతీ ళతీ స్త్రళఖీళజీదీరదీవీ ఔళబజీఖ ళతీ శనీరరీ రరీనీగీబఖీరఖగిబజబగిబ. జశ శనీళ జీళవితళరీశ ళతీ శనీళ వీళఖీళజీదీళీళదీశ నీళ రరీ బజరీళ శనీళ ౣనీబదీబళజజళజీ ళతీ శనీళ ఏదీరఖీళజీరీరశగి. ష్ఠ్రళదీళగీదీళఖ బఖతిబబశరదీరరీశ బదీఖ బళీజళ బఖళీరదీరరీశజీబశళజీ ఈజీ. ఐ.ఆ. ఖరరీనీజీబ నీబరీ వీళళదీ బచీచీళరదీశళఖ వీగి శనీళ ౣనీబదీబళజజళజీ బరీ రబళ-ౣనీబదీబళజజళజీ ళతీ శనీళ ఏదీరఖీళజీరీరశగి. ఏదీఖళజీ శనీళ వీతిరఖబదీబళ ళతీ ౣనీబదీబళజజళజీ, నీళ రరీ బబశరదీవీ బరీ ౣనీరళతీ జూళబతిశరఖీళ బదీఖ బబబఖళళీరబ నీళబఖ ళతీ శనీళ ఏదీరఖీళజీరీరశగి. జూఖతిబబశరదీరరీశ ఈజీ. ష్ఠ్ర.ఆ. చబజీళీగిళవీర రరీ బరీరీరరీశరదీవీ నీరళీ బరీ ష్ఠ్రళవీరరీశజీబజీ ళతీ శనీళ ఏదీరఖీళజీరీరశగి.

।దీ బఖఖరశరళదీ శళ శనీళీ, ఖళఖరబబశళఖ బదీఖ ళజీతిఖరశళ శళబబనీళజీరీ బదీఖ బదీ బళీజళ శళబళీ ళతీ బరీరీళబరబశరరీ బళళీచీజీరరీరదీవీ ళతీ ఆజీళతీ. ౦.ఆ. ఖరరీనీజీబ ఈళబదీ (జబబఖళళీరబరీ), ఈజీ. ష్ఠ్రబర ఐరదీవీనీ ఖబనీతిజీ, ఈగి. ష్ఠ్రళవీరరీశజీబజీ, ఐనీజీర ష్ఠ్రబళీబఖనీబదీ ఖబనీరజబదీవీ, జరీరీశశ. ష్ఠ్రళవీరరీశజీబజీ (జఖళీదీ.), ఐనీజీర ఔబజఖబఖీ ఈళగీబదీవీబదీ, ఆజబదీదీరదీవీ ౦తితీరబళజీ (జరళీజీబజీగి) రరీ బరీరీరరీశరదీవీ రబళ-ౣనీబదీబళజజళజీ రదీ ఖీబజీరళతిరీ బబశరఖీరశరళరీ ళతీ ఏదీరఖీళజీరీరశగి. జూబబనీ బదీఖ ళఖీళజీగి ళీళళీళళజీ ళతీ శనీళ ఏదీరఖీళజీరీరశగి-తీబళీరజగి రరీ బళళీళీరశశళఖ శళ శనీళ బరళీరీ ఇ రఖళబజరీ ళతీ ఈరఖీరదీళ బతిజశతిజీళ.

## Courses

1 ఖ.జ - ।దీఖరబదీ ౣతిజశతిజీళ

2 ఖ.జ./ఖ.ఐబ - ఐతిళీబదీ ౣళదీరీబరళతిరీదీళరీరీ ఇ ఖళవీరబ ఐబరళదీబళరీ

3 ఆ.స్త్ర.ఈరచీజళళీబ c ఐతిళీబదీ ౣళదీరీబరళతిరీదీళరీరీ ఇ ఖళవీరబ ఐబరళదీబళరీ

4 ౣళజీశరతీరబబశళ ౣళతిజీరీళ c ఖళవీరబ ఐబరళదీబళరీ

5 ౣళజీశరతీరబబశళ ౣళతిజీరీళ రదీ ఊనీళళజబళవీగి

6 ౣళజీశరతీరబబశళ ౣళతిజీరీళ రదీ ఐళజరరీశరబ ఐళబజశనీ ఖ బ దీ బ వీ ళ ళీ ళ దీ శ

7 ౣళజీశరతీరబబశళ ౣళతిజీరీళ రదీ రజజబవీళ ఖబదీబవీళళీళదీశ (రదీ ఐరదీఖర)

8 ఖ.జ./ ఖ.ఐబ c ౣజరదీరబబజ ఆరీగిబనీళజళవీగి

9 ఆ.స్త్ర.ఈరచీజళళీబ రదీ ఔరళ-రదీతీళజీళబశరబరీ.

10 ఆ.స్త్ర.ఈరచీజళళీబ రదీ ఔరళ-ఖళఖరబజ ఐ గి రీ శ ళ ళీ రీ

11 ఆ.స్త్ర.ఈరచీజళళీబ రదీ ఆజీళతీరబరళదీబగి రదీ జూదీవీజరరీనీ

H H H

## దురాచారాలతో పోరాడదాం

# సంస్కరణోద్యమాన్ని బలోపేతం చేద్దాం

**నిర్మాణంతో** పాటు సంస్కరణ ఉద్యమాన్ని జోడించినపుడే సత్ఫలితాలు లభిస్తాయి. పొలానికి ఎరువులూ, నీరూ అవసరమే. దానితోపాటు కలుపు తీయడం, కాపలా కాయడం కూడా అవసరం అవుతాయి. ఈ ఏరివేతలూ, రక్షణ ఏర్పాట్లూ జరగకపోతే, పొలంకాని, తోటకాని తగినంత ఫలసాయం ఇవ్వదు. సమాజంలో సద్గుణాలను పెంచడానికి జ్ఞాన, కర్మ, భక్తి మార్గాలను ప్రబోధించడం అవసరమే. ఉపదేశాలు ఇవ్వడం, ప్రవచనాలు చేయడం, పురాణాలు చెప్పడం అవసరమే. అయితే ఈ పని పాక్షికమే అవుతుంది. వంటింటిని శుభ్రపరచినట్లే మరుగుదొడ్డినీ, స్నానాల గదినీ, చెత్తకుండీనీ, కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి. లేకపోతే అక్కడ చేరే మురికి మంచి వస్తువులను కూడా పాడుచేస్తుంది. కలుషితం చేస్తుంది.

పాత ఇల్లు అక్కడక్కడ పగుళ్లు ఇస్తుంది. గోడలు బీటలు వారుతాయి. పైకప్పు దెబ్బతింటుంది. వెనువెంటనే మరమ్మత్తులు చేయిస్తే, ఆ ఇంటిలోనే చాలాకాలం ఉండడానికి వీలవుతుంది. కాని, చూస్తూ ఊరుకుంటే - ఇల్లు కుప్పకూలిపోతుంది. శరీరంలో కుళ్లిపోయిన అవయవం ఇతర అవయవాలను కూడ శస్త్రచికిత్స అవసరమయ్యేటంతగా కుళ్లిపోయేటట్లు చేస్తుంది. ఆ తర్వాత ఎన్నో ఇబ్బందులు పడవలసివస్తుంది. ఇంటి విషయమూ అంతే. సమాజం విషయమూ అంతే. మరమ్మతులకూ, సంస్కరణలకూ అవసరమయ్యే సాధన సంపత్తిని ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలి.

ద్రోణాచార్యుని చేతిలో శాస్త్ర గ్రంథం, భుజాన అమ్ముల పొది ఉండేవి. ఒక చేతిలో జపమాలనూ, మరో చేతిలో శూలాన్నీ ధరించే విధానాన్ని గురుగోవింద సింగ్ అవలంబించాడు. ప్రేమతో, వివేకంతో మంచివాళ్లకు విషయాన్ని నచ్చచెప్పవచ్చు. కాని, పశు ప్రవృత్తిని దారికి తేవడానికి దండన ఒక్కటే మార్గం. క్రూర జంతువులను అదిలించి బెదిరించకుండా ఆత్మరక్షణ జరుపుకోలేము. సర్కస్‌లో ఫీట్లు చేయించడానికి వాటికి తర్ఫీదు ఇవ్వనూలేము. సమాజంలో అధ్యాపకులూ, సాహిత్యవేత్తలూ, శిల్పులూ అవసరం అయినట్లే పోలీసు శాఖనూ, సైన్యాన్నీ బలపరచడం కూడ అవసరం అవుతుంది. నేర ప్రవృత్తిని అదుపు చేయడానికి న్యాయస్థానాలూ, జైళ్ళు ఏర్పాటవుతాయి. అదుపు చేయకపోతే ఆ ప్రవృత్తులు పెచ్చుపెరిగి కుట్రలు పన్నుతాయి. అత్యాచారాలు జరుపుతాయి. కట్టలు వేసి పొలానికి నీరు పెట్టకపోతే, ఆ నీరు పొంగిపొరలి పంటను నాశనం చేస్తుంది. పొలాన్ని గోతులు గోతులుగా మార్చుతుంది.

మన దేశం, మన ధర్మం, మన సమాజం ప్రపంచంలో అతిప్రాచీనమైనవి. కనుక, వానిలో వికృతులు పెరగడం సహజం. ఆ వికృతులు మన పూర్వీకుల గౌరవానికి మచ్చతేవడం, వినాశనానికి విషబీజాలు నాటటం సహజం. ఈ కారణం వల్లనే ఎల్లప్పుడూ సంస్కర్తలు అవసరం అయ్యారు. నిర్మాణకార్యం ఒంటరిగా పయనించజాలదు. సంస్కరణ ఉద్యమాన్ని దానితో జోడించాలి. సంస్కర్తలనే పారిశుధ్యశాఖ ఉద్యోగులు తమ చీపుళ్ళతో నిరంతరం పనిచేస్తూ ఉండకపోతే, సమాజమనే నగరంలో కలరా వంటి మహమ్మారులు వ్యాపిస్తాయి.

ధర్మాచార్యులు, సాధు సంత్‌లు, సత్పురుషులు, పరమార్థ పరాయణులు, మహాత్ములు మున్నగువారి భక్తిభావనకు ఎంతో విలువ ఇస్తాం. ఎంతో గౌరవం ఇస్తాం. సంస్కర్తల గొప్పతనం దానికన్న తక్కువది కాదు. వారు తమ పనిని సమర్థవంతంగా నెరవేర్చకపోతే - ఋషులు నివసించే అరణ్యాలలో అస్థిపంజరాల పర్వతాలను చూచి తాపసి వేషంలో ఉన్న రాముడు "భూమండలాన్ని రాక్షస రహితం చేస్తాను'' అని ప్రతిజ్ఞ చేసిన నాటి పరిస్థితి తిరిగి ఏర్పడుతుంది. సంఘ సంస్కర్తలు ఇలాంటి రఘువంశీయులు. ఇలాంటి తేజస్సంపన్నులు. ఇలాంటి క్షత్రియులు. వారు ప్రాణాలను అరచేత పుచ్చుకుని అధర్మంతో తలపడతారు. దాన్ని నిర్మూలించేటంతవరకు విశ్రమించరు. యుద్ధవీరులూ, ఆయుధాలూ లేకపోవడం మన దేశం రెండువేల సంవత్సరాలపాటు బానిసత్వంలో మ్రగ్గడానికి కారణం కాదు. జరిగిందేమంటే - దురాచారాలూ, మూఢ విశ్వాసాలూ, గ్రుడ్డి నమ్మకాలూ సమాజన్ని దొలిచివేశాయి. పీల్చిపిప్పి చేశాయి. ఫలితంగా సమాజం దురాక్రమణదారులు చేసిన చిన్న చిన్న దాడులను సైతం తట్టుకోలేకపోయింది.

సాంఘిక దురాచారాలు మూకుమ్మడిగా ప్రాణాలు తీసే మహమ్మారుల వంటివి. బాల్య వివాహాలు, బహుభార్యాత్వం, పరదా పద్ధతి, మహిళలను పెంపుడు జంతువులుగా పరిగణించడం వంటి అనర్థాలు కారణంగా జనాభాలో సగభాగం ఉన్న మహిళలు నిస్సహాయులుగా, ఒక విధమైన వికలాంగులుగా మిగిలిపోతున్నారు. వికాసం పొందని స్త్రీలు తరం తర్వాత తరం మరింత అయోగ్యమైన సంతానాన్ని కంటున్నారు. ఇది పతనానికి ఆఖరిమెట్టు. ఎట్టి పరిస్థితిలోనూ దీన్ని సాగనివ్వకూడదు. వరకట్నం, ఆడంబరపు పెళ్ళిళ్లు, వరవిక్రయం, కన్యాశుల్కం, వరకట్న మరణాలు, వేశ్యావృత్తి- ఇవన్నీ ఈ దురాచారాల విష ఫలితాలే.

మధ్యయుగంలో వితంతువుల పోషణ బాధ్యత నుండి తప్పించుకోవడానికై వారి కుటుంబీకులు సహగమనం చేయవలసిందిగా వారిని రెచ్చగొట్టేవారు. మత్తుమందు త్రాగించి, మూర్ఛలో ఉన్న స్థితిలో వారిని భర్త చితిమీదకు విసిరేసేవారు. రాజా రామ్‌మోహన రాయ్ తన వదినగారి ఘోరమరణం రూపంలో ఈ దురాచారాన్ని ప్రత్యక్షంగా దర్శించారు. ఈ నారీవధను ఎట్టి పరిస్థితుల్లోనూ సాగనివ్వనని ఆయన ప్రతిన పూనారు. ఇందుకోసం ఆయన సాహిత్యాన్ని సృష్టించారు. ఉద్యమం నిర్వహించారు. ప్రభుత్వం చేత చట్టం అమలు చేయించారు. ఆయన చేసిన భగీరథ ప్రయత్నం వల్లనే సతీసహగమనం నిరోధించబడింది. వితంతు వివాహానికి గుర్తింపు లభించింది.

దురాచారాలను రూపుమాపితే సరిపోదు. పనిలో ఇది తొలిసగం, మలిసగం మంచి గుణాలను పెంపొందించడం. మహర్షి కార్వే స్త్రీవిద్యకోసం మహత్తరమైన కృషి చేశారు. ఫలితంగా మహారాష్ట్ర ప్రాంతంలోనే కాక దేశమంతటిలో స్త్రీవిద్య ఉద్యమం ఎంతగానో విస్తరించింది. జయపూర్ వనస్థలంలో హీరాలాల్ శాస్త్రి బాలికా విద్యాలయాన్ని స్థాపించారు. అది నేడు విశ్వవిద్యాలయం స్థాయికి చేరుకున్నది. అలీగఢ్ సాసనీలో లక్ష్మీదేవి అనే ఒంటరి మహిళ అడవిలో పాడుపడి ఉన్న భూమిని చదును చేసి, అక్కడ కన్యా గురుకులాన్ని స్థాపించింది. గ్రామాల నుండి ఆడపిల్లలను తీసుకువచ్చింది. చదువు చెప్పింది. గురుకులం పనులన్నీ మొదటినుంచి తుదివరకు ఆమె స్వయంగా నిర్వహించింది. స్త్రీవిద్య ఉద్యమాన్ని పల్లెపల్లెకూ తీసుకువెళ్లింది. ఇలాంటి మహనీయుల, మహిళామణుల కృషి ఫలితంగా అసాధ్యం అని భావించబడిన కార్యం సాధ్యపడడమే కాక విస్తరించింది. విద్యారంగం నేడు వ్యాప్తి చెందిందంటే, ఆ కృషిని ప్రారంభించిన మహాపురుషులకే ఆ ఖ్యాతి దక్కాలి.

దారుణమైన మరో దురాచారం కులం ఆధారంగా హెచ్చుతగ్గులు పాటించే ధోరణి. సవర్ణులలోను, అవర్ణులలోను వివిధ రూపాలలో ఇది అంతటా వ్యాపించి ఉంది. ఈ తరతమ భేదం ఫలితంగా ఒకే సమాజం వేలాది ముక్కలుగా చీలిపోయింది. కులతత్వంతో పాటుగా మతతత్వం, భాషాతత్వం కలసి త్రిదోషాలవంటి స్థితి ఏర్పడింది.

ఈ అస్తవ్యస్త పరిస్థితిని చక్కదిద్దడానికై ఎందరో సంస్కర్తలు నడుములు బిగించారు. ఈ దురాచారాల వల్ల కలిగే అనర్థాలను సామాన్య ప్రజలకు తెలియజెప్పారు. అవి నిర్మూలమయ్యేవరకు విశ్వప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నం ఎంతగానో ఫలించింది. ఫలితంగా ఆ ఉద్యమంలో ఎందరో భావుకులు వచ్చి చేరారు. ఈ సందర్భంగా స్వామి దయానందుని పేరును ప్రముఖంగా పేర్కొనవలసి ఉంది. మహాత్మాగాంధీ స్థాపించిన హరిజన్ సేవక్ సంఘ్, ఠక్కర్ బాపా వంటి అంకితభావంతో పనిచేసే సమర్థుల బృందం తోడురాగా, ఈ కృషిలో నిమగ్నం అయింది. అంతకుముందు కబీరు, రైదాన్, తిరువళ్లువర్ వంటి సంత్‌లు సంస్కరణకు పటిష్టమైన ప్రాతిపదికను నిర్మాణం చేశారు. సిక్కుమతం, బౌద్ధమతం, ఆర్యసమాజం కూడా ఈ కృషిలో మహత్తరమైన పాత్ర వహించాయి. ఇప్పుడు రాజ్యాంగం, ప్రభుత్వం కూడా ఈ విధమైన అంతరాన్ని శిక్షార్హమైన నేరంగా నిర్ణయించాయి. అయినా, ప్రగతి జరుగవలసినంత జరగలేదు. వరకట్నం, లంచగొండితనం, వ్యభిచారం వంటి వాటికి విరుద్ధంగా కూడా చట్టాలు చేశారు. కాని, మూర్ఖులూ, దుర్మార్గులూ ఆ చట్టాల పరిధి నుండి ఏదోవిధంగా తప్పించుకుంటూనే ఉన్నారు. కనుక ప్రజ్ఞా ఉద్యమం ఈ లోపాలను పూరించడానికై తనను తాను పూర్ణాహుతి చేసుకోవాలి. ఏ కుటుంబంలోనూ కులభేదం, మహిళల వేధింపు సంఘటనలు జరగకుండా చూడాలి.

వ్యక్తికీ, సమాజానికీ లంకె కుటుంబం. భావితరాల నుండీ, ప్రస్తుత సమాజంనుండి నరరత్నాలను వెలికితీసే గని కుటుంబం. కనుక, కుటుంబంలో శ్రమించే లక్షణం, పొదుపు, మర్యాదా మన్ననలు, సహకారం, ఔదార్యం వంటి మంచి గుణాలను నిర్మాణం చేయడం అవసరం. నైతిక, బౌద్ధిక, సామాజిక

రంగాలలో ఎలాంటి దుష్ట ప్రవృత్తి తిష్ట వేయకుండా చూడడం కూడ అంతే అవసరం. సంఘసంస్కరణలో మార్టిన్ లూథర్ ఏవిధంగా పనిచేశాడో, పోప్ నిరంకుశ అధికారాన్నీ దోపిడీనీ నిర్మూలించాడో - ఆ విధంగా భావవిప్లవం, మతవిప్లవం మనదేశంలో కూడ రావాలి. కేవలం వంశం కారణంగా, వేషం కారణంగా ఎవ్వరికీ గౌరవం లభించకూడదు. దేవతల ఏజెంట్‌గా తయారయి ఎవ్వరూ సామాన్య ప్రజలను మాయ చేయకుండా చూడాలి. భిక్షుక వృత్తిని నిషేధించాలి.

సమాజ ఉద్ధరణకు విద్యా విప్లవం అవసరం. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలి. పాఠశాలలో చదివే పిల్లలను సెలవు దినాలలో బాల సంస్కారశాల లో చేర్చాలి. అందువల్ల పాఠశాల చదువులో ఉన్న లోపాలను ప్రతి గ్రామంలో, ప్రతి పేటలో స్థాపించబడ్డ సంస్కారశాలలో పూరించవచ్చు. చదువురానివారికి చదువునూ, సంస్కారాన్నీ అందించడానికై విద్యావంతుడైన ప్రతి వ్యక్తినుండి విద్యా రుణాన్ని వసూలు చేసే ఉద్యమాన్ని నిర్వహించాలి. రుసుము లేకుండా చదువు చెప్పడానికి, దాన్ని సమాజసేవగా పరిగణించడానికై వ్యక్తులు ముందుకు వస్తే, ప్రతిభావంతులు ప్రజలను సమీకరించి చదువురాని వారికి చదువు చెప్పేందుకు తగు ఏర్పాట్లు చేస్తే - ఆ ప్రజా ఉద్యమం ద్వారా విద్యా సమస్యను పరిష్కరించవచ్చు. శెఖావాటీకి చెందిన స్వామి కేశావానంద ఈ పనే చేశారు. ఆయన ఇంటింటిలో రోజా గుప్పెడు ధ్యానం గింజలు ఒక నిధిగా కేటాయించే ఏర్పాటు చేశారు. అలా ప్రోగు చేసిన ధాన్యంతో ప్రతి పల్లెలో పాఠశాలను స్థాపింపచేశారు. ఈ పనిని ఆయన జీవితాంతం చేశారు. ఫలితంగా అనేక ఉన్నత పాఠశాలలూ, కళాశాలలూ స్థాపితమైనాయి. సమర్థవంతంగా నడుస్తున్నాయి. రాఠ్ హమీర్‌పూర్‌లో కూడ స్వామి బ్రహ్మానందజీ ఒంటరిగానే ఆ వెనుకబడిన కుగ్రామంలో ఒక కళాశాలను స్థాపించారు. విద్యారంగం నేడు విసురుతున్న ఈ సవాలును మనమంతా స్వీకరించాలి. అందరికీ విద్య-అనే నినాదాన్ని నిజం చేయాలి. యుగనిర్మాణ కోసమై పరిజనులు ఈ పనులకోసం ముందుకు రావాలి. రుషిగణం మీ నుండి కోరుతున్నది ఇదే.

H H H